ప్రముఖ మాస పత్రిక
భారతి
చదవండి

PUBLISHED SIMULTANEOUSLY FROM VIJAYAWADA & HYDERABAD

ఆంధ్రపత్రిక

FOUNDER: DESODDHARAKA K. NAGESWARA RAO.

Andhra Patrika Regd. H|VJ No. 49 విజయవాడ — మంగళవారం — 16-7-85 — సంపుటం : 72 — సంచిక : 106 — పుటలు : 8 — వెల : 70 పైసలు

అమృతాంజన్
గ్రైప్ మిక్స్చర్

తెలుగుగంగ, పోలవరం ప్రాజెక్టులపై ప్రధానికి నివేదికలు: ముఖ్యమంత్రి సమర్పణ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

విశాఖపట్నం, జూలై 15: ప్రధాని శ్రీ రాజీవ్‌గాంధీ మధ్యప్రదేశ్‌నుంచి మద్రాసు వెడుతూ నేడిక్కడకు వచ్చిన సందర్భంగా ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. రామారావు విమానాశ్రయంలో కలుసుకుని తెలుగు గంగ ప్రాజెక్టు పైన, పోలవరం ప్రాజెక్టు వివరిక ప్రధానికి సమర్పించారు.

మద్రాసు వెడుతూ యిక్కడకు వచ్చిన ప్రధాని విమానాశ్రయంలో 10 నిముషాలు గడిపారు.

మధ్యాహ్నం 1-30 గంటలకు విమానంలో యిక్కడకుచేరి తిరిగి 1-40 నిముషములకు బయలుదేరి వెళ్ళారు.

గవర్నరు శ్రీ శంకర్‌దయాళ్ శర్మ, ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. రామారావు, ఏ. ఐ. సి(ఐ) అధ్యక్షుడు శ్రీ జగం వెంకటరావు, పనివ్యయకర్త శ్రీ ద్రోణం రాజు సత్యనారాయణ, జిల్లా కలెక్టరు శ్రీ కె. వి. రావు ప్రభృతులు అధికారులు అనధికారులు విమానాశ్రయంలో ప్రధానికి స్వాగతం చెప్పారు.

శ్రీ రాజీవ్‌గాంధీ అయన సతీమణి శ్రీమతి సోనియాగాంధీతో వచ్చారు.

ప్రధాని విమానంలో బయలుదేరివెళ్ళిన తరువాత ముఖ్యమంత్రి శ్రీ రామారావు పత్రికలవారితో మాట్లాడుతూ తెలుగుగంగ ప్రాజెక్టు, పోలవరం ప్రాజెక్టు వివరాలు తెలిపే నివేదికలను తాము ప్రధానికి అందజేశామని చెప్పారు

ఈ రెండు ప్రాజెక్టులు సత్వరంపూర్తి చేయడానికి కేంద్రప్రభుత్వం సహకరించాలని ప్రధానికి అర్థించామని కూడా ముఖ్యమంత్రి అన్నారు.

మధ్యప్రదేశ్‌లోని కాంత నుంచి ప్రధాని నేడిక్కడకు హెలికాప్టరులో వచ్చారు.

ప్రధాని తాను సమర్పించిన రెండు నివేదికలు తీసుకున్నారని ఏమీ చెప్పలేదని శ్రీ రామారావు చెప్పారు.

తెరవెనుక ఏదో జరుగుతోంది

నెల్లూరు, జూలై 15: కృష్ణా నదిలో మిగులుజలాలను వినియోగించు కోవడానికి మనకు పూర్తి హక్కు ఉందని భారతీయ జనతాపార్టీ రాష్ట్రశాఖ ఉపాధ్యక్షుడు శ్రీ ఎం. వెంకయ్యనాయుడు అన్నారు.

కృష్ణానది మిగులు జలాల వివాదంలో ఆంధ్రప్రదేశ్ కర్ణాటకల మధ్య పొడసూపిన వివాదం తెలుగు గంగ ప్రాజెక్టునకు ఆటంకం కలిగించవచ్చునని కర్ణాటక ప్రభుత్వం యిప్పుడు ఆక్షేపణ చెప్పడం దురదృష్టకరమని ఆయన అన్నారు.

కర్ణాటక కాంగ్రెసు (ఐ) నాయకులు ప్రతిపుటిస్తున్నారని, తదుపరి కర్ణాటక ప్రభుత్వ వైఖరిలో మార్పు వచ్చిందని ఇదంతా చూస్తూంటే తెలుగు గంగ విషయమై తెరవెనుక ఏదో జరుగుతున్నదని నమ్మవలసివస్తున్నదని శ్రీ నాయుడు అన్నారు.

ఈ విషయంలో అన్ని పార్టీలవారు ప్రభుత్వానికి అండగా నిలవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

తెలుగుగంగ ప్రాజెక్టునకు కృష్ణానది జలాలను వాడుకోవడం 1977 అంతర్ రాష్ట్ర ఒప్పందానికి అనుగుణంగానే ఉన్నదని ముఖ్యమంత్రి శ్రీ రామారావు అన్నారు.

తెలుగు గంగ ప్రాజెక్టు పై ఇంతవరకు రు. 70 కోట్లు ఖర్చు చేశామని 40 వేల మంది పనివారు పనిచేస్తున్నారని ముఖ్యమంత్రి చెప్పారు. గత రెండు సంవత్సరాలుగా కాలువల త్రవ్వకం యితరపనులు సాగుతున్నాయన్నారు.

తెలుగు గంగ ప్రాజెక్టు నిర్మాణానికి రు. 50 కోట్లు కావాలని కేంద్రాన్ని రాష్ట్ర ప్రభుత్వం కోరింది.

ఏలేరు ప్రాజెక్టును వదలివేసే ప్రశ్నే లేదని ముఖ్యమంత్రి స్పష్టంచేశారు.

ఆ ప్రాజెక్టు నిర్మాణానికి ప్రభుత్వం కంకణం కట్టుకున్నదన్నారు.

విశాఖ ఉక్కు కర్మాగారంవల్ల నిరాశ్రయులయినవారికి సప్తవరి హారం విషయమై ప్రశ్నించగా సుప్రీంకోర్టు ఉత్తర్వు చేసిన విధంగా పెంపుదలతోకూడిన సప్తవరిహారంకన్నా ఎల్లిందగా కేంద్రం రాష్ట్రానికి సిఫారసు చేసిందని ముఖ్యమంత్రి అన్నారు.

గవర్నరుకు స్వాగతం

విశాఖపట్టణం, జూలై 15: రాష్ట్ర గవర్నరు శ్రీ శంకర్ దయాళ్‌శర్మ ఈ ఉదయం గోదావరి ఎక్స్‌ప్రెస్‌లో ఇక్కడకు చేరుకున్నారు. రైల్వేస్టేషన్‌లో ఆయనకు జిల్లా కలెక్టరు శ్రీ కె.వి. రావు, అధికారులు, అనధికారులు స్వాగతం చెప్పారు.

మద్రాసు వెళ్తూ ఈ మధ్యాహ్నం గం. 1.40లకు విశాఖపట్టణం వచ్చే ప్రధాని శ్రీ రాజీవ్‌గాంధీకి స్వాగతం చెప్పేందుకు గవర్నర్ ఇక్కడికువచ్చారు.

రాజీవ్‌గాంధీకి స్వాగతం చెప్పేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎన్.టి. రామారావు కూడా విమానంలో ఇక్కడికు రానున్నారు.

ఎ.పి.సి.సి. (ఐ) అధ్యక్షుడు శ్రీ కె. వెంకటరావు, ఇతర కాంగ్రెస్(ఐ) నాయకులు ప్రధానికి స్వాగతం చెప్పేందుకు నిన్న ఇక్కడికు చేరుకున్నారు.

హుగ్లీ, జూలై 15: లంకేశ్వర్ పట్టణంలో మిన్న రాళ్ళు దివ్యడానికి తవ్వబడిన గుంపును చెదరగొట్టడానికి పోలీసులు దాష్పాయు ప్రయోగం చేసి లాఠీచార్జి చేశారు.

బస్తర్‌లో రు. 500 కోట్లతో బృహత్పథకం

కొండ (ఎ.పి) జూలై 15: 7వ ప్రణాళికా కాలంలో గిరిజన ప్రదేశమైన బస్తర్ మండలంలో రు 500 కోట్ల బృహత్పథకం అమలు చేయబడుతుందని ప్రధాని శ్రీ రాజీవ్‌గాంధీ నేడు ప్రకటించారు.

బృహత్పణాళికానిధి మధ్యప్రదేశ్ 7వ ప్రణాళికకు కేటాయించబడుతుంది. మధ్యప్రదేశ్ 7వ ప్రణాళిక రు 7000 కోట్లు నిర్ణయమైంది. అందుకే 6వ ప్రణాళికలో కన్నా 84 శాతం ఎక్కువ.

ఎందరో అదివాసులు పాల్గొన్న బహిరంగ సభలో ప్రసంగిస్తూ శ్రీ రాజీవ్‌గాంధీ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ మోతీలాల్ వోరాతో ఈ విషయమై తాము సమగ్రంగా చర్చించి, 7వ ప్రణాళికా కాలంలో దీన్ని అమలు చేయాలని నిర్ణయించామని చెప్పారు.

వర్షంగా ఉన్నప్పటికి దూరప్రదేశాల నుండి వేలాదిమంది గిరిజనులు ముఖ్యంగా స్త్రీలు పిల్లలు సభకు వచ్చారు.

శ్రీ రాజీవ్‌గాంధీ తమ ప్రసంగమంతటా త్వరితగతిని పంచేసు కార్యక్రమాల అమలు అవసరాన్ని వక్కాణించారు గ్రామాల్లో విద్యుదీకరణ ప్రమోజనాలు రగిలేవిధంగా సమగ్ర గ్రామీణ అభివృద్ధి కార్యక్రమం అమలు యంత్రాంగాన్ని ప్రభుత్వం సవరిస్తుందని అయన అన్నారు.

త్వరితగతిన అభివృద్ధి సాధించేందుకు ఈ గిరిజన ప్రదేశాలలో సమర్థులయిన ప్రభుత్వాధికారులను వేయడం జరుగుతుందని. అట్టి అధికారులకు ప్రత్యేక అలవెన్సులు, మేలైన వసతులు ఉంటాయని, గిరిజన ప్రదేశాలలోకి బదిలీ అంటే ఒక శిక్ష అనే భావం పోవాలని అయన అన్నారు. ఇట్టంలేని అధికారులను వేసినందువల్ల ప్రయోజనం ఏమీ ఉండదని కూడా అయన అన్నారు.

వర్షం కారణంగా ప్రధాని పర్యటనకు ఆటంకం

నెల్లూరు (మధ్యప్రదేశ్), జూలై 15: మధ్యప్రదేశ్‌లో గిరిజన ప్రాంతాలలో నేడు నాల్గవ రోజున కూడా పర్యటన జరుపుతున్న ప్రధాని శ్రీ రాజీవ్‌గాంధీ భారీవర్షం మూలంగా బస్తర్ జిల్లాలోని చిత్రకూట్, దిలాపూర్‌లలో తమపర్యటనను రద్దు చేసుకున్నారు.

ప్రధాని మూడు గంటలు ఆలస్యంగా బయలుదేరి ఇక్కడ నుండి వెళ్ళారు. విశాఖపట్టణం మీదుగా మద్రాసుకు వెళ్ళేముందు ప్రధాని కొంటాకు వెళ్తారు అక్కడ అయన ఒక బహిరంగసభలో ప్రసంగించవలసి వున్నది

నిన్న సాయంత్రం నుండి ఇక్కడ కుండపోతగా వర్షం కురుస్తున్నది.

తెలుగుగంగపథకంవాయిదా వేసేందుకు ముఖ్యమంత్రి సాకులు: రోశయ్య ఆరోపణ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

గుంటూరు, జూలై 15: ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. రామారావు అనువిరిస్తున్న వైఖరివలన తెలుగుగంగ పథకానికి కేంద్రం అనుమతి ఇవ్వడం నానాటికి జటిలంగా తయారవుతున్నదని రాష్ట్రకాంగ్రెసు (ఐ) నాయకులు శ్రీ కె. రోశయ్య ఆరోపించారు.

ఈ విషయంలో ముఖ్యమంత్రి ఒంటెద్దు పోకడలను అనువరిస్తున్నారని అపహాస్యాన్ని ప్రదర్శిస్తున్నారని. నేడిక్కడ పత్రికలవారితో మాట్లాడుతూ విమర్శించారు.

తెలుగుగంగ పథకానికి అవసరమైన నిధులను సమకూర్చగలస్థితిలో రాష్ట్ర ఆర్థిక పరిస్థితి లేకపోవడంతో ఏదో ఒకసాకుతో ఈ పథకాన్ని కొంతకాలంపాటు వాయిదా వేయాలని ముఖ్యమంత్రి ప్రయత్నిస్తున్నారనేఅనుమానాన్ని అయన వ్యక్తం చేశారు.

రెండురోజులు ముందు కూడా కర్నాటక ముఖ్యమంత్రితో మాట్లాడగలనని చెప్పిన శ్రీ రామారావు మాటాడేప్రసక్తే లేదని నేడు అనడంవల్ల శ్రీ రోశయ్య ఆశ్చర్యాన్ని వ్యక్తం చేశారు.

శ్రీ రామారావు శ్రీ హెగ్డేల పరస్పర విరుద్ధమైన ప్రకటనలను ప్రస్తావిస్తూ ఇద్దరిలో ఎవరు వాస్తవాన్ని దాచిపుచ్చ ప్రయత్నిస్తున్నారో అర్థం కావడం లేదన్నారు.

నిన్నటివరకూ దేహాలు వేరయినా తమ ఇద్దరిది ఒకటే ఆత్మ అని చెప్పుకున్న రామారావుకు హెగ్డే కొన్నిఅర్థంలేనివాదాలు లేవనెత్తితే ఆయనతో మాట్లాడి వప్పించే చనువు మిత్రత్వంతో కూడిన అధికారం కూడా ఉన్నదని శ్రీ రోశయ్య గుర్తు చేశారు

ఈరోజు శ్రీ హెగ్డే వైఖరి స్పష్టమైన అనంతరంకూడా మన ముఖ్యమంత్రి ఆయనతో మాట్లాడితాడికి అంగీకరించడం లేదని ఈ సమస్యతో సంబంధం గల రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశాన్ని ఏర్పాటుచేయడానికి ప్రధానమంత్రి ముందుకు వస్తే అక్కరలేదంటున్నారని కనీసం రాష్ట్రంలోని ఇతర ప్రతిపక్షాల సహకారం తీసుకోవడానికికూడా సిద్ధంగా లేరని శ్రీ రోశయ్య విమర్శించారు

ఈ సమస్యపై వివరణాత్మక శ్వేతపత్రం కోరితే అవసరం లేదంటున్నారని వి. జె. పి. మరో అవిశ్వాస సమావేశం ఏర్పరచడంపై అడిగితే అదేమంటున్నారని అంటూ ఇవన్నీ పరిశీలిస్తే తెలుగుగంగపై రేగిన వివాదాలను పరిష్కరించే తలంపు శ్రీ ఎన్. టి. రామారావులో లేదని అర్థమౌతున్నదని శ్రీ రోశయ్య విమర్శించారు

నీటి పారుదల విషయంలో రాష్ట్ర ప్రభుత్వానికి సమగ్రమైన ఆలోచన స్పష్టమయిన ప్రణాళిక ఉన్నట్లు కన్పించడం లేదని ఆయన ఆరోపించారు.

నిన్న దావోస్‌లో వ్యవసాయ విశ్వవిద్యాలయం వారి కార్యక్రమంలో ముఖ్యమంత్రి వెంట సీనియరైన అయన కొడుకు పాల్గొనడం ఆశ్చర్యకరంగా రోశయ్య అభివర్ణించారు.

ప్రభుత్వంలో, విశ్వవిద్యాలయంలో ఎటువంటి పదవులలేని కొడుకు ఈ కార్యక్రమంలో పాల్గొనడం ఎంతవరకు సబబో వారసత్వ రాజకీయాలకు బద్ధ విరోధి అంటున్న ముఖ్యమంత్రి ఆలోచించాలని అయన కోరారు

ఏడవ ప్రణాళికాంతానికి మండల ప్రదాన కేంద్రాలలో సౌకర్యాలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జూలై 15: ఏడవ ప్రణాళికాంతానికి అన్ని మండల ప్రధాన కేంద్రాలలో కనీసపౌకర్యాలు కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వం సంకల్పించింది.

ఈ ప్రణాళికలో పెట్టు వ్యవసాయం, పంట్లలోతం పెంపకం, పట్టుపరిశ్రమ అభివృద్ధికి హెచ్చు ప్రాధాన్యత యివ్వాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించినదు అర్థిక ప్రణాళిక శాఖ ఉన్నతాధికారి తెలియజేశారు.

నీటిపారుదల రంగంలో చిన్న తరహా నీటిపారుదల పూర్వపు జలవినియోగ గ్రామీణ విద్యుదీకరణ విద్యుత్ సరఫరా పంపిణీ మెరుగు చేయడానికి ఈ ప్రణాళికలో ప్రాధాన్యత యివ్వబడుతుంది.

రాష్ట్రంలో 805 తాలూకాస్థానే 1104 రెవిన్యూ మండలాలు ఏర్పడినాయి, అనేక మండల ప్రధాన కేంద్రాలలో కనీస సౌకర్యాలు లేవు. అందువల్ల మండల కేంద్రాలదవన నిర్మాణం, వైద్య, ఆరోగ్య, సౌకర్యాలు, పోలీసు స్టేషనులు, ట్యాంపు సౌకర్యాలువంటి కనీస సౌకర్యాలను ఈ ప్రణాళికాకాలంలోగా ఏర్పాటుచేయాలని ప్రభుత్వం కృతనిశ్చయంలో ఉంది.

ఈ కనీస సౌకర్యాలను దశలవారీగా కల్పించడానికి ఎంత వ్యయం అవుతుందో ప్రభుత్వం ఎత్తుకాలు రూపొందిస్తున్నది.

ట్యాంపుసౌకర్యంలేని మండలకేంద్రాలలో బ్యాంకు బ్రాంచీల ఏర్పాటు చేసే విషయమై రాష్ట్ర ప్రభుత్వ అధికారులు ఈ నెల 17-18 తేదీలలో రిజర్వు బ్యాంకు అధికారులతో జరిపే సమావేశంలో చర్చిస్తారు. బ్రాంచీల స్థాపనలో యికముందు ప్రస్తుతం ట్యాంపులులేని మండల కేంద్రాలకు ప్రాధాన్యత యివ్వవలసిందిగా రాష్ట్ర అధికారులు ఈ సమావేశంలో కోరుతారు.

రాష్ట్ర వార్షిక ప్రణాళిక పెట్టుబడి అధికంగా ఉండాలంటే అదనపువనరులు సమకూరాలని, ఆ అధికారి చెప్పారు 1984-85 సంవత్సరం వార్షిక ప్రణాళిక రు 950 కోట్లు కాగా 85-86 సంవత్సరం ప్రణాళిక పెట్టుబడి రు 1044 కోట్లు అని అందులో కేంద్ర సహాయం రు 325 కోట్లు కాగా రాష్ట్రం దాదాపు రు 700 కోట్లు వనరులు సమకూర్చుకోవలసి ఉందన్నారు.

ఏడవ ప్రణాళిక ముసాయిదా పెట్టుబడి రు 7500 కోట్లు పుంటుందన్నారు.

ఈ సంవత్సరం రు 100 కోట్లు అదనపు వనరులు సమీకరించాలని రాష్ట్రప్రభుత్వం భావించినదని ఇదివరకు అధికారులు ద్వారా చేసిన విన్నపంవల్ల రు 90 కోట్లు అదాయం రాగలదని ఆయన తెలిపారు.

మార్క్సిస్టు పంటు నుంచి లీగ్ వైదొలగే వీలు

త్రిపేంద్రం, జూలై 15: ముస్లిం సాంప్రదాయక పద్ధతులకు సంబంధించిన మార్క్సిస్టుల వ్యాఖ్యలను సరిగ్గా కేరళకాని అవిందరం ముస్లిం లీగ్ (ఎ.ఐ.ఎం.ఎల్.) దళాలుగా సి. పి. ఐ (ఎం)తో వున్న పొత్తును వదిలివేసే అవకాశాలు తగ్గుతున్నాయి. అంతే కాకుండా ప్రతిపక్ష లెఫ్ట్ డెమొక్రటిక్ ఫ్రంట్‌ను కూడా బహిష్కరించవచ్చు

షరియత్‌కు వ్యతిరేకంగా మార్క్సిస్టులు కర్తోవన్యాపాలు తీవ్ర పరిస్థితికి దారితీస్తున్నాయని ఎ.ఐ.ఎం.ఎల్. ప్రతినిధి ఒకరు నేడిక్కడ విలేఖరులకు తెలియజేశారు.

రెండు ముస్లిం లీగ్ వర్గాలు ఎర్నాకులంలో సమావేశమై ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్ (ఐ.యు.ఎం.ఎల్.) రాష్ట్ర మండలి తీర్మానంవలెనట్లు ఆ ప్రతినిధి హర్షం వ్యక్తపరచగా, షరియత్‌పై జరుగుతున్నదాడులను ప్రతిపక్షించేందుకు ముస్లిం లీగు ఎర్నాకులంలో సమావేశం అవుతున్నదని ఎ.ఐ.ఎం.ఎల్. అంగీకరించిందని అన్నారు

ఐక్యత కోసం ఐ. యు. ఎం. ఎల్ యిచ్చిన పిలుపును కోజికోడ్‌లో జూన్ 20న జరిగిన ఎ. ఐ. ఎం. ఎల్. రాష్ట్ర సంఘం మద్దతు ప్రకటించిందని ఆ ప్రతినిధి పేర్కొన్నారు.

అధికారంలో వున్న యు. డి. ఎఫ్.లో పొత్తును ఉపసంహరించుకోవలసిందిగా ఐ. యు. ఎం. ఎల్. పై ఒత్తిడి తెస్తారా అని అడిగిన ప్రశ్నకు తన పొత్తుదారులలో ఐ. యు. ఎం. ఎల్. కు కూడా ఇబ్బందులు వున్నాయని అయన అన్నారు. ముస్లింవారి ఓట్లు సంపాదించేందుకు లోకసభ ఎన్నికల సమయంలో మాత్రమే షరియత్‌పై వ్యాఖ్యలను సి.పి.ఐ.(ఎం) తగ్గించిందని ఆ ప్రతినిధి తెలియజేశారు.

వామపక్ష డెమొక్రటిక్ ఫ్రంట్ నుండి ఎ ఐ ఎం ఎస్. వైదొలగినా, ఇటు ప్రాథమిక పాఠశాల నుండి ముస్లిం విద్యార్థులను తొలగించే ఆ వర్గంలోని వారి కాలపు అలవాటుపై గల పార్టీ పోరాడుతుందని సి. పి. ఐ (ఎం) ప్రధాన కార్యదర్శి శ్రీ ఇ. ఎం. ఎస్. నంబూద్రిపాద్ ఇటీవల తెలియజేశారు

కేరళ అసెంబ్లీలో ఎ. ఐ. ఎం. ఎల్. సభ్యులు నలుగురు వున్నారు

కనిష్క విమాన ప్రమాద దర్యాప్తుకు న్యాయమూర్తి కృపాల్‌సింగ్ ఆగమనం

బొంబాయి, జూలై 16: కనిష్క విమాన ప్రమాద కారణాల దర్యాప్తుకు నియమింపబడిన న్యాయవాది కృపాల్ సింగ్, దర్యాప్తు జరించేందుకు ఈ రోజు బొంబాయి వస్తున్నారని విమాన భద్రతా డైరెక్టరేట్ జనరల్ వర్గాలు ఇక్కడ తెలిపాయి.

అదేలా ఉండగా దర్యాప్తుకు సిద్ధమవుతుండగానే, సంబంధిత సంస్థల ఉన్నతాధికారులందరు ఇక్కడ సమావేశం అయినారు.

రెగాన్ చికిత్సకులలో భారతీయ వైద్యుడు

వాషింగ్టన్ జూలై 15: వైట్ హౌస్ వద్ద అనుపత్రిలో శనివారంనాడు అధ్యక్షుడు శ్రీ రెగాన్‌కు పెద్దశస్త్ర చికిత్స జరిగిన వైద్యుల బృందంలో కీలకస్థానంలో ఉన్నారు డా. దినేశ్ షాహ్ ఒకరు.

కలైడోస్కోప్

ఎన్నికల్లో గెలిస్తే పార్టీకి అతుక్కుపోవాలి. మామూలు కార్యకర్తగా వుంటే, ఇష్టమొచ్చిన పార్టీ మారవచ్చు

వ్యాస్ అధికారం: హైకోర్టు అడ్డుకట్ట

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జూలై 15: విజయవాడ అర్బన్ జిల్లా పోలీసు సూపరింటెండెంట్ శ్రీ కె. ఎస్. వ్యాస్‌ను స్పెషల్ ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేటుగా ప్రభుత్వం నియమించడం చట్టవిరుద్ధం. నిరంకుశం. సహజ న్యాయానికి వ్యతిరేకమని హైకోర్టు డివిజన్ బెంచి తీర్పు చెప్పింది.

న్యాయమూర్తులు శ్రీ కె. జయచంద్రారెడ్డి, శ్రీ కె. రామస్వామిలతో కూడిన డివిజన్ బెంచి సోమవారం విజయవాడకు చెందిన కాంగ్రెసు శాసన సభ్యుడు శ్రీ వంగవీటి మోహనరంగారావు దాఖలుచేసిన రిట్‌పిటిషన్‌ను ఆమోదిస్తూ పై విధంగా తీర్పు చెప్పారు.

శ్రీ కె. ఎస్. వ్యాస్ స్పెషల్ ఎక్జిక్యూటివ్ మేజిస్ట్రేట్‌గా అధికారాలను చెలాయించడానికి అనుమతించరాదని శ్రీ మోహనరంగారావు తమ అర్జీలో కోరారు.

శ్రీ వ్యాస్‌ను స్పెషల్ ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్‌గా నియమిస్తూ ఆయనకు ప్రత్యేక అధికారాలు కట్టబెట్టడంద్వారా ప్రభుత్వం తన అధికార పరిధిని అతిక్రమించిందని డివిజన్ బెంచి అభిప్రాయపడింది.

ఐదిలి, జూలై 16: మధ్యప్రదేశ్‌లోని బస్తర్ ప్రాంతంలోని అదివాసీల జీవనపరిస్థితులను ప్రధాని శ్రీ రాజీవ్‌గాంధి స్వయంగా తెలుసుకున్నారు.

జూనియర్ డాక్టర్ల సమ్మె ఉద్ధృతం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జూలై 16: నేటినుండి రాష్ట్రవ్యాప్తంగా జూనియర్ డాక్టర్ల సమ్మె ఉధృతమయింది నగరంలోని ఉస్మానియా. గాంధీ అసుపత్రితోపాటు కాకినాడ, గుంటూరు, కర్నూలు, తిరుపతి, బోధన్ ఆసుపత్రుల వద్ద జూనియర్ డాక్టర్లు రిలే నిరాహారదీక్షలు ప్రారంభించారు.

ఎమర్జెన్సీ కేసులు మాత్రం పరిశీలిస్తూ, ఒ. పి. బ్లాకులన్నీ మూసివేయటంతో రాష్ట్రంలోని అసుపత్రులన్నీ దాదాపుగా స్తంభించిపోయాయని, రోగులకు ముందుగా ఇవ్వబడిన అపాయింట్‌మెంట్ లెటర్లను సైతం అసుపత్రులలో వాయిదా వేయటం జరిగిందని కార్యాచరణ సమితి రాష్ట్ర నాయకుడు డాక్టర్ రామమూర్తి తెలిపారు

నేటి ఉదయం ఉస్మానియా, గాంధీ అసుపత్రుల గేట్ల వద్ద నిలబడి జూనియర్ డాక్టర్లు నినాదాలు చేస్తూ పికెటింగ్ జరిపారు. అసుపత్రుల లోపలికి సివిల్ సర్జన్లని అసిస్టెంట్ సివిల్ సర్జన్లని పోనీయకుండా అటకాయించారు. ఇది యిలా వుండగా గాంధీ అసుపత్రిలో సిబ్బంది సంఖ్య తగ్గిపోవడంతో గాంధీ వైద్య కళాశాల నుంచి కొందరు డాక్టర్లను పిలిపించి రోగులకు వైద్య సౌకర్యాలు అందిస్తున్నామని అసుపత్రి అధికారులు తెలిపారు.

తమకిచ్చే స్టైఫండు అయిదవ తరగతి ఉద్యోగులకిచ్చే జీతం కన్నా హీనముగా వుందని వ్యాఖ్యానిస్తూ గాంధీ అసుపత్రిలోని వార్డులను చీపురు తీసుకొని జూనియర్ డాక్టర్లు శుభ్రపరిచారు.

హౌస్ సర్జన్లకు రు. 800. పోస్టుగ్రాడ్యుయేట్ డాక్టర్లకు రు. 1000, 1100, 1200లు ఇవ్వాలని జూనియర్ డాక్టర్లు డిమాండు చేస్తున్నారు. ప్రభుత్వం ప్రకటించిన రు. 50లను అంగీకరించే ప్రసక్తి లేదని జూనియర్ డాక్టర్లు స్పష్టం చేస్తున్నారు.

ఉస్మానియా అసుపత్రి దగ్గర తిరిగిన్ని వేసి అయిదుగురు డాక్టర్లు నిరాహార దీక్ష జరుపుతున్నారు.

వెట్టిచాకిరీ నుండి 90 మందికి విముక్తి

సంగారెడ్డి, జూలై 16: మెదక్ జిల్లాలో 90 మంది ఇటీవల వెట్టి చాకిరీ నుండి విముక్తి పొందారు.

నరసాపూర్ మండలంలోని గ్రామాలలో వెట్టి చాకిరీ చేస్తున్న 72 మందికి విముక్తి కలిగించినట్లు అమందల రెవెన్యూ అధికారి శ్రీ మీర్ మౌజం అలీ తెలిపారు.

పఠాన్‌చెరువు మండలంలోని పద్దిమంటంలో అత్మకూరు, హసారం గ్రామాలలో వెట్టి చాకిరీ చేస్తున్న 18 మందికి విముక్తి కలిగించినట్లు ఆ మండల రెవెన్యూ అధికారి శ్రీ పి. వెంకటేశ్వరరావు తెలియజేశారు.

వెట్టి చాకిరీ నుండి విముక్తి పొందిన ఒక్కొక్కరికి రు. 500 ల ఆర్థిక సహాయము అందజేయబడింది.

కొండచిలువ నోటినుండి మేకకి రక్షణ!

పర్లాకిమిడి జూలై 16: నగర దివరదాన బోయికొండ వద్ద (కంధరీని దీరదాన) నది మూలలో ఒక కొండచిలువ ఒక మేకను తినుచుండగా ఒక అదివాసి ఆ పామును చంపి ఆ మేకను రక్షించాడు.

మేకలు లోయకొని కొంతమంది కుర్రవాళ్ళు బోయికొండ మీదకు వెళ్ళారు. మధ్యాహ్నం సాయంకాలం 5 గంటల ప్రాంతంలో ఒక కొండచిలువ ఒక మేక కాళ్ళను చుట్టి తినడం ప్రారంభించింది. ఆ మేక అరుపులువిన్న ఆ కుర్రవాళ్ళు దగ్గరకు వెళ్ళి చూశారు. ఆ కుర్రవాళ్ళు వెంటనే కొండక్రిందకు వచ్చి తమ మనుషులను రప్పించి వచ్చారు. వారు ఆ పాము కొట్టినా ప్రయోజనం లేకపోయింది. అది సమీపాన అదే గ్రామంలో వస్తున్న ఒక అదివాసి. చూచి వెంటనే ఆ పాము నోటిలో వున్న మేకను రక్షించి, ఆ పాము తలపై ఒక పెద్దబరువుతో కొట్టి చంపాడు. ఆ చచ్చినపాము మోయుటకు 6 గురుకి చాలా కష్టము అయింది. (క)

శతాబ్దం చివరకు అందరికి గృహవసతి

న్యూఢిల్లీ, జూలై 15: ఈ శతాబ్దం అధమశ్రేణికి గ్రామీణ పట్టణ ప్రాంతాలలో ప్రతి కుటుంబానికి ఒక యిల్లు సమకూర్చాలనే లక్ష్యానికి దారి కట్టుబడి ఉన్నదని కేంద్ర గృహవసతి శాఖామంత్రి శ్రీ అబుల్ ఖాసిం చెప్పారు.

1987వ సంవత్సరాన్ని గృహ వసతి లేనివారికి గృహవసతి సమకూర్చే అంతర్జాతీయ సంవత్సరంగా సమితి ప్రకటించి ఉంది. దానికి పనం కూడా అమోదించారు మని శ్రీ గఫూర్ అన్నారు ఈ లక్ష్య సాధనకు గృహాల నిర్మాణం ముందుకు సాగడానికి కార్యక్రమం ఉంటాన్నారు. ప్రజలు నివసించే యిండ్లు కట్టే కార్యక్రమానికి అత్యధిక ప్రాధాన్యం యివ్వడం జరిగిందని. గృహం అన్నది మానవుడికి అత్యంత ప్రీతికరమైనదని శ్రీ గఫూర్ వివరించారు

ప్రతి పౌరునికి తల దాచుకోవడానికి వసతి చూపవలసిన అవసరాన్ని వివరిస్తూ ఒక సంపన్నమైన జీవన ప్రమాణం కల్పించడమేకాక తన శక్తి సామర్థ్యాలను దాగ వినియోగించే వ్యవసాయ పంటలు, పారిశ్రామిక ఉత్పత్తులు పెంచే ఎస్థితికలు కూడా సమకూర్చాలం అయిన అన్నారు.

గ్రామీణ ప్రాంతాలవాడు పట్టణ ప్రాంతాలకు రావడంవల్ల శాంతి భద్రతల పరిస్థితి తలఎత్తుతున్నదన్నారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి సరియైన ఎత్తుగడ రూపొందించకపోతే వాంఛిత అర్థిక పత్తిదులు అరికట్టలేమన్నారు.

కాకినాడ పురపాలక సంఘం

ప్రకటన

ఆర్.ఒ.సి.నెం.6823/81-ఎ1 తేది10-7-85

కాకినాడ పురపాలక సంఘ సుదర్శన్ రోడ్డులో శ్రీ రామదాసు హోటల్ ప్రాన్సుపోర్టు ఆఫీసుకుఎదురుగా ముగ్గురు కూడా సముదాయ భవనము యొక్క విభాగమున 16' × 12' గది 16' × 46' హాలులో మొదటి అంతస్తు నిర్మించి నెలనెరిగిన అద్దె ప్రాతిపదికపై రెండేళ్ళ కాలము గుత్తికిచ్చుటకు దునినిపల్ ఆఫీసు నందు 29-7-85 వ తేది ఉదయము గం. 11-00 లకు బహిరంగ వేలము చేయబడును. సదరు వేలమందు పాల్గొనదలచిన వారు రు. 5 000/- ధరావత్తు చెల్లించి రు. 50,000/- లకు సాల్వెన్సీ దాఖలు చేసి పాడుకొనవచ్చును. ఇతర నిబంధనలు, వివరములు ఆఫీసు పనిచేయు దినములందు పనిచేయు వేళలలో కమిషనర్ ఆఫీసు నుండి పొందవచ్చును.

(సం.) డి. వెంకటేశ్వర్లు,
కాకినాడ. తేది9-7-85. కమీషనర్.

పి.అండ్ టి. సివిల్ డివిజన్

విజయవాడ

టెండర్లు కోరుతూ నోటీసు

గుంటూరువద్ద అండర్‌గ్రౌండ్ కేబిల్ లేయింగ్ కేబిల్‌చాంబర్‌తోసహా నిర్మించుట కొరకు పి. అండ్ టి. సివిల్ విభాగము, పి. పి. రబ్బు. డి. ఎం. యు. ఎస్. మరియు లైట్లకు చెందిన అర్హత కలిగిన కాంట్రాక్టర్ల నుండి మరియు పామాగ్రి సరఫరాదారుల నుండి ఐటం రేటు పిడ్డు టెండర్లను భారత రాష్ట్రపతి తరపున ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు. పి. అండ్ టి. సివిల్ విభాగము. వెంకటేశ్వరపురం. విజయవాడ-520010 వారిచే కోరబడుచున్నవి. ఉప పని : పి. ఐ. రెక్టాంగులర్ డబుల్ ఛానల్ బాక్సర్ సైట్ కవరు ఫ్రేమ్‌తో సహా సరఫరా చేయుట.

అమోదిత కాంట్రాక్టర్లుగా డబ్బులను, ఇటీవలి ఇన్‌కంటాక్స్ క్లియరెన్సు సర్టిఫికేట్లు, దాఖలుపరుస్తూ కాన్ట్రాక్టర్ల వారికి టెండర్లు జారీచేయబడును.

అంచనా విలువ : రూ. 144130. దరావతు సొమ్ము డిపాజిట్ : రూ. 3600. టెండరు డాకుమెంట్ విలువ: రూ. 52/-, టెండర్లు తేదీ30-7-85 సా. 3 గంటవరకు స్వీకరించెదరు. టెండర్లు తేది 31-7-85 పాయింత్రం3-00 గంటలవరకు స్వీకరించి, అదేరోజు పాయంత్రం 3-30 గంటలకు తెరువబడును. వని పూర్తి చేయవలసిన కాలము 3 (మూడు) మాసములు మాత్రమే.

ఏజెంట్లు కావలెను

1986 బొమ్మల క్యాలెండర్లు, ఆఫీసుక్యాలెండర్లు, కిచెయిన్లకు ఆర్డర్లు బుక్ చేయు ఏజెంట్లు కావలెను. అధిక కమీషన్, బోనస్.

Suresh Calendars
P. B. No 230, Sivakasi-626123

సుగర్ కేన్ ఇన్‌స్పెక్టరువారి కార్యాలయము,

తణుకు, పశ్చిమ గోదావరి జిల్లా.

ని.డి.ని. నెం. 37/85 తేది: 12-7-85

జీపు విక్రయ టెండర్లు

గడువు పొడిగింపు

ఈకార్యాలయం ని.డి.ని. నెం. 37/85 తేది 22-6-85 నోటీసులో ప్రకటించబడిన జీపు విక్రయము కొటేషన్ టెండర్లను తీసుకొనుటకు ఆఖరి తేది గడువును 26-8-85 తేది సా॥ గం. 2-00 ల వరకు పొడిగించడమైనది.

(సం) కె.సూర్యనారాయణ,
సుగర్‌కేన్ యిన్‌స్పెక్టర్,
తేది 12-7-85. తణుకు, పశ్చిమగోదావరి.

మిలిటరీ ఇంజనీర్ సర్వీసెస్

విశాఖపట్నంలోని స్టోరేజ్ అకామిడేషన్ నందు గూడ్సు లిఫ్టు ఏర్పాటు చేయుటకుగాను నమోదైన తరగతిలోగల అనుమతించబడిన కాంట్రాక్టర్లనుండి దరఖాస్తులు 22-7-85 వరకు చీఫ్ ఇంజనీర్, డ్రైడాక్ అండ్ విశాఖపట్నం డోక్స్, 9 బి. ఆర్. ఎస్. డి. ఏరియా, కంచరపాలెం పోస్టు, విశాఖపట్నం 530008 వారిచే కోరబడుచున్నవి అంచనా ఖరీదు. 4.50 లక్షలు. ఎం.ఇ.ఎస్. జాబితాలోలేని కాంట్రాక్టర్లు యితర డిపాజిట్ మెంటులు దాఖలాలోనున్నట్లు లెటర్‌యొక్క కాపీలు, ఇన్‌కంటాక్సు క్లియరెన్సు సర్టిఫికేటు. గత 3 యేండ్ల కాలంలో వారిచే నిర్వహింపబడిన ఇటువంటి స్వభావం గల పనుల వివరాలను తాము పనులు నిర్వహించిన అధికారిచే యివ్వబడిన రుజువీకరణ సర్టిఫికేటును తమ దరఖాస్తులతో పాటు పంపవలెను. దాఖలాలోలేని కాంట్రాక్టర్ల విషయంలోను మరియు ఎం ఇ ఎస్ వద్ద కాళ్ళత సెక్యూరిటీ డిపాజిట్ లేని వారి విషయంలోనూ టెండర్లో దరావత్తు డిపాజిట్ జతపర్చుటను మినహాయించబడింది.

davp 683 (627) 85

పిరంగిపురం గ్రామపంచాయితి

టెండరు నోటీసు

ఆర్. ఒ. సి. నెం. 73. తేది: 13-7-85

గుంటూరు జిల్లా, పల్నాడుప్రాంతం తాలూకా, పిరంగిపురం గ్రామపంచాయితికి యీ దిగువ సూచించిన పనులు చేయుటకు టెండర్లు 25-7-85 వ తేది గురువారము పాయంత్రం 3 గంటలలోపున టెండర్లు స్వీకరించబడి, అదేరోజు 3-30 గంటలకు తెరువబడును. ఇతర వివరములు ఆఫీసు పనిచేయు వేళలలో తెలుసుకొనవచ్చును.

వ.నెం.	పని వివరము	ఎస్టిమేటు మొత్తము	చెల్లించవలసిన డిపాజిట్లు
		రు.	రు.
1.	గ్రామపంచాయితి ఆఫీసుకు అరమరలను చేయుట.	2000	100
2.	మంచినీటి బోసేటి కట్టలను పెంచుట.	9800	490
3.	మునసబు ఇంటి వద్ద నుండి అదాయ్యల దాని వరకు ఇరువైపుల సైడ్ వాల్స్ కట్టుట.	13200	660
4.	"క్రూసియల్" దాలెవ్వింగ్ పరకము క్రింద కమ్యూనిటీ లెట్రిన్ నిర్మాణము.	15000	875

(సం.) యం. సూరపరాజు,
కార్యనిర్వహణాధికారి.

తిరుమల తిరుపతి దేవస్థానములు తిరుపతి

వేలం ప్రకటన

రాష్ట్రపభుత్వమైన బంగారు అరణములు తేది : 29-7-85 నుంచి 31-7-85 వరకు దరడాం 10 గంటలకు టి. టి. డి. అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్ బిల్డింగ్. కె. టి. రోడ్ - తిరుపతి - 517 501 వద్ద బహిరంగ వేలములో విక్రయించనుదేశింపబడినది. అమ్మకంపను జరిపించే రోజు ముందుగానే అమ్మకం జరిగిపోతే వేలం ముందుగానే ముగింపబడును.

వేలంలో పాల్గొనే ప్రతియొక్కరూ రు. 20000 (ఇరవై వేల రూపాయలు మాత్రమే) ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, టి.టి.డి. తిరుపతి వారి పేర్న, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లేక ఆంధ్రా బ్యాంకు టి. టి. డి. అడ్మినిస్ట్రేటివ్ బ్రాంచిలపై డిమాండుడ్రాఫ్ట్ ద్వారా లేదా పి అర్హత ద్వారా డిపాజిట్ చేయవలెను. చెక్కులు, నగదు అంగీకరించబడదు.

అనుకూలమైన లాట్లలో అరణములు "యదాతథస్థితి"లో విక్రయము జరుగును. హెచ్చు పాటదారుడు పాట మొత్తంలో 50శాతం వెంటనే చెల్లించి, మిగతా మొత్తంను వేలం తేది నుంచి 15 రోజులలోగా చెల్లించి, లాటను దెలివరి తీసుకొనవలెను. లేని యెడల డిపాజిట్ మొత్తం జప్తుచేయబడును. హెచ్చు పాటదారుని వ్యయప్రయాసంపై మరల వేలం నిర్వహించబడును.

ఇతర వివరములకు స్పెషల్ ఆఫీసర్ ఫర్ స్టోర్స్ గార్డ్, టి. టి. డి తిరుపతి నుంచి టి.టి.డి. బ్రాంచి పనిచేయు సమయంలో అన్ని పనిదినములలో స్వయంగా సంప్రదించవచ్చును.

ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్

ప్రమాదకారణం తేల్చని విమాన శకలాలు

లండన్, జులై 15 : అట్లాంటిక్ విమానంలో 2 కిలోమీటర్ల లోతున పడి ఉన్న కనిష్క ఇండియా విమాన శకలాల రీదునుబట్టి ప్రమాద కారణం ఏమీ స్పష్టతకం కాదని నిన్న దర్యాప్తుదారు అన్నారు.

సముద్రగర్భంలో దాదాపు తీరానికి 200 కిలోమీటర్ల దూరాన 20 వందలకు కిలోమీటర్ల విస్తీర్ణంలో చెల్లాచెదురుగా పడి వున్న ఆకారాలలో కొన్ని చాలాపెద్దవిగాను కొన్ని చిన్నవిగాను ఉన్నాయి.

బరిష్ నౌక బట్టా ఇప్పుడు అప్రదేశమంతా గాలిస్తోంది. నల్లపెట్టెలైన అన్నే షిస్తూ స్కారబ్ రాబర్ అలా బర్గాను కెమెరాలతో 30 శకలాలను గుర్తించింది. ఇవ్వుడా పెట్టెలు లైట్లాక విశ్లేషణార్థం లండాయిలో ఉన్నాయి.

కనిష్క విమాన ప్రమాదంలో మరణించిన 329 మందికి ఒక స్మారకం నిర్మించాలని కెనడా, బల్గాండ్, బారత్‌లు తలపెట్టాయని కెనడా విదేశాంగశాఖ ప్రతినిధిఒకరు ఇక్కడ అన్నారు.

వివరాలింకా రూపొందించవలసిఉంది. అయితే ఆ స్మారకాన్ని బరిష్ తీరంలో ప్రమాదస్థలం సమీపంగా నిర్మించాలని భావించడంలేదని ఆయన అన్నారు.

మృతులకు మూడుదేశాల సంయుక్త స్మారకం

బట్టావా, జులై 15 : బంబాయి

చింతలపూడి సమితిలో సామాజిక సేద్యపు బావుల త్రవ్వకం

ఏలూరు, జులై 15 : పశ్చిమ గోదావరిజిల్లాలో పిట్ట ప్రాంతమైన చింతలపూడి పంచాయితీ సమితిలో సామాజిక సేద్యపు నీటి బావుల త్రవ్వకం ముమ్మరంగా జరుగుతుంది.

పెద్దూరు కులాలకు చెందిన అతి చిన్న పేద రైతులు ఒకరికంటే ఎక్కువ మందికి కలిసి వచ్చి ఎకరాలలోపు భూమికి నీరు అందించే విధముగా ఈ బావులు త్రవ్వకం జరుగుతోంది

ఒక్కొక్క బావి త్రవ్వకానికి మోటారు పంపు సెట్టుకి అమర్చడంతోసహా 25 వేల రూపాయలువరకు ఇస్తున్నాడు.

కేంద్ర ప్రభుత్వం పూర్తి గ్రాంటుగా ఇచ్చే ఈ పథకంను జిల్లా పెద్దూరు కులాల ఆర్థిక సహాయ సంస్థ అమలు పరుస్తోంది.

చింతలపూడి సమితిలో ఇంతవరకు 480 బావులు మంజూరుకాగా దాదాపు సగం బావుల నిర్మాణంలో ఉన్నాయి. వార్డవరకు నిర్మాణం పూర్తి అయాయి. అందులో ఇప్పటికి కొన్ని పంపులు అమర్చబడి భూమి సేద్యంలోకి వచ్చింది.

ఈ బావుల నిర్మాణంనిమిత్తం ఇచ్చిన ఋణాలలో కొన్ని అవకతవకలు జరిగిన వని చింతలపూడి ఎం.ఎల్.ఎ శ్రీ కె.విద్యాధరరావు. కొత్తపల్లి సర్పంచ్ శ్రీ కె.పాపారావు ఇటీవల పత్రికల్లో చేసిన ఆరోపణలను సమితి అధ్యక్షులు శ్రీ మందరపు సత్యనారాయణ ఖండిస్తూ వివిధ గ్రామాలలో జరుగుతున్న బావుల ముమ్మరనిర్మాణ కార్యక్రమాన్ని విలేఖరుల బృందాన్ని వెంటబెట్టుకుతీసుకువెళ్ళి చూపించాడు.

ఇద్దరునుండి పదుగురివరకు 14 వెంట్ల నుండి పదిఎకరాల మధ్యవరకు భూమిగల చిన్నచిన్న రైతులు అత్యంతఉత్సాహంతో బావులు త్రవ్వుకున్నారు.

మొదట కొత్తపల్లి గ్రామం వెళ్ళినప్పుడు సూరయ్య మామిడితోటదగ్గరవున్నరైతులు రాయలసత్యం. కోదూరి వెంకటస్వామి త్రవ్వుతులు తమ భూమిలో త్రవ్వుకున్న బావిని చూపించారు. తమ దరఖాస్తులోసర్వే నెంబరు 182/2ను బదులుగా 183/2 పొరపాటున వి.డి.ఎ వేర్కొన్నారని తెలిపారు. అంతేగాని తాము మోసంతో183/2నెంబరుగల ఇందుర్తి వెంకటేశ్వరరావు భూమిని అపహరించలేదని చెప్పారు.

కలారాయనిగూడెం గ్రామంలో శ్రీ ఇనుగంటి వెంకటరంగారావు పేరవున్న భూమిని. తమ స్వంతభూమి మార్పిడిచేసి 50 సంవత్సరాల క్రితమే గద్దె అప్పయ్య, వీరయ్య, వెంకటేశ్వరరావు త్రవ్వుకులు తీసుకుని. అక్కడ ఇప్పు వేసుకుని సేద్యం చేస్తున్నారు. ఆ భూమిలో వారి పూర్వీకులు సమాధులు వున్నవి. ఇప్పుడు అక్కడ బావులు త్రవ్వి సేద్యం చేస్తున్నారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో తమకు వ్యతిరేకంగా ఓట్లువేశారన్న కోపంతో. ఇప్పుడు ఆ భూమి తమదే తెలుసుకునివారు వచ్చి చెప్తున్నారని అక్కడి రైతులు పేర్కొన్నారు.

'ఓటుకు ప్లాటు'

కలారాయనిగూడెంలో 1969లో జరిగిన పంచాయితీ ఎన్నికల్లో "ఓటుకు ప్లాటు"గా 14 సెంట్లనుండి 25 సెంట్లవరకు భూమిని ప్లాటుగా దాదాపుమంది హరిజనులకు శ్రీ ఇనుగంటి రామారావు ఇచ్చారు. తర్వాత ఆ భూమికి 1979లో డి పారం పట్టాలు ప్రభుత్వం ఇచ్చింది. ఆ పట్టాల ఆధారంగా వారికి బావుల ఋణాలు మంజూరు అయాయి.

భూమి ఎవరి పేరువున్నా స్వాధీనంలో వున్నవారిపేర, 10(1)కాగితాలు అవసరం లేదుండానే, బావుల ఋణాలు మంజూరు చేసినట్లు సమితి అధ్యక్షులు శ్రీ మందరపు సత్యనారాయణ తెలిపారు

సమితి ఉపాధ్యక్షులు శ్రీ డి ఇమాన్యుయేలు దుమాదుడు నవీన్ ఋణం పొందినానికి అర్హుడైనా కూడా. ఋణం మంజూరైనా అసలు తీసుకోలేదని శ్రీ సత్యనారాయణ తెలిపారు.

రంగాపురం గ్రామంలో కేరా వెంకటేశ్వరరావు. నందూరి భద్రయ్యల భూమి పట్టా నెంబరుపై లోటు వెంకటస్వామి. రావులు అనువారలు దాని ఋణం పొందారు. తర్వాత వారిలో వారిలో తగవులు వచ్చి. సర్వే నెంబరు మార్చమని వెంకటేశ్వరరావు పిడిగా దాని ఋణం పొంది మరొక దాని త్రవ్వించుకున్నాడు బావులను విలేఖరులకు శ్రీ సత్యనారాయణ చూపించాడు.

సర్వన్నపాలెంలో పి. రామారావు. వి. వెంకటేశ్వరరావు. కోటూరి భద్రయ్యల భూమి పట్టా నెంబరుపై లోటు వెంకటస్వామి. రావులు అనువారలు దాని ఋణం పొందారు. తర్వాత వారిలో వారిలో తగవులు వచ్చి. సర్వే నెంబరు మార్చమని వెంకటేశ్వరరావు పిడిగా దాని ఋణం పొందిదానికి అర్హుడైనా కూడా. ఋణం మంజూరైనా అసలు తీసుకోలేదని శ్రీ సత్యనారాయణ తెలిపారు.

తెట్టం గ్రామంలో దండ్రపయ్య. రాంబయ్య సత్యానందం ప్రభృతులు కూడా భూమి తనిఖీ ద్వారా ఋణాలు సక్రమంగా చెల్లించారు

కులంమార్పు పొరపాటు

తూర్పున ఎడివట్ల శివాడు నల్లగోపుల వారి గూడెంలో కాపు రైతు, హరిజనుడైతగా మార్పు చెందిందం గుమాస్తా పొరపాటుగా శ్రీ సత్యనారాయణ దాచిస్తూ ఇలాంటి పొరపాటే దాగోలు గ్రామంలో కూడా జరిగిందన్న పొరపాటు తనుగూపిన తర్వాత సరిచేయడం జరిగిందన్నారు.

ఈ వ్యవహారంలో ఎం. ఎల్. ఎ. గాదు చేసిన ఆరోపణలు యదార్థాలు కావని విలేఖరులకు తెలియచెప్పడానికి శ్రీ సత్యనారాయణ చాలా శ్రమపడ్డారు. (వి)

గుంటూరులో ప్రభుత్వ ఆస్పత్రివద్ద పికెటింగ్ చేస్తున్న జూనియర్ డాక్టర్లను అరెస్టుచేసిన దృశ్యం

పాలవెల్లువ పథకానికి రు. 78 కోట్లు

నెల్లూరు, జులై 15: పాలవెల్లువపథకం క్రింద మన రాష్ట్రానికి 78 కోట్లరూపాయలు మంజూరు అయినట్లు రాష్ట్ర పాడి పరిశ్రమాభివృద్ధి సమాఖ్య మేనేజింగ్ డైరెక్టరు శ్రీ నన్నపనేని హనుమంతరావు పత్రికలవారికి తెలిపారు. 70 శాతం రుణం క్రింద. 30 శాతం ప్రభుత్వం ఇస్తామని. రుణమొత్తాన్ని 20 సంవత్సరాలలో తిరిగివెల్లించవలసి వస్తుందనికూడా ఆయన తెలిపారు.

వివిధ జిల్లాలలో పాడి పరిశ్రమ కేంద్రాలను అభివృద్ధిచేస్తూ. రాయలసీమలో నంద్యాల. ప్రొద్దుటూరు కడప జిల్లా పైదురుకూడులో ఎకువుదాదాపు తయారీ కేంద్రం నెలకొల్పుతున్నట్లు రాష్ట్రంలో వున్నదైరీ ప్లాంట్‌క్రింద పర్యటలు తీసుకుంటున్నట్లు కూడా ఆయన వెల్లడి చేశారు. పాలబాధితులయిన చేనేతకార్మికులకు వున్నాయని నెల్లూరులో కూడా నెలకొల్పప్రతిపాదనవుందని. రేపు నెలలో పనులు లభ్యంచేయడం రాష్ట్రంలో ఎక్కువగా వుందనికూడా ఆయన పేర్కొన్నారు. నెల్లూరు మునిసిపల్ పరిధిలోవున్న 70 ఎకరాల వ్యర్థ భూమిలో ఎకువుగ్రాసం పెంచమని అడిగిన ప్రశ్నకు అధికారులను ఈ విషయంపై పరిశీలించవలసిందిగా కోరారు.

పాలసేకరణ ధర పెంపుకు విజ్ఞప్తి

రాష్ట్ర పాల ఉత్పత్తి దారుల కార్యవర్గ సమావేశం ఈ 14న ఇక్కడ సమావేశ మైంది. పాల సేకరణ ధర గిట్టుబాటు కావడం లేదని యిప్పుడు యిచ్చే ధరకన్నా అధికంగా ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరినట్లు రాష్ట్ర సమాఖ్య ప్రధాన కార్యదర్శి శ్రీ సుబ్బరామిరెడ్డి తెలియచేశారు.

ఫెడరల్ బోర్డును విస్తృత పరచాలని 16 డిరెక్టర్ 1 యూనియన్లు వుండాలని నెల్లూరు ప్రధాన జిల్లాలలో ధరా కర్మాగారాలు ఏర్పాటుచేయాలని సమాఖ్య ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసినట్లు కూడా ఆయన విలేఖరులకు తెలిపారు

సహకార్థాన్లో ఆంధ్రా అమ్మకాలపై నిన్నటికి పాలసేకరణ బాగావుంది. మనరాష్ట్రం పాల ఉత్పత్తిలో గణనీయమైన అభివృద్ధిని సాధించలేకపోయాయని, యితర రాష్ట్రాలలో సంకరజాతి పశువులను పోల్చి హిస్తున్నారని కాని ఇక్కడ అటువంటి కార్యక్రమాలు లేక పాల సేకరణ తగ్గిందని ఆయన అన్నారు. పాలసేకరణ ఉత్పత్తి పెంచడానికి తగిన సదుపాయాలను కూడా ఏర్పాటు చేయాలని ఆయన కోరారు (క)

కల్లూరు అగ్నిబాధితులకు ఆర్థిక సహాయం

వెంకటగిరి జులై 15 : నెల్లూరు జిల్లా పొదలకూడు పంచాయితీ సమితికి చెందిన కల్లూరు గ్రామంలో 8వ తేదీన జరిగిన అగ్నిప్రమాదంలో నిరాశ్రయులైన 151 మంది కుటుంబాలకు సగటు సహాయంగా 250 రూపాయలు. 5కిలోల బియ్యం, బట్టలు మంజూరుచేశారు. ఈ అగ్ని ప్రమాదంలో 2 లక్షల రూపాయల ఆస్తి నష్టమైంది. నెల్లూరు ఇన్‌చార్జి కలెక్టర్ శ్రీ పి. దయాకర్ కల్లూరు గ్రామం సందర్శించి బాధితులను పరామర్శించారు. తాత్కాలిక గృహాలను మంజూరుచేస్తామని హామీయిచ్చారు. (వి)

నరిగిరిలో ఇండస్టలాలకై విజ్ఞప్తి

కనిగిరి, జులై 15 : స్థానికంగా వివిధ పనులు చేసుకుంటూ ఇక్కడే స్థిరపడిన వందలాది బడుగు వర్గాల వారికి, మైనరిటీ ముస్లీంలకు ఇండస్ట్రీలాలు కేటాయించాలని కోరుతూ జిల్లా అధికారులకు వినతి ఇచ్చిన వర్గాల సేవాసంస్థ నాయకులు "అగ్నిరవ్వ" పత్రికా సంపాదకులు శ్రీ ఎస్. సాయిబాబా ఆధ్వర్యంలో ఉపరోపంగా వెళ్ళి కనిగిరిమండల రెవిన్యూ అధికారిని కలుసుకున్నారు వినతి పత్రం సమర్పించారు వారికి త్వరిత గతిన ఇంటి స్థలాలు పట్టాలు ఇప్పించే ఎర్పాట్లు చేయాలనని మండలాధికారి శ్రీ శేషగిరిరావు అర్థానంచేశారు.(వి)

కాశ్మీర్‌లో సాంఘిక బహిష్కరణ ఉద్యమం : ఫరూక్ పిలుపు

శ్రీనగర్, జులై 15 : జమ్మూ కాశ్మీర్‌లో అధికార పక్షమైన నేషనల్ కాన్ఫరెన్సు మద్దతుదారులను సాంఘికంగా బహిష్కరించాలని మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ ఫరూక్ అబ్దుల్లా మొన్న ఇక్కడ జరిగిన బహిరంగసభలో మాట్లాడుతూ చెప్పాడు.

అధికారపక్ష నేషనల్ కాన్ఫరెన్స్‌కు ఫరూక్ అబ్దుల్లా అధ్యక్షుడైన బేగం అబిదా అధ్యక్షత్వం వహిస్తున్నారు.

రాష్ట్రంలో ఏరూకీ అబ్దుల్లా రాయకత్వాన వచ్చేవారిలోనుంచి ప్రజాస్వామ్య పునరుద్ధరణ ఉద్యమం ప్రారంభమవుతోంది.

ముఖ్యమంత్రి జి. ఎమ్. షాతో తాను రాజీపడే ప్రసక్తిలేదన్నాడు.

జయంతి జనతాకు 2 బెర్తులు

విజయవాడ, జులై 15 : నిజాముద్దీన్ వెళ్ళే జయంతి జనతాలో విజయవాడకు రెండు ఎ.సి.బెర్తులు కోటా కేటాయింపబడినట్లు ఇక్కడ రైల్వేఅధికారి ప్రకటించారు

గిరిజన సాదక బాధకాలు: ప్రధాని పరామర్శ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జులై 14 : పోరాటాలతో గంపను తీసుకొని ఊరేగటంతో పాత బస్తీలో ఈ రోజు లోనాలపండుగ ప్రారంభమయ్యింది. వేలాది మంది భక్తులు తెల్లవారు జామునుంచే 'లాల్‌దర్వాజా' మహంకాళికి, వివిధ ప్రాంతాలలోని మైసమ్మ-పోచమ్మ దేవాలయాలకి లోనాలు సమర్పించడంతో పండగలో ఉత్సాహం చోటుచేసుకుంది. ఇంతవరకు ఈ సందర్భంగా కూడా ఎలాటి అవాంఛనీయ సంఘటనలు జరుగలేదు.

తమ తమ ప్రాంతాలకు ఎలాటిరోగాలు సోకరాదనే నమ్మకంతో పోతరాజులుబిగం పను తీసుకొని ఊరేగుతాడు గంటలో పోతరాజులుదూదేలకేమేక.గొట్టెలమెలమనోటి రోసకొరికి బాటి కడువులో మంచిపేగులు తీసి తమ మెడలో వేసుకొని భయంకరంగా తిరిగే వాడు. అయితే రాను రాను పోతరాజులు జంతువుల మెడలను కొరకటానికి బదులు గుమ్మడి కాయలను కొరుకుతూ ఊరేగుతూ ఉన్నారు. గం అర్ధరాత్రి నుంచి నేటి తెల్లవారుజామున వారు పోతరాజులు తమ తమ వీధులలో గుమ్మడి కాయల బలి గంపతో ఊరేగుతూ భయంకరంగా పెడబొబ్బలు పెట్టారు.

లాల్‌దర్వాజా కాళికా గుడిలో నేటి ఉదయం నుంచి అత్యధిక సంఖ్యలో భక్తులు చోటు చేసుకుంటే సుమారు 77 సంవత్సరాల నాటి ఈ దేవాలయంలో జగద్గురు శంకరాచార్యులు 1967లో నిలువెత్తు కాళీమాత విగ్రహాన్ని ప్రతిష్ఠించారు.

వసువు కుంకుమలు పూసిన బిందెలను తలపైన పెట్టుకొని వెళ్ళి మహిళలు దేవికి లోనాలు సమర్పించారు. ఈ బిందెలో అన్నం, పెరుగు తినుబండారాలు నిల్లం ఉంటాయి. కొందరు మహిళలు లోనాలను తలపై ఉంచుకొని పూనకంతో ఊగిలోతూ పరిగెత్తారు. ఇవే దృశ్యాలు నగరంలోని ఎలుప్రాంతాలలో కన్పించాయి. సోమవారం లాల్‌దర్వాజాలో పచ్చకుండపై ఎక్కి పూనకం నిండిన ఒక వ్యక్తి భోస్యం చెబుతాడు. ఆ తర్వాత మధ్యాహ్నం ఒంటిగంటకు ఊరేగింపు మొదలవుతుంది.

ఈ ఊరేగింపులో దేవాదాయ శాఖ మంత్రి శ్రీ యతి రాజారావు పాల్గొంటారని తాసన సభ్యుడు శ్రీ నరేంద్ర తెలిపాడు.

ముందు జాగ్రత్త చర్యలు

ఇది ఇలా ఉండగా ముందు జాగ్రత్త చర్యల కోసం పాత బస్తీలో ముగ్గురు వ్యక్తులను మత నేరస్థుల నిరోధక చట్టం క్రింద అరెస్టు చేసినట్లు డి. వి. ఎ. శ్రీ కె. యస్. యన్. మూర్తి తెలిపాడు.

గతంలో మత కల్లోలాలకు పాల్పడినట్లు అనుమానించబడిన 00 మంది వ్యక్తులను ఈ సందర్భంగా నగరంనుంచి కాట్కాలికంగా బహిష్కరించడం జరిగిందనీ, ప్రతిరోజు పోలీసు స్టేషనుకు వచ్చి హాజరు వేయించుకొని పోవలసిందిగా మరో 60 మందికి ఆదేశించామని శ్రీ మూర్తి తెలిపాడు.

గతంలో మాదిరి కాకుండా తొమ్మిదు ఊరేగింపులు విరిగాలుగా విభజించామనీ, ఒక్కో విభాగంలో ఒక్కొక్క అసిస్టెంట్ పోలీస్ కమీషనర్ తన బలగంతో సర్వసేవిస్తారనీ ఆయన తెలిపాడు. ఎక్కడికక్కడ ఊరేగింపులు పోలీసుయంత్రాంగం వీడియోలతో చిత్రీకరిస్తుందని కూడా ఆయన తెలిపాడు.

వెంకటగిరి రాజా కళాశాలపై ప్రభుత్వ వైఖరిపై విమర్శ

నెల్లూరు జులై 15 : వెంకటగిరి రాజా కళాశాలపై దర్యాప్తు కమిటీ చేసిన రిపోర్టు పట్ల ప్రభుత్వం తీసుకోవటానికి తన అభిప్రాయం ప్రకటించకపోవడం చాలా లోపమేనని, రాజ్యాంగ రహితమైన కాలేజీ మేనేజ్‌మెంట్‌ను ఇంకా కొనసాగించడం పట్ల తెలుగుదేశ ప్రభుత్వం తమ సంకుచిత పార్టీ రాజకీయాలను దృష్టిలో ఉంచుకొని దర్యాప్తును రహస్యంగా ఉంచిందని విద్యార్థి సమితి రాష్ట్ర కార్యదర్శి శ్రీ సురేంద్ర విమర్శించాడు.

పలకలు పుస్తకాల పంపిణీ

నెల్లూరు, జులై 15 : ఇక్కడి తెలుగు యువత కార్యక్రమాలలో భాగంగా నవరాత్రి వీధిలోని ఎ యం.యం.యు.పి స్కూలులో చదువుతున్న బడి పిల్లలకు పలకలు, పుస్తకాలను యువతకు చేయూతనిస్తున్న టి. రమేష్‌రెడ్డి ద్వారా పంచిపెట్టాడు. (క)

సమ్మె ఉధృతం చేయాలని జూనియర్ డాక్టర్ల నిర్ణయం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జులై 15: ప్రభుత్వంలో జరిపిన చర్చలు విఫలం కావడంతో నేటి నుంచి సమ్మెను ఉధృతం చేయటానికి జూనియర్ డాక్టర్ల కార్యాచరణ సమితి నిర్ణయించుకున్నది.

సోమవారం నుంచి డాక్టర్లంతా ఓపి పనిత నిరాహారదీక్షలు ప్రారంభిస్తారనీ, అనుబంధ్రులలో ఓ. పి. లను నిరవధికంగా మూసివేయడం జరుగుతుందని జూనియర్ డాక్టర్ల కార్యాచరణ సమితి చైర్మన్ డాక్టర్ సత్యనారాయణ తెలిపాడు.

తమకు మద్దతుగా వర్సిటీ, ఏఐఆర్ అసిస్టెంట్ సర్జన్లు, సివిల్ సర్జన్లు సమ్మెలో పాల్గొంటారనీ, అయితే అవసరమైతే ఎమర్జెన్సీ సేవలను మాత్రం బహిష్కరించడం జరుగుతుందని ఆయన పేర్కొన్నాడు. అవసరమైతే ఎడుట ఏకాటంగాలు కూడా జరిపేందుకు తాము నిర్ణయించుకున్నామని ఆయన తెలిపాడు.

బీహార్‌లో వరదలు ఉధృతి: 22 మంది మృతి

మంజర్ (బిహార్), జులై 15 : మంజర్ జిల్లాలో గత వారం నిండిపొంగిన వరదలకు మృతిచెందిన వారిసంఖ్య 22కు పెరిగింది ఈ వరదలకు సుమారు 50 వేల మంది గురయ్యారు

ఎగువకి యోరిలో ఒక ఎద్దుల బండి నిండ ఎద్దులతో కొట్టుకుపోయిన ప్రమాదంలో 11 మంది మృతి చెందారని జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ శ్రీ డి ఎన్. గౌతమ్ తెలియచేశారు

బాపట్ల రోటరాక్ట్ నూతన కార్యవర్గం

బాపట్ల, జులై 15 : స్థానిక రోటరాక్ట్ క్లబ్ నూతన సంవత్సర కార్యవర్గ సభ్యుల ప్రమాణ స్వీకారోత్సవం జరిగింది శ్రీ బండి రాజు అధ్యక్షత వహించాడు.

ముఖ్య అతిథిగా యస్ యమ్. జూనియర్ కాలేజి ప్రిన్సిపాల్ వి. వి. రాధాకృష్ణయ్య పాల్గొన్నారు.

శ్రీ ఆర్.పి. యన్ సుబ్బారావు క్రొత్త సభ్యులను ప్రమాణస్వీకారం చేయించారు. శ్రీ పి. రామమూర్తి శ్రీ వి. దక్షిణామూర్తి సభ్యులనుద్దేశించి ప్రసంగించారు. విద్యా రంగంలో హెచ్చు మార్కులతో ఉత్తీర్ణులైన విద్యార్థులకు క్లబ్ బహుమతులు నందించారు.

శ్రీ మార్తాండ సింహ నందిన సమ్మేళనం చేశారు.

ఈ శ్రీంది వారు మాతృసంగా ఎన్నికైనారు, అధ్యక్షులుగా పి హెచ్ శ్రీరామకర్మ ఉపాధ్యక్షులుగా యం. మార్తాండ సింహ కార్యదర్శిగా వి. రవీంద్రబాబు సహ కార్యదర్శి వి. బాబూరాజేంద్రప్రసాద్ కోశాధికారిగా యం. డి. వి సాగర్. (వి)

వ్యాస పౌర్ణమి పూజలు

నెల్లూరు, పౌర్ణమి సందర్భంగా స్థానిక సత్యసాయి సేవా సమితిలో ఉదయం శ్రీ దిట్టకవి శ్రీనివాసాచార్యులచే సామూహిక సహస్ర నామ పూజలు జరిగాయి. శ్రీమాన్ దిట్టకవి వెంకటరామానుజాచార్యులు గారి ఆధ్యాత్మికోపన్యాసం జరిగింది. రాత్రి సమితి బాలవికాస్ సేవాదళ్ విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి. నారాగారిచే రచించిన "చెప్పినట్లు చేస్తారా" అను నాటిక వేయబడింది పిల్లలచే జానపద, రాధిక కృష్ణ నృత్యాలు జరిగాయి. (వి)

కలెక్టరు అగ్నిబాధితులకు ఆర్థిక సహాయం

నెల్లూరు జులై 15 : నెల్లూరు జిల్లా కలెక్టరు శ్రీ పి. ద

అటవీ వ్యవహారాలపై సలహా బృందం

ఖర్సా, (మధ్యప్రదేశ్) జులై 15 : అటవీ వ్యవహారాలపై కేంద్రం ఒక సలహా బృందాన్ని ఏర్పాటు చేస్తుందని ప్రధాని శ్రీ రాజీవ్‌గాంధీ ప్రకటించారు.

అడవుల అభివృద్ధి, వన్యమృగాలు, పరిసరాల రక్షణం, అడవుల నెట్టింట్‌మెంట్, గిరిజన సంక్షేమం, జవాబు అడవులు, అడవులపై ఆధారపడిన పరిశ్రమలకు సంబంధించిన అంశాలను పరిశీలించడానికి ఈ బృందం దేశంలో పర్యటిస్తుందని ఆయన చెప్పారు.

ఇక్కడ జరిగిన ఒక బహిరంగ సభలో ఆయన ప్రసంగిస్తూ, మధ్యప్రదేశ్‌లో గిరిజనాభివృద్ధికి కేంద్రం రూ. ఏడాది 40 కోట్ల రూపాయలు మంజూరు చేస్తుందని తెలిపారు.

గత మూడురోజులలో రాష్ట్రంలోని పలు ప్రాంతాలలో గిరిజన కుటుంబాలను కలుసుకున్నాననీ, వారి సమస్యలను స్వయంగా తెలుసుకునే అవకాశం లభించిందనీ శ్రీ రాజీవ్ అన్నారు.

గిరిజనుల జీవనప్రమాణాలను మెరుగు పరచడానికి ప్రభుత్వం కృషిచేస్తుకుంటున్నదనీ. వారికోసం ఉద్దేశించబడిన కార్యక్రమాలు మొత్తంమీద బాగా అమలు జరుగుతున్నాయనీ, సంక్షేమకార్యక్రమాల లాభాలు పేదలకు నిరుపేదలకు అందడానికి వీలుగా లోపాలను సవరించడం జరుగుతుందనీ ప్రధాని తెలిపారు.

'బ్యాంకు ఉద్యోగులు బాధ్యతలను గుర్తించాలి'

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

గుంటూరు, జులై 15 : బ్యాంక్ ఉద్యోగులు ఆర్థికపరమైన కోర్కెలకొరకే పోరాడటంతో పాటు జాతీయం చేసినబ్యాంకులలో తమ బాధ్యతలను గుర్తెరిగాలని అఖిలభారత బ్యాంక్ ఉద్యోగుల సంఘ కేంద్రకమిటీ సభ్యులు, కెనరాబ్యాంక్ ఉద్యోగుల సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ యు. శ్రీపతిరావు పిలుపిచ్చారు

కెనరాబ్యాంక్ ఎంప్లాయీస్ యూనియన్ మొదట రాష్ట్రమహాసభలను ఇక్కడి ప్రారంభిస్తూ జాతీయకరణ లక్ష్యాలకనుగుణంగా ఉద్యోగులు కృషిచేయాలని కోరారు. బ్యాంకుల జాతీయకరణను తిరోగమింపచేయాలనికొన్ని స్వార్థపరశక్తులుచేస్తున్న ప్రయత్నాలను ఎదిరించాలని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు.

బ్యాంక్ ఉద్యోగుల పోరాటంలో కెనరా బ్యాంక్ ఉద్యోగులు దేశంలోనే అగ్రభాగంలో ఉన్నారని ఆయన ప్రశంసించారు. అయితే తమ యూనియన్ యాజమాన్యంలో లాలూచీ పడిందన్న విమర్శలను ఖండించారు. తమను విచారణాలకు యాజమాన్యం ఎప్పటికప్పుడు ప్రయత్నిస్తున్నదని ఉద్యోగులు అప్రమత్తతతో వ్యవహరించాలని కోరారు.

బ్యాంక్ అధికారులతో పారదర్శక పూర్వ సంబంధాలను ఏర్పరుచుకోవాలని ఆయన కోరారు లేని పక్షంలో ప్రతి సమస్యకూ ఒక అధికారి రూపొందించిన బ్యాంకులలో రాసున్నారని. అన్నారు తమ యూనియన్ బహిరంగ కాగలదన్నారు.

అధికారుల సహకారం లేకుండా నేడు బ్యాంకుల పనిని స్థంభింపచేసే స్థితిలో కార్యోగులు లేరని గుర్తుచేశారు. దేశంలో ఇంకా జాతీయం కాని బ్యాంకుల జాతీయకరణకు గూడా కృషి చేయాలన్నారు

శ్రీ జె. వి. పి. పటేల్ అధ్యక్షత వహించారు. తొలుత ఆహ్వాన సంఘ అధ్యక్షులు శ్రీ జి.పి. కృష్ణారావు స్వాగతం పలికారు.

అంతకు ముందు కెనరాబ్యాంక్ ఉద్యోగులు పట్టణ వీధులలో ఊరేగింపు జరిపారు. (ప్రతినిధి)

వివాహనిశ్చయ సమ్మేళనం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

గుంటూరు, జులై 15 : బ్రాహ్మణ సేవాసమితి వారి "కళ్యాణవేదిక" ఆధ్వర్యంలో వివాహ నిశ్చయ సమ్మేళనం నిర్వహించారు. సమ్మేళనంలో అదాయపన్ను శాఖ అధికారి శ్రీ కె.ఎస్. కృష్ణమూర్తి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. శ్రీ ఎ.రామదేవరావు అధ్యక్షత వహించారు

ఎలా పట్టణాలనుండి వచ్చారు. పట్టింపులు సమ్మేళనంలో పాల్గొన్నారు. కళ్యాణవేదిక కార్యవాహకులు శ్రీ వి.ఎస్. రామదేవరావు శ్రీ ఎం. ప్రసాద్ శ్రీ కె. అనిల్‌కుమార్, శ్రీ వి.వి. సుబ్బారావు (హనుమకొండ) శ్రీ టి. లక్ష్మీనారాయణ (గుడివాడ) తదితరులు ప్రసంగించారు చివరలో శ్రీ ఎస్. సుద్దుర్నృష్ణ వందన సమర్పణ చేశారు.

బారతం మనవిదనసర్వస్వం

విజయవాడ, జులై 15: మనకు పురాణ సాహిత్యం అపారంగా ఉంది. ఆ కవులు జరిగాయి. జరగలేదా అనే మీమాంస అక్కర్లేదు. మంచి ఉంటే తీసుకోవడం. చెడు ఉంటే వదిలివేయడం మంచిది మహాభారతం ఆంధ్రుల సర్వస్వం పునాది. కొంతమంది అభిప్రాయాలు వేదాగా ఉండవచ్చు కాని భారతంలో కొన్ని అవకతవకలు అనే చిరస్మరణీయులు ఉండవచ్చును. అవి అనాటి సమాజం కట్టుబాట్లను అనుసరించి జరిగినవి. ప్రమాదరోపితాపదీ అని సత్యకవి శ్రీ నాదెళ్ళ పురుషోత్తమశాస్త్రి కన్నుడక్కడి వాణిజ్య పరిశ్రమల మండల హాలులో జరిగిన సర్దిమాన రచయితలు, రచయిత్రులు సభలో అన్నారు.

మొన్న ప్రారంభం అయిన సాంస్కృతిక సమాజ్య యువసాహితీవికాసవేదిక ఎన్నాళ్ళు చేసిన సభలు విన్న ముగిసాయి. ఉదయం ఆంధ్రమహాభారతం, ఆంధ్ర జాతి సత్యకరు పునాది అనే అంశంపై చర్చ జరిగింది. దానికి అధ్యక్షత వహించిన శ్రీ పుడిపోత్తి సుబ్రహ్మణ్యశాస్త్రి "సభలకు వస్తామనీ, ఉపన్యసిస్తామనీ చప్పు కొందరు రాక పోవడం వల్ల సాహిత్యాభిమానులు ఎంతో నిరుత్సాహపడతారని అన్నారు నాటి సభలో పాల్గొనవలసిన కొందరు ప్రముఖ వక్తలు రాలేదు. సభ గందరగోళం అయ్యింది తర్వాత శ్రీ పురాణ పండ రంగనాథ్ మాట్లాడుతూ మహాభారతంలో కర్ణుడు అధిదుర్యోధనుడూ ధర్మవాది ధర్మరాజు భారతజాతి సంస్కృతి నాగరికతలకు ప్రతీక, అది భారతీయులు నిజాన్ని సర్వస్వం" అన్నారు.

చిరంజీవి

తర్వాత అభ్యుదయ కవిత్వానికి కుంకుమార్చన ఎట్టిదా అ అంశంపై చర్చ జరిగింది. ఈ సమావేశానికి కూడా శ్రీ పుడిపోత్తి అధ్యక్షత వహించారు. శ్రీ ఎస్.వి. సత్యనారాయణ, శ్రీ ఎ. సోమసుందర్ శ్రీ ఎస్.ఎస్ మూర్తి ప్రభృతులు ప్రసంగించారు. సామ్యవాదం సిద్ధించాకకూడా అభ్యుదయకవిత్వం ఉంటుందని శ్రీ ఎస్.వి. అన్నారు, అభ్యుదయకవిత్వం వ్రాసే వారంతా అభ్యుదయ రచయితల సంఘంలో సభ్యులు కానక్కర్లేదనీ అందులో సభ్యులంతా అభ్యుదయకవులు కాలేరనీ అయిన అన్నారు. ఉదయం ప్రతినిధుల పరిచయం జరిగింది. శ్రీ అద్దేపల్లి రామమోహనరావు అధ్యక్షతవహించారు. మధ్యాహ్నం జరిగిన కవి సమ్మేళనంలో యువ కవులు, వృద్ధ కవులూ కూడా తమ కవితలు వినిపించారు. శ్రీమతి కె. పుష్పలత అధ్యక్షతవహించారు. శ్రీసోమసుందర్, శ్రీ రంగనాథ్, శ్రీ వల్లా రామపతి, శ్రీమతి కోకా విమలకుమారి, శ్రీ ఎస్.ఎస్ మూర్తి, శ్రీ పుడిపోత్తమ శాస్త్రి విశ్వనాథ పావనశాస్త్రి డాక్టర్ కొప్పర్తి హేమాద్రి ప్రభృతులు ఎందరో పాల్గొన్నారు

అమ్మకం పన్ను చట్టం సవరణల పట్ల వర్తకుల ఆందోళన

విజయవాడ, జులై 15 : రాష్ట్ర అమ్మకం పన్ను చట్టం, అత్యవసర వస్తువుల చట్టాల క్రింద సంక్రమించిన అధికారులతో అయా అధికారు వ్యాపార సంస్థలపై దాడులు జరుపుతూ. అవలంబిస్తున్న దౌర్జన్యపూరిత ప్రవర్తనపట్ల వాణిజ్య పారిశ్రామిక మండలి గర్హించింది. మండలి కార్యవర్గ సమావేశం శ్రీ సి. వెంకట్రావు అధ్యక్షతన జరిగింది. ప్రభుత్వానికి ఎన్నో విధాలుగా సహకరిస్తున్న వర్తకులను అవమానపరచడం, దొంగలుగా చిత్రించడం, న్యాయాన్యాయాలను చూడకుండా హింసించడం, ఇబ్బందులకు గురిచేయడం జరుగుతున్నదని సమావేశం పేర్కొన్నది. సమస్త అధికారులకు సైతం ఒక సంస్కృతాధికారాలు కల్పించే మూడవ సవరణ ఆర్డినెన్సు పట్ల సమావేశం తీవ్రఅందోళన, భయభ్రాంతులను వ్యక్తంచేసింది, ఆర్డినెన్సు ఉపసంహరించాలని కోరింది.



గుంటూరులో మహిళా బీడీ కార్మికుల సుద్దేశించి ప్రసంగిస్తున్న రాష్ట్ర కార్మికమంత్రి శ్రీ వి ఇబ్రాహీమ్

రాష్ట్రాల ఆర్థిక చిక్కులకు కేంద్రమే కారణం : ముఖ్యమంత్రి ఆరోపణ

మద్రాసు, జులై 15 : రాష్ట్రాల ఆర్థిక సమస్యలకు కేంద్రమే కారణమని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ ఎన్.టి. రామారావు ఆరోపించారు

అంధ్ర వాణిజ్య మండలి 67వ వార్షిక సర్వసభ్య సమావేశంలో శ్రీ రామారావు ప్రసంగిస్తూ పరిశ్రమల సమీకరణకు బాగా అవకాశం గల పన్నులను కేంద్రం తన వద్ద పుంచుకొని అవకాశం లేని వాటిని రాష్ట్రాలకు వదిలి వేసిందని పేర్కొన్నారు.

కేంద్రం ప్రతిపాదనలను వర్తక వాణిజ్యసంస్థలు వెంటనే వ్యతిరేకించడం విచారం కలిగిస్తోందనీ, కేంద్రప్రతిపాదనల వ్యతిరేకం రాష్ట్రాలపై ఎలావుంటుందో ఈ సంస్థలు గుర్తించడంలేదని ఆయన అన్నారు. ఉదాహరణకు అదాయం పన్నులో తగ్గించివల్ల రాష్ట్రాలవాటా తగ్గిపోతుందని ముఖ్యమంత్రి తెలిపారు.

కేంద్రం రాష్ట్రాలకిచ్చే కేటాయింపులు నామమాత్రమనీ, వ్యతిరేకించడం, వ్యవసాయ ఉత్పత్తుల నుంచి కూడా రాష్ట్రాలకు వచ్చేదేమీ వుండదని శ్రీ రామారావు అన్నారు

ఆంధ్రప్రదేశ్‌లో విద్యుత్ శక్తి ఉత్పత్తి బాగా వున్నందువల్ల పారిశ్రామిక సంబంధాలు ప్రశాంతంగా వున్నందువల్ల ఇతర రాష్ట్రాల నుంచి పారిశ్రామిక వేత్తలు ఆకర్షితులవుతున్నారని ఆయన చెప్పారు.

ధరలను అదుపు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం కాయకష్టులు కృషి చేస్తోందన్నారు.

మహరి భావాతీత ధ్యానకేంద్రంలో గురుపూజ నిర్వహణ

పటమీపట్నం, జులై 15 : మహర్షి భావాతీత ధ్యానకేంద్రం (ఎమ్ టి ఐ). పటమీపట్నం వారు ఇటీవల గురుపూర్ణిమ నాడు గురుపూజా కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భంలో అజయభారత కార్యక్రమం నిర్వహించారు

7 వేలమందికి పైగా, ఉపదేశం ఇప్పించబడేట్లు చేయటం యీ కార్యక్రమం లక్ష్యం.

కార్యక్రమాల డైరెక్టరు శ్రీ ఎల్. సుబ్రహ్మణ్యరెడ్డి ఒక ప్రకటనలో యీ సమాచారం తెలియచేస్తూ, యీ ధ్యాన కార్యక్రమం వలన వాతావరణం అంతా నిర్మలం కాగలదని తెలియచేశారు.

'నృత్య కళాకారులకు నిత్య దైవదర్శనం'

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

విజయవాడ, జులై 15 : నృత్య కళాకారులు నిత్య నూతనమైన తమ కళద్వారా దైవాన్ని దర్శించగలరని భారత కళా శ్రేష్ఠుడు డా. నటరాజ రామకృష్ణ పేర్కొన్నారు

ఆదివారం సాయంత్రం ఇక్కడి కళాక్షేత్రంలో తనకు జరిగిన పౌరసన్మానానికి సమాధానమిస్తూ, తెలుగు ప్రాంతపు ప్రకృతిని అనుభవిస్తున్నవాడు తనప్రాంతానికి ఏం చేస్తున్నామని ప్రశ్నించుకోవాలని ఆయన అన్నారు. తనకు తెలిసిన నాట్య కళను ఇతరులకు ఉచితంగా బోధించడానికి సిద్ధంగా ఉన్నామని. అసక్తి గల వారు ముందుకు రావాలని ఆయన కోరారు.

తెలుగుదేశంలో ఏ ఆలయానికి వెళ్లినా అక్కడి శిలామూర్తులు తమలో ఉన్న కళను నేర్చుకొని, ఇతరులకు అందించమనే కోరుకున్నాయని ఆయన అన్నారు

తెలుగు నాట్యానికి ఒక ప్రత్యేక పద్ధతి ఉన్నదనీ, తెలుగువారి కొర్యాన్ని తెలుగు వాడే ప్రదర్శించగలడని డా. రామకృష్ణ వివరిస్తూ, కళలను అది కాలాల పాటు నిలిచి ఉండేలా చూసేందుకు ముందుకు రావాలని కోరారు.

మేయరు శ్రీ లంకా గోవిందరాజులు అధ్యక్షత వహిస్తూ. తెలుగు కళాకారులకి సత్కారం ఏర్పాటుచేయడం డా. రామకృష్ణ నడుంకట్టి అనేక పరిశోధనలు చేసి విదేశ కళాకారులకు తెలుగు వారికి అందిస్తున్నారని ప్రశంసించారు.

డిప్యూటీమేయరు శ్రీ కె. సుబ్బరాజు సన్మానపత్రం సమర్పిస్తూ, భరతనాట్యం కూచిపూడి, కథక్ రీతులలో పండితులై, పారితోషికం, నవకళానర్తన పారితోషికం, ఆంధ్ర నాట్యం, పేరిణీ తాండవం, నవనాయికా భామాకలాపంవంటి విశిష్టరీతులు సృష్టించి ఆంధ్రనాట్య చరిత్రలో నవకళకం అవిష్కరించారని కీర్తించారు.

ఏలూరు సంస్థలు, నగర ప్రముఖులు డా. రామకృష్ణను పూలమాలలతో సత్కరించారు

కూచిపూడి నాట్యాచార్యులు శ్రీ కోరాడ నరసింహారావు ప్రసంగిస్తూ, నాట్యానికి భావ్యం చెప్పిన డా. నటరాజకు అభివందనలు సమర్పించారు.

కార్పొరేటర్ శ్రీ మండపు వెంకటేశ్వరరావు వందనసమర్పణ చేశారు.

అనంతరం విజయవికాసవేదిక ఆధ్వర్యాన బందరుగుడు నర్తకీమణుల నృత్య ప్రదర్శనలు జరిగాయి.

రీగన్‌కు పూర్తి స్వాస్థ్యం

వాషింగ్టన్, జులై 15 : అమెరికా అధ్యక్షుడు రొనాల్డ్ రీగన్‌కు మొన్న శస్త్రచికిత్స జరిగింది అయిన పన్నా పూర్తిగా కోలుకున్నారని "వైట్ హౌస్" ప్రతినిధి లారీ స్పీక్స్ చెప్పారు.

రీగన్ విన్న ఉదయం నిద్రలేచినప్పుడు అద్భుతమైన స్వాస్థ్యంతో కనిపించారని ఆయనను చూడగానే తనకు ఎంతో ఆనందం కలిగిందని స్పీక్స్ తెలిపారు రీగన్‌కు శస్త్రచికిత్స చేసిన వైద్యుడు డేవిడ్ అలన్ కూడా పైవిధంగానే చెప్పారు

కరీం ఉష్ణోగ్రత, రక్తపీడనం సమంగా వున్నవని వైద్యుడు చెప్పారు రీగన్ తన గదిలోనుండి నడవడానికి ప్రయత్నిస్తే వైద్యులు వలదని వారించారని పేర్కొనబడింది.

కోర్టు ఆదేశాల తర్వాతనే నల్లపెట్టెల విశ్లేషణ

బొంబాయి, జులై 15 : నల్ల పెట్టెలను ఎక్కడ ఎప్పుడు పరీక్షణ జరిపేదీ జస్టిస్ శ్రీ కృపాల్‌సింగ్ ఆదేశాలపై ఆధారపడి వుంటుంది.

గతనెల 23వ తేదీన కూలిపోయిన విమాన ప్రమాదం గురించి న్యాయవిచారణ జరపడానికి కేంద్రప్రభుత్వం జస్టిస్ శ్రీ కృపాల్‌సింగ్‌ను నియమించిన విషయం పాఠకులకు విదితమే.

కోర్టునుండి ఆదేశాలు అందిన తరువాతనే విశ్లేషణకోసం నల్ల పెట్టెలను తెరవడం జరుగుతుందని విమాన భద్రత వ్యవహారాల ప్రాంతీయ కార్యాలయం వర్గాల వారు చెబుతున్నారు.

బెంగుళూరు, ఢిల్లీ బొంబాయిలలో ఎక్కడయినా నల్లపెట్టెలను విశ్లేషించే అవకాశం వుందని వారు తెలిపారు.

బెంగుళూరులో నేషనల్ ఏరోనాటికల్ లేబొరేటరీ వున్నది ఢిల్లీలో ఇండియా టెక్నికల్ ప్రయోగశాల వున్నది. బొంబాయిలో కూడా అటమిక్ పరిశోధన కేంద్రం వున్నది ఈ మూడు సంస్థలు నల్ల పెట్టెల పరీక్షణకు సహకారం అందించడానికి సంసిద్ధత తెలిపాయి.

పరిశోధనలో నల్లపెట్టెల ఉత్పత్తి దారులకు చెందిన న్యాయ సాంకేతిక నిపుణులు పాల్గొంటారో, లేదో తెలియదని వారు చెప్పారు

చినపడ్లపూడిలో హత్యా ప్రయత్నం

విజయవాడ, జులై 15 : మంగళగిరి సమీపంలోని చినపడ్లపూడి గ్రామం వద్ద ఎం. భాస్కరరావు (35) అనే వ్యక్తిపై కొందరు దాడిచేసి హత్య చేయడానికి ప్రయత్నించారు. గాయపడిన భాస్కరరావు గుంటూరు ఆస్పత్రిలో చికిత్స పరిస్థితిలో ఉన్నట్లు తెలియవచ్చింది

భూమిగొడవలతో తెనాలినుంచి 10మంది వ్యక్తులు రెండు కారుల్లో వచ్చి భాస్కరరావుపై ఐక్రవారం రాత్రి దాడి చేశారని పోలీసువర్గాలు తెలియజేశాయి మంగళగిరి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

బందరు దరి ఉప్పు సంస్థ సిబ్బంది ఇబ్బంది

మచిలీపట్నం, జులై 15 : యిక్కడి సముద్రతీరంలో రాష్ట్రప్రభుత్వం రాడకన్ సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో ఉప్పు పండించే వెంకటేశ్వర సాల్ట్స్ రిమోడెడ్ అనే సంస్థ సమీపంలోని పొలాటి తిప్పు గ్రామం ఉంది. ఈ గ్రామానికి చెందిన కొందరు సంస్థ ఉప్పు పండించే ప్రాంతమంతా చేపలచేట చేయటం. ఈ ప్రాంతమంతా చేయడానికి సిబ్బంది వారిండటంలో గొడవలు పెరిగి కొట్లాటలు జరిగాయి. సంస్థ నిర్వాహకులు సిబ్బందికి రక్షణ కల్పించకపోవటంతో యిప్పటికే కొందరు ఉద్యోగాలు వదులుకుపోయారు. కొట్లాటలు దొంగతనాలతో పాటు పొలాటి తిప్పకు చెందినవారు సంస్థ ఆస్తిని దొంగిలించటం లాంటివి మామూలయిందని. యిది తమ నెత్తిన పడుతుందని సిబ్బంది భయాందోళనలకు చెందుతున్నారు. మేనేజిమెంటు మాత్రం కష్టకాలం వీరిత్తినటుగా వుందని, ఈ వారం పొలాటితిప్పవాడు తిరిగి సిబ్బందిపై విరుచుకుపడటంతో. మేనేజిమెంటు బ్రాతిపూర్వకంగా ఫిర్యాదుచేయకపోయిగా పోలీసు రంగప్రవేశం చేయటం పొలాటి తిప్పకు చెందినవారు ఎవరో అయ్యారు. లోగడ వారు అపహరించిన అనేక పడవ చెక్కలు కాలువలో బ్రాకీస్ పెట్టినవి పోలీసులు స్వాధీనపరచుకొని సంస్థకు అప్పగించారని తెలుస్తోంది.

యింత ఇబ్బందిలో సిబ్బంది వుండటంలో ఇదుపుడు కానిస్టేబుళ్ళను అక్కడ రక్షణగా వుంచాలి. వాడు లేకుంటే అక్కడ పనిచేయడం అసాధ్యమని సిబ్బంది అంటున్నారు పరిస్థితులు విషమిస్తున్నా సంస్థ స్థానిక ప్రధాన అధికారి పోలీసుకు ఫిర్యాదు ప్రాంతపూర్వకంగా యి. తరవాత యివ్వలేదని. పైపెచ్చు సిబ్బంది అనుమానిస్తున్న పొలాటితిప్ప గ్రామానికి చెందిన నల్లడుకు 8 రాత్రి ప్రధాన అధికారి నివాసానికు పెద్దకోపటం జరిగిందని. దీనిలో తాము ఈ సంస్థలో పనిచేయాలా? మానాలా? అన్న సందిగ్ధావస్థలో సిబ్బంది వున్నట్లు చెపుతున్నారు.

పోలీసు డి ఎస్. పి. కి. ఈవిషయం గురించి అడుగగా, తమ నీ సిబ్బంది ఆ ప్రాంతానికి పంపుతున్నామని, అసమాధితులు పరారీలో వున్నా త్వరలో పట్టుకోగలమని చెప్పారు. యిది సిబ్బందికి, ఆ గ్రామీణవాసులకు చేపలచేటలో తలెత్తిన వివాదంగా అయన తెలిపారు.

పరిశ్రమలు కావాలి అంటున్న ప్రముఖులు ఈ పరమైన వాతావరణం వుంటే ఏ పరిశ్రమదారు ముందుకువస్తారో పెద్దలు యోచించాలని వెంటనే దీనికి పరిష్కారం అవసరమని అంటున్నారు. యిప్పుడే యిలా వుంటే త్వరలో ఏర్పడే సోడాయాష్ ఫ్యాక్టరీ స్థితి యింతేలా వుంటుందో ఊహించుకోవచ్చని, కొందరు వ్యాఖ్యానిస్తున్నారు. (వి)

పరిశ్రమలో సమ్మె

బందరు, జులై 15 : సముద్ర తీరంలోని వెంకటేశ్వర సాలుదారి సంస్థ ఉప్పు పరిశ్రమలో సిబ్బంది తమకు రక్షణ సౌకర్యం కల్పించాలని లేకపోతే ఈ ప్రాంతంలో పనిచేయటం ప్రాణ సంకటంగా ఉందని 10 నుండి సమ్మెచేస్తున్నారు. సమ్మెకు కారణాలు వివరిస్తూ, సంస్థ అధికారికి, పోలీసు తదితర అధికారులకు తెలియచేసినట్లు తెలిసింది.

ఈ పరిశ్రమకు సమీపంలోని పొలాటి తిప్ప గ్రామానికి చెందిన కొందరు పరిశ్రమ అస్తులు అపహరించటం, సిబ్బందిని కొట్టటం సర్వసాధారణం అవుతున్నదనీ యిటీవలపోలీసులంగంలోదిగి తస్కరించబడిన అనేక పడవలకు స్వాధీన పరచుకొని సంస్థకు అప్పగించారని, కేవలం రేపటివరకు యిదుపుడు కానిస్టేబుళ్ళను కావలాకు కూడా నియమించారని, ఆ తర్వాత ముఖ్యమంత్రి వ్యక్తిగత వుండటంలో కావలా కానిస్టేబుళ్ళు రాకపోవడంలో సిబ్బంది భయపడి పనులకు పోవటం లేదని. మేనేజిమెంటు మాత్రం నోటీసు బోర్డు డ్యూటీకార్లు పేర్కొనిన హాజరుకాని వారికి జీతాలు యివ్వబడవని కాగితాలు తగిలించారట.

పోలీసులు గట్టి చర్యలు తీసుకుని దొడి చర్యలకు, దొంగతనాలకు దిగేవారిని అదుపు చేస్తేతప్ప ఈ సమస్య పరిష్కారం అయ్యేట్లు అగుపించటంలేదు. ఈ సందర్భంగా యింత వరకు ఏలాంటి అరెస్టులు జరగలేదు. (వి)

అదికార్లపట్ల నిరసనగా మతం మార్చివేయత్నం

తిరువూరు, జులై 15 : తిరువూరు తెదపల్లి దేవస్థానం అధికారులు, స్థానిక పంచాయతీ అధికారులు చర్యలపట్ల, మాస్టరు ప్లాను అమలు చర్యలపట్ల నిరసనగా 2000 మంది స్థానిక నివాసులు హిందూమతం నుండి బయటికి పోతామని హెచ్చరిక చేస్తున్నారు.

టి. టి. డి. అధికారు కవ్వింపు ప్రకటనలద్వారా ప్రజలసేవాక ప్రభుత్వ అధికార్లనుకూడా పెడదారి పట్టిస్తున్నారని స్థానిక నివాసుల స్టీరింగ్ కమిటీ అధ్యక్షుడు శ్రీ కే.వి. ప్రసాద్, కార్యదర్శి శ్రీ కె.ఎం. భూషణ్ ఆరోపించారు. టి.టి.డి. అధికార్లు ప్రకటన దౌర్జన్యాలకు పాల్పడుతుని వారన్నారు తమొక కమిటీగా ఏర్పడి మతం మార్చివేసే పంచాయితీ చర్యలు తీసుకుంటున్నామన్నారు.

తమను తమ స్వగ్రామం అయిన తిరువూరునుండి తరిమివేయడానికే టి.టి.డి. పెద్దపేటు వ్యక్తుల అస్తులను కొనుగోలు చేస్తున్నారని. అది రాత్రాలు పిడ్డిగా ఉంది. ప్రజాస్వామ్యబద్ధమైన పనం లేకపోయినా టి.టి.డి అధికార్లు అస్తులు సంపాదిస్తున్నారని తమ కమిటీ చేసిన ప్రయత్నం ఏమి పిడచేసిన పెద్దలందువల్ల తమ దౌర్జన్యకరమైన పనం మార్చివేసి సిద్ధమయి చేశామని వారన్నారు అన్ని విషయాలలోను తమకు న్యాయం జరిగేందుకు అవకాశ కోసం ఎదురుచూస్తున్నామని. మాస్టరు ప్లానువెనుక చిత్తశుద్ధి ప్రకాశసమాన్య గురించి పరిశీలించేందుకు ఒక కమిటీని వేయాలని వారు అన్నారు. (క)

బెజవాడ లయన్స్ క్లబ్‌లు

విజయవాడ, జులై 15 : బెజవాడ లయన్స్ క్లబ్ అధ్యక్షులుగా శ్రీ సి. వి. ప్రసాద్. బెజవాడ లయన్ లేడీస్ క్లబ్ అధ్యక్షురాలుగా శ్రీమతి పి. దివ్యమంగళ ప్రసాద్. బెజవాడ రోటరీ క్లబ్ అధ్యక్షుడుగా శ్రీ వి ఎస్ ఎస్ కె. పాయిదమ్. బెజవాడ లయన్స్ క్లబ్ అధ్యక్షురాలుగా శ్రీమతి వి. శ్యామల సుందరరావు అక్కడి మంగళవారం జరిగిన ఉత్సవంలో పదవీ బాధ్యతలు చేపట్టారు.

14 ఏళ్ళ తరువాత మాస్కోకు పాక్ విమానం

ఇస్లామాబాద్, జులై 15 : 14 సంవత్సరాల అనంతరం పాకిస్థాన్ ఇంటర్నేషనల్ ఎయిర్ లైన్స్ విమానాలు మళ్ళీ మాస్కోకు సర్వీసులను పునః ప్రారంభించాయి.

అది వారాలలో ఇస్లామాబాద్ నుండి మాస్కోకు విమానాలు విడిపోయాయి ఎయిర్ లైన్స్ ప్రతినిధి ఒకరు చెప్పారు.

మొగళ్ళూరు సర్పంచ్ ఎన్నిక జరపాలి

కరీంగిరి, జులై 15 : వెలిగండ్ల మండలం పరిధిలోగల మొగళ్ళూరు గ్రామ సర్పంచ్ రద్దయిపోయి 16 నెలలు పూర్తి అయింది. నేటికీ ఆ గ్రామ సర్పంచ్ ఎన్నికలు జరగనందున గ్రామ స్థాయిలో జరగవలసిన అనేక అభివృద్ధి కార్యక్రమాలు కుంటుపడినవి. కావున వెంటనే సర్పంచ్ ఎన్నికలు జరపవలసిందిగా ఆ గ్రామప్రజలు కోరుతున్నారు

మండల కార్యాలయాలకు ఫోన్ సౌకర్యానికి విజ్ఞప్తి

మండల పరిషాలన బాగా ఏర్పాటైన మండల కార్యాలయాలకు "టెలిఫోన్" మొదలగు కమ్యూనికేషన్ సౌకర్యం కల్పించాలని ప్రకాశం జిల్లా ఇందిరా కాంగ్రెస్ నాయకులు శ్రీ వద్దిబోయిన ప్రభాకరరావు కోరుతున్నారు. (వి)

కోన భూముల పట్టాదారులకు హైకోర్టు ఉత్తర్వులు

బందరు, జులై 15 : బందరు రెవిన్యూ మండలంలోని కోన గ్రామంకు చెందిన 202 203 225 249 256 257. 425 నుండి 428 528. 531. 542. 547. 552 556. 557. 558 609. 651 నుండి 659 661. 704 నుండి 750 నెంబర్లు సర్వే భూములకు బి పట్టాలు పొందిన వారికి ఆ భూములనుండి యిప్పటి వరకు తొలగించబడి. తిరిగి ఉత్తర్వులు యిచ్చే వరకు తొలగించరాదని ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్. శ్రీ జయచంద్రార్హ ఉత్తర్వులు 12వ తేదీన జారీ చేసారు.

ఈ ఉత్తర్వు కాపీలు కృష్ణాజిల్లా కలెక్టరు బందరు రెవిన్యూ డివిజనాధికారికి పంపినట్లు ఆర్డరులో వుంది. పై ఉత్తర్వులో మూడు వారాల్లో దీనిపై నిర్ణయం స్వీకరించుకోమని కూడా పేర్కొనబడింది.

ఎం. వెంకటేశ్వరరావు మరో 81 మంది తరపున హైకోర్టులో అభివిజ్ఞప్తి దాఖలు చేసి వాదించారు.

ఎ.పి.ఎస్. నెక్షను 161 క్రింద రిట్ పిటిషను దాఖలుచేసి అందులో పేర్కొన్న అంశాల మీద జి.ఓ.ఎం.ఎస్ నెం 1142 రాజ 15(12) (3) తేది 18-6-84 క్రింద భూముల పిటిషనర్లకు న్యాయం చేకూర్చవలసిందిగా ప్రార్థించారు. (వి)

ఆంధ్రపత్రిక

శిపలెంక శంభుప్రసాద్
సంపాదకుడు 1938 - 1972.

గంటల పంచాంగం

శ్రీ క్రోధననామ సం. ఆషాఢ బ. చతుర్దశి : మంగళవారం

1985వ సం. జులై 16 : మంగళవారం బ. చతుర్దశి : తె. 5-39 మృగశిర : ఉ. 7-00 వర్జ్యం : ప 3.46 మొదలు 5-26 వరకు.

1985వ సం. జులై 17 : బుధవారం బ. అమావాస్య : తె. 5-26. అర్ధరా. 6.02 వర్జ్యం : రా 8-10 మొదలు 9-58 వరకు.

ఒరులేయవి యొనరించిన నరవర యప్రియము తన మనంబునకగు దా
వొరులకు నవి సేయకునికి పరాయణము పరమ ధర్మవిధులకెల్లన్
[మ॰ భారతము]

శ్రీ క్రోధననామ సం. ఆషాఢ బ. చతుర్దశి : మంగళవారం

దేశాన్ని వేధిస్తున్న కాందిశీకుల సమస్య

1947 లో మనదేశానికి స్వతంత్రం వచ్చిన క్షణం నుంచి మనల్ని పిరిచిపెట్టకుండా అనుక్షణం వెంటాడుతున్న సమస్య కాందిశీకుల సమస్య. మనకి స్వాతంత్ర్యోదయం అయి నప్పుడే దానితోపాటుగా ఈ సమస్య కూడా వచ్చింది. బ్రిటిష్‌వాడు మనదేశాన్ని విభజించి మరీ విడిచి వెళ్ళాడు. అందుచేత అప్పటికే అంతర్లీనంగా ఉన్న మత విద్వేషాలు పెద్దవి పెరిగిపోయాయి. ఫలితంగా పెద్దయెత్తున కట్లాలాలు చెలరేగాయి పాకిస్తాన్ నుంచి ఏడుగురు కట్టుబట్టలతో ప్రాణాలను గుప్పిటో పెట్టుకుని అస్తిపాస్తులను, మానప్రాణాలను బంధుమిత్రులను కోల్పోయి కొన కిటారితో మనదేశానికి తరలివచ్చి ఆశ్రయాన్ని అపేక్షించిన వారిని చేరదీయక తప్పని పరిస్థితిలో భారత ప్రభుత్వమూ, ప్రజలూ పడకతప్పలేదు అందుబాటు లోపలి మానవులమే! ఆ కారణాన అంతమంది కాందిశీకులకు ఆశ్రయం ఈయటం. వారందరికీ పునరావాస సౌకర్యాలు కలిగించటం. వారిలో ఆత్మస్థైర్యాన్ని, మనస్సంతోషాన్ని కలిగించటం...మొదలయినవి కడానికి మనకు శక్తికి మించిన పనే అయినప్పటికీ చేపట్టక తప్పలేదు.

ఇదంతా పూర్తయి కుదిరి ఏర్పాటునే స్థితి వచ్చిందో లేదో గోదుచుట్టుమీద రోకలి పోటులాగ మరొక వ్యాయాం కాందిశీకుల సమస్య వచ్చి పడింది

దీనికి ఇది మనకు సంబంధించిన సమస్య కాదు. పశ్చిమ పాకిస్తాన్ వారికి తూర్పు పాకిస్తాన్ వారికి కలుపరాదేదాలు ఏర్పాటుకు రావటం. పశ్చిమ పాకిస్తాన్ వారి దౌష్ట్యాలు తూర్పు పాకిస్తాన్ అవసరాలను యోగక్షేమాలను పశ్చిమ పాకిస్తాన్ ప్రభువులు విస్మరించటం...వంటివాటి కల్లా తూర్పు పాకిస్తాన్ ప్రజలలో తీవ్రమైన అసంతృప్తి చెలరేగింది. పశ్చిమ పాకిస్తాన్‌వారు ఈ అసంతృప్తికి కారణాలను అన్వేషించి వివారబోధాయాలను చేపట్టకుండా అణచివేత తర్యలు పెద్ద ఎత్తున సామూహికంగా కిరాతక కార్యక్రమం వంటివి చేపట్టటం అంతర్యుద్ధానికి దారితీసింది. ఇంతవరకు ఇది యావత్తూ పాకిస్తాన్ అంతరంగిక సమస్యే! అయితే తూర్పు పాకిస్తాన్‌లోని ప్రజలకు జీవనం దుర్భరమై ఏ క్షణాన ఏమి జరుగుతుందో తెలియని భీతావహ వాతావరణంలో లాగోకంగా పొరుగున వున్న హితంగా ఉన్న మనదేశంలోకి పారిపోయి వచ్చి తలదాచుకోవటం ప్రారంభించారు. మానవతా దృష్టి

మధిర భానుమూర్తి

పరోధించనీయరపోగా వారికి కనిసావసరాలను సమకూర్చవలసిన భారం మన ప్రమేయం లేకుండానే భారతదేశం మీదపడింది.

తూర్పు పాకిస్తాన్ నుంచి వచ్చున్నవారి సంఖ్య అపరిమితంగా పెరుగుతూ రావటంలో ఇది భారత దేశానికొక సమస్యగా తయారయింది తాడేటి నడక నడుస్తున్న అనేక ముఖలయిన అభివృద్ధి కార్యక్రమాలకు దేశవ్యాప్తంగా అంతరాయం కలిగింది. అర్థాంతరంగా వాటిలో కొన్ని నిలిచి పోనలసి వచ్చింది ఇట్లాగ మన అభివృద్ధి కార్యక్రమాలకు అవి మళ్ళించిన వనరులు కూడా చాలకపోయేసరికి క్రొత్తగా వనరులను సేకరించవలసిన అవసరం దాని ఎక్కువగా ఏర్పడింది నిన్నటి రోజుమీద పోస్టేజిమీద కూడా దీనికోసం ప్రత్యేకంగా దుడుము విధించి వసూలు చేయటం మూలాన అంతవరకూ ప్రజలపై విస్మరించటం...వంటివాటి కల్లా తూర్పు పాకిస్తాన్ ప్రజలలో తీవ్రమైన అసంతృప్తి చెలరేగింది. పశ్చిమ పాకిస్తాన్‌వారు ఈ అసంతృప్తికి కారణాలను అన్వేషించి వివారబోధాయాలను చేపట్టకుండా అణచివేత తర్యలు పెద్ద ఎత్తున సామూహికంగా కిరాతక కార్యక్రమం వంటివి చేపట్టటం అంతర్యుద్ధానికి దారితీసింది. ఇంతవరకు ఇది యావత్తూ పాకిస్తాన్ అంతరంగిక సమస్యే! అయితే తూర్పు పాకిస్తాన్‌లోని ప్రజలకు జీవనం దుర్భరమై ఏ క్షణాన ఏమి జరుగుతుందో తెలియని భీతావహ వాతావరణంలో లాగోకంగా పొరుగున వున్న హితంగా ఉన్న మనదేశంలోకి పారిపోయి వచ్చి తలదాచుకోవటం ప్రారంభించారు. మానవతా దృష్టి వరోధంగా మెడ్తున్న భారంకాగ సామాన్యునిమీద ఇది ప్రత్యక్షమైన భారంగా రూపొందింది.

కదిలిన కొంతకాలంగా తరిగి శ్రీలంకలో స్థానికులకు, అక్కడి తమిళులకు అభిప్రాయ భేదాలు రావటం, పరిణామంగా అక్కడ తీవ్రతరమైన సమస్య కావటం, అక్కడినుంచి తరలివస్తున్న వారికి ఆశ్రయం ఈయక తప్పని పరిస్థితి ఏర్పడటం...మరం భారతదేశానికి తప్పలేదు.

మనిషున్న అంతరంగిక సమస్యలు చాలవన్నట్లు ఎప్పటి కప్పుడు ఇలాగ ఇరుగు పొరుగు దేశాల నుంచి కాందిశీకులు వచ్చి పడుతూ ఉంటే ఇప్పుడిప్పుడే అభివృద్ధి చెందుతున్న మనదేశం తట్టుకోలేక పోతోంది. భారతదేశానికి రాజ్య విస్తరణ కాంక్షలేక పోయినప్పటికి మన పొరుగుదేశాలలో కొన్నింటికి ఈ యుద్ధ ప్రవృత్తి కారణంగా ఎల్లవేళలా ఆక్రమణోన్ముఖంగా ఉండిన తప్పటంలేదు. అంటే మనం రక్షణ వ్యయాన్ని పెంచుకోవలసివస్తోంది ఇటీవల అమెరికావారి "పెంగ్విన్"లో ఒక ప్రశ్నకు మన ప్రధాని శ్రీ రాజీవ్‌గాంధి జవాబు చెప్పినట్లుగా "అసలే అంతంత మాత్రంగా ఉన్న మనదేశపు అర్థిక వనరులను అభివృద్ధి కార్యక్రమాలను విస్మరించి రక్షణ వ్యయానికి మళ్ళించటం అంతర్జాతీయమా?" అన్న ప్రశ్న ఉదయించక తప్పదు. మనకు శాంతి కాముకుల మయినంత మాత్రాన యుద్ధ సన్నద్ధత అనవసరం కావటంలేదు. మనం అలీసి విధానానికి కట్టుబడి ఉన్నా ఒకరు పొరుగువారి యుద్ధోన్మాదం. అనానుష దర్యలు పాశవిక ప్రవృత్తుల ప్రదర్శనం ప్రత్యక్షంగా కాకపోయినా పరోక్షంగా నయినా మనకి ఎదుర్కోక తప్పటంలేదు. ఆ మేరకు వ్యయం ప్రయోగాలను లోనుకావ తప్పటం లేదు ఇదంతా మనకు మాయలేని భారమే! అధ్యాతన భావిలోపయినా ఇటువంటి సమస్యలు మనకు ఎదురుకాకుండా ఉండగలవని ఆశించారు.

ఆరోగ్యానికి ఓ చిట్కా!

ఒకరోజు ఉదయం నేను ప్రెస్ చేసుకుంటూ వుంటే మా అవిడ వచ్చి "ఏమిటి రోజు రోజుకు లావెక్కుతున్నావు. ఆ దానకడుపూ మీరూ, తొమ్మిదినెలల గర్భిణి స్త్రీలా" అంది. వెంటనే వెళ్ళి నన్నబద్దాంచేసి ఏమి చేయాలో తెలిపే పుస్తకాలకోసం వీడువా వెతకసాగింది.

ఒకరోజు ఉదయం అయిదు గంటలకు మెలకువ వచ్చి చూసేసరికి మంచంమీద టీషర్ట్, ఒక నిక్కర్ (తిల్లాడి) మంచంప్రక్కన కాన్వాస్ తోళ్ళు సాక్సు-బాటిప్రక్కన నేలజగ్గన వేలు పెట్టుకుని మా అవిడ కట్టం అంది నేనేదో హోమ్‌వర్కు చేసే పని చేయలేదు ఏది ముందు తరువాత కొత్తవేసంలో రోడ్డుమీదకు దారితీశాను రోడ్డుమీద కొద్దిదూరం నడిచాను: కొద్ది దూరం నెమ్మదిగా పరుగు (1) తీశాను. మెల్లిగా బెట్టుజగ్గనుడు వెళ్ళేసరికి అయినా వచ్చేసింది వళ్ళంతా చెమటలు! అప్పటికే మెల్లిగా బస్సు నెంబర్‌లో ఇది. కాఫీ దుకాణం తెరిచాడు దుకాణం ముందు బెంచీమీద రెండు మనుషులు కూర్చుని కబుర్లు చెప్పుకుంటూ వేడివేడి ఇడ్లీలు సేవిస్తున్నారు నా కాళ్ళు పీకడంతో బాగా వున్న బెంచీమీద కూర్చున్నాను కొట్టువాడు వెంటనే వేడి వేడి ఇడ్లీలు ప్లేటు పెట్టి వెంటనే వెళ్ళిపోయాడు! నేను అదగకుండానే! సోరురింది. ప్లేటు బాగా అయింది. కాఫీకూడా త్రాగాను. నెమ్మదిగా ఓ గంట తడువారి తిరుగు ముఖం పట్టాను నెంబర్‌లో గడిచాయి ఈ నెంబర్లలో కొట్టువాడు మంచి ఫ్రెండ్ అయ్యాడు కబుర్లలో కాలం యిట్టే గడిచిపోతోంది ఒకరోజు మాఅవిడకు అనుమానం వచ్చింది, నా వెంట మా అబ్బాయిని వంపింది. నేను జమ్మిబెట్టు దగ్గర ఆగకుండా పరుగు పెట్టడం పెసరే మావాడు రావడం కొట్టువాడు చూసే కాదు. తొలిగా ముంగు పెట్టాడు ఎంత కష్టం వచ్చిందంటూ బ్రెడ్ బ్రెడ్ పాపు దారా వెళ్ళారక నాకు కష్టతరిగాయి. కోలుకున్నాను. మావాడికి బంగారుపుట్టి రిజిస్టరిచి ఇంటికి తీసుకువచ్చాడు.

మా అవిడ మనస్పేంకరగలేదండి! కరగకపోగా "మీడ ప్రతిరోజూ రన్నింగ్ చేసినందుకు రెండు రూపాయలు యిస్తాను. ఆ రెండు రూపాయలు కూడా మీకు యివ్వను నెలాఖరుదు అడ్వాయి పాకెట్ మనీగా వాడికే యిస్తాను" అని ఒకటీసు యిచ్చింది

ఇక లాభంలేదు అనుకుని మరుసటి రోజు రూటు మార్చి స్టేడియంలోకి వెళ్ళాను. చెట్ల నీడలో బెంచీలు. ప్రక్కనే పొగ్గుల గ్లాసులు పెట్టుకుని ఓ కుర్రాడు కన్పించాడు! థాంక్‌గాడ్!

— ఆర్వి

సూర్యుణ్ణి మూరుడుతో మూస్తారా ?

ఆర్యా ఆంధ్రపత్రిక ది. 9-7-85లో శ్రీ టి సుందరరావు తీవరపరం లేఖ "కాసనాలు మతాన్ని రక్షిస్తాయా ?" చూసి యీ లేఖ్రాయవలసి వస్తోంది. హిందూ మతానికి ఎన్నో ఒడిదుడుకులను ఎట్టుకొని అటుపోటులను ఎదుర్కొనవలసి వేలాది సంవత్సరాలుగా మనగలిగినదనేది వాస్తవిక సత్యం.

పరదేశాలనుంచి దిగుమతి అవుతున్న ధనపు సంచులతోనూ దిగుమతులతోనూ మనకు రాజ్యాంగం పసారిచ్చిన మత స్వేచ్ఛను అపహాస్యం చేస్తున్న అకరాయిలను అదుపు చేయటానికి మాత్రం శాసనం అవసరమే చరిత్రలో మునల్మానులు బలవంతంగానూ క్రైస్తవులు వ్యామోహాలతోనూ మతమార్పిడులు జరిపారు. అదేయి నాకి స్వాతంత్ర్యభారతంలో కొనసాగుతూవున్నదనటం సూర్యుడు తూర్పున ఉదయిస్తాడనటమంత సత్య ఇంతదేవుళ్ళ మీదవిశ్వాసంతో నేహిందువులుసమతంమార్చుకొంటున్నారనీ. వ్యామోహాలకు వశమై దానవి అనటం వాస్తవాలను అడమాడు చేయటమే అగ్రగణుంలు పరాంతీకరణ వ్యామోహాలవల్ల కాదనటం పునాదిలేని మాట వారిలోనూ కడుపేదలూ, వ్యామోహితులూ ఉంటారు

హిందువులలో చాలా కులాలూ. చాలా మంది దేవుళ్ళు వున్నారని అడేసేంచే వాడు క్రైస్తవులోని పిథేదాలను ఎందుకు విస్మరిస్తున్నాడు రోమను కాథలిక్కులూ, ప్రెస్బిటేరియన్లూ, ఆంగ్లికన్లూ, బాప్టిస్టులూ పెంతకోస్టులూ సాల్వేషను ఆర్మీలూ. చర్చ్ ఆఫ్ సౌత్ ఇండియాలూ వగైరాలు ఏమిటి? ఇవిగాక బ్రాహ్మణ క్రైస్తవులూ, రెడ్డి క్రైస్తవులూ. కమ్మ క్రైస్తవులూ. అది ఆంధ్ర క్రైస్తవులూ. తమ పూర్వీకన్న జానపదము ఇప్పటికీ ఎందుకు చదివలేదు స్వామిదాసు కిర్నలూ దేవదాసులూ. దాసన్ దాదరిలూ తోసఫ్ రెడ్డిలూ వగైరాలు ఏమిటి? ఇట్టివాడు కులవ్యవస్థను విమర్శించటం గురిపించగలిగిన సామెత దాదా అంటేగాక తండ్రి, కుమారుడూ

లేఖలు

పరిశుద్ధాత్మ అనే ప్రమూర్తి సిద్ధాంతాన్ని ప్రతిపాదించుకొన్నవారూ మేరీమాతను ఆరాధిస్తున్నవారూ వేర్వేరు నమ్మకాలవాడు కారా ?

సాంఘిక స్థాయికోసం ఒక ప్రత్యేక మతం మార్చుకొని తాము దళిత వర్గాలు కానకూడదే పేద సౌకర్యాలకోసం దళితులలో చేరితే అది అవకాశం కానీ వేరు కాదు ఇట్టివాడు దళిత వర్గాలకు ప్రభుత్వపులనక తప్పడు అధ్యాత్మిక సిద్ధాంతాలలోగాని లింగదిస్వేచ్ఛణలలోగాని హిందూ సిద్ధాంతాలు పరమోత్కృష్టమైనవని విశ్వసించిన అంగీకరించిన సత్యం అందుకే శ్రీ వివేకానందస్వామి ఉపన్యాసాలిచ్చిన అమెరికనులు భారతదేశానికి క్రైస్తవ మిషనరీలను పంపడం మూర్ఖత్వం క్రొత్తగా చూపడం వంటిదన్నాడు

అందువల్ల ఈ లేఖరువివంటి వాడు మూర్ఖత్వపు ఇకముందైనా మానేస్తారని ఆశిస్తున్నాను.

అడివి వెంకట గంగాధరశర్మ శ్రీ ఎన్ టి.వి, రామారావుగారి ఇల్లు జాడంటివారి వీధి, సత్యనారాయణపురం విజయవాడ-11.

ఆడోని రోడ్లు

ఆర్యా! నెలరోజులక్రితం మా ఆదోని పట్టణంలోని అంబాభవాని పేట- ప్రధాన వీధులలో (3) సిమెంటురోడ్లు వేయించారు ముచ్చటపడ్డాడివాడు! మరుగా రెండువీధులలో ఎందుకో ఇసుకరోడ్లు వేయించారు!

ఇకనుంచే వర్షాకాలవాడు (రవాణి పేట) కౌన్సిలర్‌గా ఎన్నికయినప్పుడుండి ఈ పేట అభివృద్ధికోసం ఎక్కువ కృషిచేస్తున్నటువంటి మంచివుపేషి- అర్. రామన్నను ఇప్పటి ప్రకాశీకరం మెచ్చుకోకుండా ఉండలేకపోతున్నారు! ఇలాంటి ప్రజాసేవకుడు ఉరికొక్కడుంటే దాంతికూడా ప్రజలను కొంటున్నారంటే- నమ్మండి!!

—సపాని దేవరాజ్

—కొంగే సత్యనారాయణ వి కాం. 4/126 రవాణిపేట అదోని-1

సారా పాటలలో పెరుగుతున్న నిరుద్యోగులు

ఆర్యా ప్రస్తుతము రాష్ట్రవ్యాప్తంగా నున్న సారా డిపోలలో వేల సంఖ్యలో ఉద్యోగులు తమ జీవనోపాధికి కొనసాగించుచున్నారు ప్రభుత్వము ప్రవేశపెడుతున్న గ్రామాలవారీ సారా పేరం వలన కొన్ని వేలమంది ఉద్యోగులయ్యే అవకాశం ఉంది. వీరిలో గ్రాడ్యుయేట్లు, పోస్టు గ్రాడ్యుయేట్లు కూడా ఉన్నారంటే ఆశ్చర్యపోనవసరములేదు.

చాలా మంది వయసు మీరిపోయి, ప్రభుత్వోద్యోగాలకు పనికిరాక చదివిన చదువులకు ఉపాధి దొరకక సారా పోలలో చేరినవారే ఈ గ్రామ సారా పేరం వలన రాష్ట్ర ప్రభుత్వపు విడిద్యోగుల సంఖ్య పెరుగుతుంది కాదు

ఈ నూతన విధానం వలన గ్రామానికి సారా అమ్మకంలో దరవలు లేదా ఉండటం వలన పెట్టుబడిదారులు అనేక ఇబ్బందులను ఎదుర్కొనవలసి ఉంటుంది. బాటుసారా దొంగబట్టీల పోలు కూడా అధికమయ్యే అవకాశం చాలా ఉన్నది.

ప్రియతమ ముఖ్యమంత్రి ముద్దుపాలి టీలు. కార్పొరేషన్‌లుమాత్రం గ్రూపులవారీ ఇవ్వడానికి ఒప్పుకుంటినట్లు దిన పత్రికల ఉవాచ దీనివలన తక్కువ పెట్టుబడి దారులు పోటీపడుతుంటే విరమించుకునే అవకాశమున్నది

ఇన్ని సమస్యలమధ్య సారా వ్యాపారము లేక ఉద్యోగులకు ఉద్యోగభద్రత లేకుండా పోయినది. రాష్ట్రంలో మొత్తం కొన్నివేల సంఖ్యలో ఉన్న వీరిని ప్రభుత్వము రాష్ట్ర ఉద్యోగులుగా గుర్తించి అన్న సమపాయాలు కలుగజేస్తూ, నూతన సారా విధానంలో వారికి అన్యాయం జరుగకుండా చూడవలెనని సారా ఉద్యోగులందరి తరపున విన్నపము.

-కంచనపల్లి కుటుంబరావు దొరగారి తోట. రాజోలు-533 242

అగ్నిప్రమాదాలు

ఆర్యా గుంటూరుజిల్లాలోని గుంటూరు తాలుకా, దుగ్గిరాల మండలి లో వున్న మాగ్రామం "కంతంరాజు కొత్తపాడు", నందు అగ్నిమాపక కేంద్రంలేదు. ఒక వేళ ఈ మాడుమూల గ్రామంలో అగ్ని ప్రమాదం జరిగితే "తెనాలి" నుండి ఫైర్ ఇంజన్‌లు రావాల్సిందే ! రాత్రిలోగా పెద్ద ఎత్తున నష్టంసంభవించే అవకాశం వుంది ఉదాహరణకు నేది 6 7-85 (శనివారం) రాత్రి 12 గంటలకు దీపనపట్టణపు ఒక స్థానిక హోటల్ మరియు మూడు గృహములు ధ్వంసమైనవి పెద్దగా గాలి లేకపోవడంవల్ల గ్రామస్థులంతా దాదాపు రెండున్నర గంటలపాటు శ్రమించి మంటలను అర్పగలిగారు నష్టం దాదాపు 30 వేలరూపాయలు వుండవచ్చునని తెలుసింది ఇదివరకు 27-4-85 (శనివారం)నాడు ఒకగర్భిణామణికి విస్ఫులుతూని పెద్దఎత్తున నష్టం సంభవించింది ఈ విషయాన్ని మాగ్రామ యువకసంఘం అధికారి అధికారికి తెలియజేసి యున్నారు

అదేగనుక మా దుగ్గిరాల మండలంలోనే అగ్నిమాపక యంత్రం వున్నట్లయితే ఇంతనష్టం సంభవించి వుండేదికాదు దయచేసి ఇప్పటికైనా దుగ్గిరాల మండలంలోని "కంతంరాజుకొత్తపాడు" నందు ఒక అగ్నిమాపక కేంద్రం ఏర్పాటు చేయవలసింది.

శ్రీ, అనంతశర్మ. దేవాలయం. కంతంరాజుకొత్తపాడు 522330

వర్షంలో మంటలు

గతులా మెరుపుల్లో వర్షం
బాంబుల్లా ఉరుముల్లో వర్షం
గూటోసి పిచ్చుకలు
గజగజలాడుతున్నాయి!
నోట్లోని పళ్ళు
టక టక లాడుతున్నాయి
అయినా ఏమీ కనిపించడం లేదు
కానీ - వినిపిస్తున్నాయ్
- గుండెల మంటల చిటపటలు!
అంత చల్లని వర్షంలోనూ
ఆ పిడుపులో ఆకలి మంటలు !!

- యన్నంరెడ్డి వెంకటరెడ్డి





[గత సంచిక తరువాత]

23 "ఓహో! ఇజుస్... ఈ దోస్తుకెన్నాళ్ళకి యోగం పట్టింది!" అందామె నవ్వుతూ.

"ఇంతవరకూ దీనిమీద నేనూ జయా మాత్రమే అడేవాళ్ళం దీన్ని కొన్నాళ్ళ. ఈవాటికి నలుగురం అవుతున్నాం. ఈ దోస్తు జయే కొనిపించింది నేనిక్కడకి వొచ్చి నప్పుడు యిద్దరమూ అడుకోవచ్చునని. మరి. పార్టీదు ఎలా ?"

"నిశ్చయంగా మీరిద్దరూ మంచి ప్లేయర్సయి ఉంటారు. కనుక మీరొక్కొక్కరూ మాలో ఒక్కొక్కర్ని ఎంచుకొండి. మా యిద్దరికీ అంత దాగా రాదు."

"మొన్న బాడుమా వేద్దాం మొన్న జయది బాడుమ నాది..." అంటూ జేబులోంచి నాణెం తీసి ఎగరేశాడు. బొమ్మ పడింది.

"రాంపారి బొమ్మ అనంత్‌ది బాడుమ అశోక్‌కి" అంటూ మళ్ళీ ఎగరేశాడు. మళ్ళీ బొమ్మే పడింది.

"సో... అనంత్, జయదు ఒక పార్టీ అన్నమాట!" అంటూ పేపర్ చూపాడు.

అశోక్ మనసు చివుక్కుమంది. తనూ జయా ఒక పార్టీ బలే ఎంత బాగుండేది! పరే... అది కోసమే కదా యీ పార్టీ.

అనంత్‌కి అలాగే అనిపించింది, ప్రకాశరావ్‌కీను.

ఆట చాలా ఉత్సాహంగా సాగింది. అశోక్‌కి తప్ప. మూడున్నరయినా గేమ్ కాలేదు. ఇద్దరినీ ఇరవై ఐదేసి - మార్చుకోలే. అవతల ఎండ లగ్గదిడింది. బోర్డ్‌తీసి ముక్కలు కడుక్కున్నారు. టిఫిన్ కాఫీ తీసుకుని బయటకు వెళ్లడానికి తయారయ్యాడు. జయ కూడా వొస్తానంది

అశోక్ ఆనందానికి మేరలేదు.

లేత నీలం నైలెక్స్ షీర్... మ్యాచయ్యే బ్లౌస్... తలంటు పోసుకుని కొంచెం వరకూ ఆర్లి వొదిలేసిన జడ... జడలో కొంచెం పూలు... కళ్లకి రేకా మాత్రంగా కాటుక... చేసుకుంటా లేదా అన్నంతలోనే అందంగా... ఎంత అందంగా ఉంది రేఖ! అమెను చూస్తూ తనని తాను మరచిపోయాడశోక్. అనంత్ అతన్ని చూసి మనసులో నవ్వుకున్నాడు. నలుగురూ నడవ సాగాడు వేసవి కావడం వల్ల పొలాలు బోసిగా ఉన్నాయ్ పంటలు లేక. కొబ్బరి తోటలదాటుతూ అన్నాడు అశోక్.

"కాసేపా ఉంటే బాగుండేది. మరచిపోయాం."

"ఔనమే" అంది జయ. "ఇక్కడ మంచి పోలూలు తియ్యొచ్చు".

కొంచెం దూరం నడిచాక కొండ వచ్చింది. చిన్న కొండ ... గుట్టలాటిది. దూరం నుంచే కోవెల కనపడుతూంది. ఎండ పడుతూ అది పెండి యిట్టలా ఉంది. పైకెక్కడం ప్రారంభించారు. జయకి కొంచెం చెమట పట్టి... ఎండలో మెడస్తూంది. మెట్లులేవు కానీ- రాళ్లని కొంచెం చెక్కి మెట్లలా చేశారు. అటూ ఇటూ మళ్లుతువ్వలు.

"కోవెలలో పూజారి ఉంటాడా! అడిగాడు అనంత్.

"దేముడున్న కోవెలలో పూజారి ఉండడూ ?" నవ్వింది జయ.

"మనని చూసి అతను చాలా ఆశిస్తాడు! కనుక పళ్లెంలో ఫలా రూపాయయినా వెయ్యాలి, మనకి దేముడిమీదున్న నమ్మకం సంగతి వాడిలేని, పాపం... పూజారి." సూచించాడు ప్రకాశరావ్

పాపుగుటలో కొండపైకి చేరుకున్నాడు.

"లేదు నిముషాలాగి లోపలకు వెళ్దాం." అంది జయ.

"అలాగే మీద అలసిపోయాడు." అన్నాడు అశోక్.

"లేదు కాపి..." నవ్వేసిందామె.

వాళ్ళు కొంచెం ఆగి కోవెలోకి వెళ్లారు. కోవెల పెద్దదేమీ కాదు. దేముడూ పూజారి ఉండే కటకటాల గది దాని ముందు భక్తులకి కొంచెం జాగా. పూజారి విళ్లని చూసి ఉత్సాహంగానూ ఆశగానూ పళ్లెమూ శఠగోపమూ పట్టుదు వచ్చాడు. పిల్లి వేసిన తూరిదిక్షిణలకు పొంగిపోయి తులసి తీర్థంతోపాటు కొబ్బరిముక్క కూడా యిచ్చి ఎక్కువగా ఆశీర్వదించాడు దేముడి రూపున

ఇవతలకు వొచ్చి- కోవెల వెనుకనున్న విశాలమయిన బండరాయిమీద కూర్చున్నారు నలుగురూ అశోక్ జయ కెదురుగా కూర్చున్నాడు.

"ఏం రాయి చాలా వదునుగా విశాలంగా ఉంది కదూ ?"

"ఇక్కడ నుంచి చుట్టూ చూడండి. తమాషా బన వీనరీ. కోటలు ... కాలవలు... పంటల సమయంలో మరీ బాగుంటుంది. అదుగో అక్కడ గీరలా కనపడుతూంది చూశారా... అదే మనం వచ్చిన రోడ్డు."

"ఎవరయినా పాట పాడితే బాగుండును-" సూచించాడు అశోక్.

"ఆ పని మీరే ఎందుకు చేయకూడదు ?" అంది జయ.

"మీద ఎరిగ్గా లేదని." నవ్వాడశోక్

"నాకసి పాటలు రావు. అనంత్ ఏమయినా పాడుతోవాలి."

"వొద్దులెండి .. సుఖంగా ఉందాం "

"అన్నట్లు పూజారి యిచ్చిన ప్రసాదారివిగో. కాసేపాం పాట కంటె సాపాటు బాగుంటుంది." అంటూ తీసింది జయ అందరికీ పంచింది. అశోక్ ప్రసాదం తీసుకుంటూంటే అమె పట్టు తగిలి అతనికి అదోలా బాధి నరాలలో.

"ప్రకాశరావ్‌గారూ ఇక మనం జయలు దేరితే మంచిదేమో... ఐదు ఎన్ని గంటలయింది ?"

"చీకటి ఎదేవరకూ ఉంది ఈ రాత్రి ఉండిపోకూడదూ రేపు కలసి వెళ్దాం ?"

"ఔను. గేమ్ కూడా చేయలేదుగదా" అంది జయ.

"సారీ... మేం వస్తాం" అన్నాడు అనంత్. అశోక్ తనలో అన్నందుకు కొంచెం కోపం వొచ్చింది జయలో మరి కొంత సమయం గడిపే మంచి అవకాశాన్ని వృధా చేశాడు అనంత్ అలా అనకపోతే ఎంత బాగుండేదనుకుంటూ

ముగ్గురూ కొండ దిగి దిగ్గోకి వచ్చారు ప్రకాశరావ్ తల్లిగారి వద్ద శలవు తీసుకుని జంక్షన్ చేరుకున్నారు జయ కూడా రావడం అశోక్‌కి చాలా అనందం కలిగించింది ఎంత సరదా పని అమ్మాయిలు ! ఎలా కలుపుగోలుతనం ! ఇంత మంచి అమ్మాయి తనకి దొరికితే బాగుండేదనుకున్నాడు. చేతనయితే చాలా అదృష్టవంతుడవుతాడు

బస్సు కదులుతుంటే బస్ బారదోసేసరికి "మీకెక్కువలనిన బస్సు కనిపించాలం లేదు-" అని మనం ఆంధ్రదారికి అనుకరించి కనిపించాడువని వచ్చేస్తుంది-" అంది నవ్వుతూ

"మీరు సాహిత్యాన్ని బాగా ఒదువుతారన్నమాట!" అడిగాడు అశోక్.

"ఈ రోజుల్లో తెలుగు సాహిత్యాన్ని సృష్టిస్తున్నవే పోలినన్నవే త్రిలి అని లోకమంతా కోడై కూస్తుంటే.. మైలురాయి పిట్టలు అరుస్తూంటే మీరు కొత్తగా పీలా పన్నారే! ఆశ్చర్యపోయినట్లు చూసిందామె

సృష్టించడం పోషించడం మాట ఏమో కాని హత్య చేస్తున్నారన్నది నిజం అనటోయి. మానేరాదనంత్ ఇర్వింగ్ వాలస్ ఆర్థర్ హెయిలీ హెరాల్డ్ రాబిన్స్, జాక్లిన్ సుసాన్ డ్రెస్లర్ జాలీ ఎంటి వారి రచనలు తెలుగులో ప్రస్తుతం వొస్తున్న నవలలమీద పడి ప్రాయం లేదు. కలం కలందనెడు వారు కలదో లేదో- వంటి ప్రేమ తప్ప మన రచయితలకి మరో సర్దుట్టు కనిపించదని అతని విమర్శ.

"మీద కథలు రాస్తారా ?" అడిగాడు అశోక్

"ఇంకా మొదలు పెట్టలేదు అనంత్ మౌనం దాల్చారేమిటి?"

"అప్రియమైన విషం చెప్పడం కంటె. విలయితే మౌనం దాల్చడమే మేలని" నవ్వారతను "నేటి తెలుగు నవలలు నిరిమాలు నాకంత నచించవు"

"బాగే మీద శ్రద్ధయంగా ప్రత్యేకమైన మనుషులే

అతను నవ్వేశాడు.

[యింకావుంది]

గ్రంథసమీక్ష

రావి శాస్త్రీయం

రావికొండ విశ్వనాథశాస్త్రి కూర్చు: చెలసాని ప్రసాద్, వెల: రు. 12-00లు (ప్రతులకు: 1) సృజన, వరంగల్-506001. 2) సి. యస్ ఆర్. ప్రసాద్: వి-108: శ్రీనివాస కాలనీ: గుంటూరు-522006.

సుమారుగా ఒక రెండు దశాబ్దాలనుంచీ రావిశాస్త్రిగారు రాసిన వ్యాసాలు, ముందు మాటలు, వెనుక మాటలు, చేసిన ప్రసంగాలు, ఇచ్చిన అభిప్రాయాలు ఈ సంకలనంలో చోటుచేసుకున్నై. కవిత్వంలో శ్రీశ్రీ లాగా నవలా రచనలో, కథా రచనలో రావిశాస్త్రిగారు పాఠకులలోకంలో తనదైన చెరగని ముద్రను వేసుకున్నారు. మహాకవులయినా, గొప్ప రచయితలయినా రకాలుగా ఉంటారు. కొంతమంది పంచామృతాన్ని వెనక్కు నడిచేవాళ్ళు. ఇది ఒక రకం. మరి కొంతమంది సంచామృతాన్ని ముందుకు నడిపించేవాళ్ళు. వీళ్ళు రెండో రకం. రావిశాస్త్రిగారు రెండోరకం రచయితల్లో మొదటి వరుసవారు.

తన రచనలపట్ల స్పష్టమైన అవగాహన ఉన్న రావిశాస్త్రిగారు యావత్ సమాజం యొక్క మంచి కోసమే రాశారు "రచయిత ప్రతివాడూ రాసు రాస్తున్నది ఏ మంచికో హానికలిగిస్తుందో, ఏ చెడ్డకు ఉపకారం చేస్తుందో అని ఆలోచించవలసిన అవసరం ఉందని నేను భావిస్తాను. మంచికి హాని చెడ్డకు సహాయం "చెయ్యకూడదని నేను భావిస్తాను." అని చే సెందుకు రాశాను అనే వ్యాసంలో తన రచనా దృక్పథాన్ని వివరించారు.

ఎందుకు రాశాను? అనే వ్యాసంలో శాస్త్రిగారు తనను ఇన్‌స్పైయన్సు చేసిన పరిస్థితులు, వ్యక్తులు, ఆంధ్రావలో తను రాసిన కథలు మొదలైన విషయాలను సవిస్తరంగా వివరించారు. రచయిత వివాన్ని వివిధోపంపటం, మంచి చెడులను విశ్లేషించటం, మంచిని ప్రచారం చెయ్యటం చెయ్యాలని, ఆ మంచికోసమే తన రచనలని శాస్త్రిగారు ఈ వ్యాసాల్లో వివరిస్తూ ఏది మంచో కూడా తేల్చిచెప్పారు.

ఈ దట్టాలు, న్యాయస్థానాలు, ప్రభుత్వ యంత్రాంగం మొత్తంగా ఉన్నవాడికే ముద్దుకు విస్తాయి, పేదవాడికి న్యాయం అందకుండేలేదని, పేదవాళ్ళు నిలువునా దోచేస్తున్నారని రచయితలు తమ రచనలద్వారా ఈ అన్యాయాలమీద తిరగబడాలని స్పష్టం చేశారు శాస్త్రిగారు.

సాహిత్య సరళాలు, సేనెలా రాసేనూ? సేనెందుకు రాసేను? ముందుమాట దృక్పథం అభిప్రాయాలు, విరసన, అత్యవసర పరిస్థితి, సాహిత్య ప్రయోజనం, ఉపన్యాసాలు, డాల్ఫిన్ డైరీ, విషాద గీతాలు అనే ప్రకరణాలలో విషయంఎదిగిన ఈ పుస్తకంలో రావిశాస్త్రిగారి ఆలోచనా విధానమంతా తేటతెల్లమవుతుంది. విరసం ఏర్పడిం తరువాత రావిశాస్త్రిగారు విరసం నియమ నిబంధనల చట్టంలో తన వ్యక్తిత్వం ఇమడక ఆయన రాజీనామా చేసి ఉండవచ్చు. (ఉపాధ్యక్ష పదవి) వి. ర. సం. ఏర్పడక పూర్వమే రావిశాస్త్రిగారు గొప్ప కథలు రాశారు గదా! ఏ రచయితైనా, కవిలైనా తన దృష్టి, సృష్టిగొప్పదికాకపోతే ఆ రచయితను, ఆ కవిని ఎంత గొప్ప సంస్థ తమకాన పేనుకొన్నా ప్రయోజనం శూన్యమవుతుంది. దృష్టిని రచయితల సంఘాలు, సృష్టిని రచయితల పాఠకులని ప్రసాదించలేవు. ఇదంతా ఎందుకు రాస్తున్నానంటే — శ్రీశ్రీ, రా వి శాస్త్రి ప్రభృతులు వి.ర. సాహిత్యం మీ పుట్టిన బిడ్డ వి. ర. సం. కంటె ముందే ము. దుగూపు కలిగిన బిడ్డ అని చెప్పటానికి!

ఈ సమాధానికి ఇవ్వాళ కావలసింది సంస్కరణ వాదం కాదని, సంస్కరణ వాదం సమాజంలో జరిగే అన్యాయాలకు పరిష్కారంకాదని, అన్యాయాలకు గురి అవుతున్నవాడు తిరగబడితే తప్ప విజయైన న్యాయం ఎస్టాబ్లిష్ అవదని, అదే పట్లవాదమని శాస్త్రిగారు చెబుతున్నారు

అదున రాసిన ముందు మాటలు, చేసిన ప్రసంగాలు సమాజం, సాహిత్యం ఈ రెండుపై అదునకు గల అవగాహనకు కార్యాలు ప్రతిఫలం, కేవలవిలం మహా ఆలోచన విధానం అని రావిశాస్త్రిగారి ఈ పుస్తకాన్ని అర్థం పెట్టుకొని ఎంతైనా రాయ వచ్చు "లోకంలో బాలా అన్యాయాలు జరుగుతున్నై. బాలా అన్యాయాలు జరగనపుడే కారణం. ఈ కారణం ఇదితెలిసినవాళ్ళు తెలామందున్నారు. అన్యాయాలవల్ల లాభాలు పొందుతున్న వాళ్ళు అసలు కారణాలు చెప్పరు. అన్యాయాలకు భయపడ్డవాళ్ళు (అసలు కారణాలు తెలుసుకున్న వాళ్ళయినప్పటికీ) అసలు కారణాలు చెప్పరు ఈ అన్యాయం వల్ల దెబ్బతిన్నవాళ్ళకి అసలు కారణాలు సరిగ్గా తెలియవు తెలిసికొని అన్యాయాన్ని ఎదిరించబోతే లాభాలు పొందేవాళ్ళు వాళ్ళను అణచిపారెయ్యటానికే ప్రయత్నం చేస్తారు. అన్యాయాన్ని ఎదిరించేవాళ్ళు చిట్టచివరికి. అన్యాయాలవల్ల బాధపడేవాళ్ళు అవుతారు కాని మరోకడు అవరు" అంటారు శాస్త్రిగారు. అన్యాయానికి గురి అవుతున్న వాళ్ళు అన్యాయం మీద తిరగబడటమంటే రా.వి. శాస్త్రిగారి రచనలని వేరే చెప్పనవసరం లేదు

— టి.యల్. కాంతారావు

ఈశవాస్య ఉపనిషత్తు

శ్రీ రావినూతల రాధాకృష్ణయ్య, ప్రతులకు: ఆర్. శివకుమార్, పొట్టి శ్రీరాములు స్ట్రీట్, వెంకటగిరి, నెల్లూరు జిల్లా మూల్యము: రు. 10.

నూట ఎనిమిది ఉపనిషత్తులలో ప్రచారప్రసిద్ధములైనవి పది. వానిలో మొదటిది ఈశావాస్యం. ద్వితీయమానమేకాక అంతర జగత్తు కూడా ఈశ్వరుని ఆల్లికతో ఉందని యీ ఉపనిషత్తు చెప్తుంది. అజ్ఞానవిష్టకి ఉపనిషద్వాణి చేయూతఇస్తుంది. అవిద్యారూపమైన అవిపేక్ష జనకత్వం తొంగిచి ఎఱుకను కలిగించేది ఉపనిషత్తు

ఉపనిషద్వాణిపైన సామాన్యార్థం ఇప్పు గభీర్ధ గర్భితంగా ఉంటుంది. వీటికి పెద్దలు విశేషజ్ఞులు ఎలుకీకుల వ్యాఖ్యలు వ్రాశారు. పరమ గురువులు కావ్య కంఠ వాసిష్ఠ గణపతిముని యీ ఉపనిషత్తును వ్యాఖ్యానించారు. నేను దానినను సరించే తెలుగులోనూ."సత్పథి" ప్రకటించింది.

ఏవద్వ్యాఖ్యాత శ్రీ రాధాకృష్ణయ్య మూలం, టీకా భావం, వివరణము కలిపి బృహదాకృతిగా సంతరించడం ప్రశంసనీయం. తిలానందస్వామివి శంకర భాష్యాన్ని చూసి వానినట్టు చెప్పారీయన.

ఉద్ధారతలో తెలుసుకోవలసిన మంచి విషయం ఉంది. ఇత మూలానికి తెలుగు కూడా సముచితంగానే ఉంది.

పదునారవమంత్రంలో ఏకర్షే: అంటే ఆకాశవధమున ఏకైక ప్రయోజకుడా! అని అద్వితీయ ఋషి! అని వ్రాసిన అర్థం అంత సమంగా నాకు తోచలేదు.

సర్వమంత్రిద్రష్ట సూర్యుడొక్కడే కనుక "ఏకఋషి" శబ్దవాచ్యుడైనాడు- అని గణపతిముని అభిప్రాయం...

ఏమైనా ఆధ్యాత్మిక దృష్టిని కలిగించే పద్ధతిలో క్రిమంగా సంతరించిన యీ గ్రంథం ఉపనిషత్తుల మనసునూ వైదిక వాఙ్మయ విస్తృతనూ వ్యక్తం చేస్తూన్నది కనుక ఎల్లరూ ఆదరణీయం అని విమర్శకులు చెప్పవచ్చు

* * *

మృత్యురహస్యము

రచయిత: స్వామి శాంతానంద సరస్వతి, ప్రతులకు: 1. సరళా పబ్లికేషన్స్, బోనుగోడ్డు- తెనాలి. 2. అన్యమహిళా సమాజం. కూరిపాడి- గుంటూరుజిల్లా. వెల: రూ. 4.00

"స్వార్థం తత్పర్య వాసనమని పెద్దల మాట. అన్ని కష్టాలకూ అన్ని నష్టాలకూ మూలం స్వార్థం దుర్యోధనాదులు దృష్టాంతం. ఈ సూత్రాన్నే మృత్యు ప్రాయంగా శ్రీ సరస్వతీస్వామి యీ గ్రంథములో వివరించి దానినే మృత్యు రహస్యమూ నామకరణం చేశారు

"ఇది నాది" అనే మమకారం ఉండకూడదు. అనే జీవన పరమ రహస్యాన్ని శాస్త్రీయ గ్రంథాలన్నీ ప్రత్యక్షంగా చెప్పే ఉన్నాయి. దానిని ఉదాహరణ పూర్వకంగా యీ కృతిలో వివరించారు.

స్వార్థం ఉత్తమ-మధ్యమ-అధమ గుణులలో మూడువిధాలు. జీవాత్మ వివృత్తి మార్గములో ఇంద్రియ మనస్సులను నిగ్రహించి ఆత్మజ్ఞానముకొరకు ప్రయత్నించటయే ఉత్తమస్వార్థం. ప్రవృత్తి మార్గములో జీవాత్మ మనస్సుతోగాని లేక మనస్సుతోను ఇంద్రియములతోను గాని బహిక అభ్యుదయమునకు మమకారము లేకుండ కర్మలాచరించుట మధ్యమ స్వార్థం-ఇందులు లిన్నముగా పూర్తి మమకారముకలిగి లేకపోయినా మనస్సుతోగాని లేక మనస్సు ఇంద్రియములతోగాని బాహ్య ప్రపంచ లోపమంటు ప్రయత్నించటయే అధమ (కనిష్ట) స్వార్థము...

జీవన మరణమూ దివారాత్రములు. జీవనరూపం పగలు మరణరూపం రాత్రి.

మానవుడు చిరిగిన వస్త్రంవిడిచి కొత్త వస్త్రం కట్టినట్టు జీవాత్మ కాలనిర్ధిష్టమైన శరీరాన్ని విడిచి యింకొక శరీరాన్ని చేరుతాడు. లగబద్ధిత ప్రమాణం

మృత్యువు దుఃఖకరంకాదు. సత్సంపన్న శాస్త్రదృష్టులు-వాటిలో జీవుని అనుసరణాలు-ఇలాగు వివిధరీతులను విచరించి మృత్యురహస్యమును సులువుగా గ్రాహ్యమయేట్టు స్వామిజీ రచించి ఉదాహరణలిచ్చారు. దీనివి విధానంగా అర్థం చేసుకుంటే దానంతే ఎవరూ భయపడరు ఎ "వాదులూ" దీనివినాదని బాధించలేరు.

మనుష్యుల వర్తమాన జన్మలో చేయు సత్కర్మలయొక్క, పూర్వపాపాలయొక్క సంచితమూ అకాలమృత్యువు సంభవిస్తుందని స్వామిజీ దీనిలో చెప్పారు.

కర్మఫలదాత శాశ్వతుడు అనివెప్పా పూర్వజన్మలో చేసిన కర్మఫలం యీ జన్మలో అనుభవిస్తారన్నది అక్షరాలా అని అన్నారు. ఇది అలోచించవలసి ఉంది.

* * *

అసంతరామాయణం.

అనువర్త: శ్రీ దేవరకొండ శేషగిరిరావు

ప్రతులకు: శ్రీ డి వి. సుబ్బారావు 8-14-ఎ. రెడ్‌క్రాస్ వీధి గాంధీనగరం-కాకినాడ-4

వ్యాసపూర్ణిమకు సాహితి వెన్నెల జల్లు

వ్యాస పూర్ణిమ సందర్భంగా గుంటూరు లక్ష్మీంద్రనగర్‌లోని హరిహర దివ్య క్షేత్ర ప్రాంగణంలో శోభాయమానంగా అలంకరించిన వేదికపై, రసజ్ఞులైన ప్రేక్షకుల సమక్షంలో శ్రీనాథ పీఠం విశ్వహించిన మూడు రోజుల సాహితి కార్యక్రమాలు వెన్నెలజల్లు కురిపించినట్లు వినిపించారు.

నన్నయభట్టు పాత్రను జీవం పోసి వినయ సౌజన్యశీలిగా భారత రచనాధ్యక్షుడు స్వీకరించి డా॥ ప్రసాదరాయకులపతి సాన్నిధ్యంలో వ్యవహరించారు. తారక సముదాయాన్ని చెక్కించడం, సర్వభాషా ముల సారము తెలియడం, బద్ధకపడు నిద్రయందలి భారత భారతీ సముద్రము తెలుగు దేశం ప్రభుత్వముకు ముందు 1982 వరకు చేనేత సహకార సంఘములు ఎల్లగ్రామీణ ప్రాంతాలకు విస్తరించి వికేంద్రీకృత పద్ధతిలో పేద చేనేత కార్మికులకు ఉపాధి కొరకు అందుబాటులో ఉండేవి. కాని తెలుగుదేశం ప్రభుత్వము అధికారములోకి వచ్చిన వెంటనే ఎల్లగ్రామీణ ప్రాంతాలకు విస్తరించి వికేంద్రీకృతమై యున్న ప్రాథమిక చేనేత సహకార సంఘములను కేంద్రీకృతంగాచేసి 2117 సంఘములుగా రాష్ట్రము మొత్తము మీద ఉన్న సంఘములను పునర్వ్యవస్థీకరణ అను పేరుతో 742 సంఘములుగా కుదించి వేశారు.

ఈ పునర్వ్యవస్థీకరణ వలన చేనేత కార్మికులు తీవ్రంగా నష్టపోయినారు. 8 కిలోమీటరు లోపు ఎల్లగ్రామములందు నివసించు పేద చేనేత కార్మికులకు ఉపాధికి అందుబాటులో యున్న చేనేత సంఘములను ఎల్లగ్రామములో ఉన్న సంఘములతో విలీనము చేసింది.

రెక్కలు అడిచేగాని దొక్కలు విండని పేద చేనేత కార్మికుడు ఉపాధి కొరకు 8 కిలోమీటరు దూరం వెళ్ళి రావలయునంటే ఏమాడు ఒక్క పూట కాలం వృధాగా పోతుంది.

ఇకపోతే కాయిలా పడి నష్టపోయిన సంఘములను పునర్వ్యవస్థీకరణ చేయకుండా ఆయా సంఘముల తాలూకు అప్పులను మాఫీ చేయకుండా, ఆ నష్టముల మొత్తములను అధునీకరణ అను పేరుతో పని చేయుచున్న సంఘములో విలీనము చేసినాడు, లాభములో పనిచేయుచూ సత్యులైన ఉపాధి కల్పించుకొనుచున్న సంఘములో నష్టపడిన సంఘములను విలీనము చేసి వాటి తాలూకు అప్పుల మొత్తములను విలీనము చేసుకొన్న సంఘమే భరించవలసి వచ్చినది, అప్పు ఇచ్చిన కో-ఆపరేటివ్ బ్యాంకు వాడు యిచ్చి అవకాశముగా చూసుకొని తగిన సిల్వాలు చూపించవలసినదిగా వత్తిడి చేసినందున ప్రధాన సంఘము సిల్వాలు చూపించలేక అప్పును అర్థరాత్రి తమ మెంబర్లకు పని కల్పించలేక దుస్థితి ఏర్పడింది.

కేంద్ర ప్రభుత్వ ఏకకం ప్రకారము ప్రాథమిక చేనేత సహకార సంఘములకు వస్త్రాలమ్మకములకొరకు ఏండుగు రోజులలో అమ్మకములు మీద ఇచ్చు 20 శాతము రిబేటును 2117 సంఘములను 742 సంఘములుగా అధునీకరణ చేసి యీ మొత్తం సంఘములకు దొందుకు అనగానే ఇవ్వలేదు. యింతలో 10 శాతము కేంద్ర ప్రభుత్వము, 10 శాతం రాష్ట్ర ప్రభుత్వం యివ్వవలసియున్నది. సంఘములన్నింటికి రిబేటు అమ్మకములకు అనుమతి ఇచ్చారు సంఘములు పెట్టారనే అనుమతి ఇవ్వటం మ్యాచ్ కాకపోతే లెరియదా

కేంద్ర ప్రభుత్వము ప్రతి సంవత్సరం యిచ్చు రిబేటు, 1983 నుండి 1985వరకు సంఘములకు అందియలేదు కేంద్ర ప్రభుత్వం వారు చేనేత సహకార సంఘములకు మంజూరు చేసిన రిబేటు డబ్బు నష్టం: ప్రాథమిక చేనేత సహకార సంఘములో ఉత్పత్తి అయిన వస్త్రాలను మార్కెట్‌లో విడుదల చేసుకొనుటకు మిల్లు వస్త్రాలు పోటీకి పనికొక ప్రత్యేక పయిపేట్ మార్జిన్ వీరకు పోటీకి అట్టి కొనలేక సిల్వాలు పీరుకు పోయి బ్యాంకువారు యిచ్చిన అప్పులు దాలక మెంబర్లకు ఉపాధి కల్పించ లేక సంఘ వాలకవర్గము సతమతమవుతున్న పరిస్థితులలో అపోహలు కూడా తగినంతగా ఇరిడు చేయక చేసిన వాటికి వెంటనే పైకము యివ్వక పరియొక ప్రత్యేక ద్యాంకుల వారికి వడ్డీలు చెల్లించలేక సంఘములు నష్టపోవుచున్న ఈ తరుణంలో ఎభుత్వ అధికారులను బిజినెస్ మేనేజరు రివలప్ మెంట్ ఆఫీసరు అను పేరుతో నియమించి వారి జీతభత్యములు మొత్తము సంఘములే భరించునట్లుగా చెయ్యటం "మూలిగే నక్క మీద తాటికాయ పడినట్లుగా" తయారయింది.

చేనేత కార్మికులకు "న్యాయం" చేకూర్చాలంటే వినాదాలు, వాగ్దానాలు కాక అచరణ రూపములో ఈ క్రింద్రిని అమలుఎరిస్తే కొంతమేరకు "న్యాయం" చేకూరుతుంది.

చేనేతరంగానికి వలయు ముడిసరుకులు, నూలు, జరీ పట్టు, రింగుడు, రసాయనములు దరలపై సబ్సిడీయిచ్చి చేనేత రంగానికి అందించాలి

రీలేటు, రోపటులు చేనేత రంగానికే కేటాయించేటట్లుగా కేంద్ర ప్రభుత్వానికి సిఫార్సు చేయాలి

వృద్ధ చేనేత కార్మికులకు వృద్ధాప్య పింఛన్ అమలు జరపాలి.

ప్యాక్టరీల్లోగాని, గనిలోగాని పనిచేయు కార్మికునివలె చేనేత సహకార రంగంలో పనిచేయు కార్మికునకుకనీసం ప్రావిడెంట్ సౌకర్యం లేకపోయినా కేంద్ర ప్రభుత్వ ఆదేశం మేరకు పేమింగ్స్‌స్కీము ఏర్పాటు జరగేటట్లు చూడాలి.

గాట్టిముల్లోని అన్ని ప్రాథమిక చేనేత సహకార సంఘములకు కేంద్ర ప్రభుత్వ పథకమైన పంగుగ లోపాలలో అమ్మకముల మీద యిచ్చు రిబేటు సంఘముల పునర్ వ్యవస్థీకరణ అనంతరము ఉన్న అన్ని సంఘములకు రిబేటు అమ్మకములకు సరిగా అనుమతి యివ్వాలి,

ఇల్లు లేని పేద చేనేత కార్మికులకు పనిచేసుకొనుటకు మగ్గము మగ్గము సామానులు అమర్చుకొని కుటుంబము అంతా పని చేసుకొనుటకు సరిపడే పక్కా యిల్లు కట్టించి యివ్వాలి.

కేంద్ర ప్రభుత్వ తొలి విధానాన్ని ఉల్లంఘించి అచ్చంగా అమలు జరపాలి.

సంఘములో ఉత్పత్తిఅయిన వస్త్రాలను ప్రతి నెల అడ్డాకో వాడు విధిగా జరీదు చెయ్యాలి జరీదు చేసిన మొదటికి నెల రోజులలో పైకం అందేటట్లు చూడాలి.

అసిస్టెంట్ పోలీస్ సూపరింటెండెంట్ శ్రీ కె. వి. రాముడు ప్రారంభించారు జిల్లాలో అపూర్వమైన సాంస్కృతిక సేవ చేస్తున్న శ్రీనారదీపం కృషిని ఆయన ప్రశంసించారు.

రెండోరోజు జరిగిన సభలో ప్రముఖ పండితుడు డా॥ ఎస్. గంగప్ప రచన "రీతి జజుం" కథల సంపుటిని జిల్లా కలెక్టర్ శ్రీ చెంగప్పకు అంకితం చేశారు. డా॥ జమ్ములమడక మాధవరాయశర్మ గ్రంథావిష్కరణ చేశారు. డా॥ అమరేంద్ర, డా॥ పాన్నేకంటి హనుమంతరావు కృతి విశేషాలు, కథలలోని సామర్థ్యాన్ని, సందేశాన్ని వివరించారు

నాగార్జున విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ డా॥ డి. దక్షిణామూర్తి ఈ సభకు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా డా॥ గంగప్ప "ధాన్యాసమలు" అను మరో గ్రంథాన్ని శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షులు డా॥ టి. ఎస్. రెడ్డికి పరోక్ష కృతి సమర్పణ చేశారు. డా॥ ప్రసాదరాయ కులపతి కృతి సమర్పణ స్వీకరించారు. స్రాపీ నులైన తూడులు, అధునాతనులైన విశ్వనాథ ప్రభృతులు కృతి సమర్పణలో చూపిన చమత్కారాలను విశదీకరించారు. జిల్లా జాయింట్ కలెక్టరు శ్రీ డి గోవిందరావు పండితులను సన్మానించారు.

చివరిరోజు జిల్లా రెవెన్యూ అధికారి శ్రీ జి. ఆర్. సుందరకృష్ణ అధ్యక్షతన జరిగిన కవితా గోష్ఠిలో శ్రీ సాంఖ్యశ్రీ, శ్రీ డి ఎస్. కిషోర్ శ్రీమతి ఎ. లేకావతి, శ్రీమతి డి. ఎల్. రవణి, శ్రీమతి కె. కారద, శ్రీమతి ఎం. విజయలక్ష్మి తమ రచనలను గానం చేశారు తెనాలి సంస్కృత కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ ఎం. శ్రీనివాసరావు వ్యాస వాఙ్మయాన్ని గురించి ప్రసంగించారు శ్రీ కె. శాంతారావు పండితులను సన్మానించారు. శ్రీ బాదపీఠం కార్యదర్శి శ్రీ పి ఎస్. దత్తప్రసాద్ మూడు రోజుల సభలను ఎంతో సౌమర్థ్యంతో నిర్వహించారు.

— చలసాని నరేంద్ర

చేనేత కార్మికుల కడగండ్లు



"కాష్మోరా" షూటింగ్ ముహూర్తంలో భానుప్రియ, ప్రసాదు, చక్రవర్తి, వి. ఎస్. ఆర్. స్వాము దర్శకుడు ఎన్ బి చక్రవర్తి, నిర్మాత సుధాకరరెడ్డి, క్రాంతికుమార్, రాజేంద్రప్రసాద్

"కాషోరా" షూటింగ్

సినిమా వార్తలు

ప్రఖ్యాత రచయిత యండమూరి వీరేంద్రనాథ్ మూడేళ్ళ క్రితం రాసిన ప్రాచీన పాత్రలను ప్రధానంగా ఓ కథను తీసిన చిత్రం "అంగీ" నవల దేని తెలిసెక్కడుంది, ఈ తుంగి నవలను చిత్రంగా తీస్తున్న సాహసి నిర్మాత ఎంగోరాను "బాదాయి-అన్నాడు" పర్మిషను యిచ్చి నిర్మాత సుధాకరరెడ్డి (ఇదివరకు మూవీస్)

"తుంగి" నవలను నిర్మాత సుధాకర రెడ్డి ఉపోద్ఘాతం మూవీస్ పతాకంపై "కాష్మోరా" పేరుతో తీస్తున్నారు యీ చిత్రం రామోజీ ఫిల్మ్‌సిటీలో 2.7-85న విజయదశమి రోజు ఎయిర్‌లో జరిపారు.

"భారత దృష్టకారాలా సుధ్వనెయ్యేట్లు వ్రాయాలి మువ్వలా నిరిమువ్వలా నిరిమువ్వలా పర్దిలమ్మో" పేటూరి వ్రాసిన పై పాటను వి.సుధాకర్ గానం చేశారు. భానుప్రియ కిర్మాణ శ్రీధర్, నూతన్ ప్రసాద్, బేబీశీల అప్పా యీ పాట చిత్రీకరిస్తారు

"జూలై 31 వరకూ యీ చిత్రం షూటింగ్‌కు నెల్లూరు పరిసర ప్రాంతాల్లో చిత్రీకరించి లగ్జరీ 15 నుంచి 25 వరకూ

జగన్

పాటలను ఊటీలో చిత్రీకరణ చేస్తాము అని అన్నారు నిర్మాత సుధాకరరెడ్డి

"కాష్మోరా" చిత్రంలో తులసి పాత్రను భానుప్రియ పోషిస్తున్న యీ చిత్రంలో రాజేంద్రప్రసాద్, రాజేంద్ర, ఎస్.పి. నూతన్, ఎస్.పి. శ్రీధర్, సుధాకర్, రాళ్ళపల్లి, ధూళిపాల, హేమసుందర్, తలపాలి రావు, రాజ్యలక్ష్మి జయచిత్ర, విద్యాసాగర్, లేళ్ళపల్లి యువ్వం.

"కాష్మోరా" జూలై 31 నుండి కోడంబాక్కంలోని ఓ అధునాతన థియేటర్ షూటింగ్ ప్రారంభమైంది. సంగీత దర్శకుడు చక్రవర్తి కొత్తగా "ఎంగేయో కేట్టిన్నా" పాట పాడి ఒక యువతిగా ప్రేక్షకుల్ని పరవశింపజేశారు. నిర్మాత సుధాకర్ రెడ్డి కెమెరా స్విచ్ నొక్కారు

యండమూరి వీరేంద్రనాథ్ కథకు స్క్రీన్‌ప్లే సంభాషణలు సమకూర్చగా సాయిమాధవ్ సంగీతం-చక్రవర్తి కెమెరా-పి ఎస్ ఆర్ స్వామి, కళ-బాస్కరరాజు కూర్పు-డి సంజీవి, పోరాటాలు-రాధాగోపాలరావు సహకారం సమకూర్చినవారు సుబ్బ సాంకేతిక నిపుణులుగా, స్క్రీన్ ప్లే-దిగ్దర్శకత్వం యస్ డి. చక్రవర్తి.

యుద్ధకాండ

యామిజాల పద్మనాభస్వామి

శ్రీ వాల్మీకి రామాయణం—

117 వ సర్గ

తతో హి దుర్మనా రామః ప్రత్యైక్షత్ పదతాం గిరః
దివ్యే ముహూర్తం దర్మాత్మా కాష్ఠభూతో మహాదనః 1

సీతాగ్ని ప్రవేశం చూసి సర్వలోక వాసర రాక్షసులు చేసిన హాహాకార ధ్వని విని రాముడు దుఃఖముచే కనులు చెమ్మగిల్లి మనసు మరిగి కొంతసేపు ఛాయస్తున్నట్టు కూర్చున్నాడు

తత్రో వైశ్రవణో రాజాయమత్యామిత్ర కర్మణః
సహస్రాక్షశ్చ దేవేశో వరుణశ్చ విరంపః 2

మహర్షి వయస్య శ్రీమాన్ మహాదేవో వృషధ్వజః
కర్తా సర్వస్య లోకస్య బ్రహ్మా బ్రహ్మ విదాం వరః 3

ఏం సర్వే సమాగమ్య విమానైః సూర్య వర్చసైః
ఆగమ్య నగరం లంకాం అజగ్మురాశు రాఘవమ్ 4

అంతలో కుబేరుడు రుద్రుడు, శక్రుడు సంహారుడు, యముడు, వేయి కన్నుల దేవేంద్రుడు, వరుణుడు ప్రళ్ళ బల్లెం వరుడుడు వృషభధ్వజుడూ, అష్టయిశ్వర్యవంతుడు శంకరుడు, సర్వలోక కర్త బ్రహ్మ పేర్లలో అగ్రగణ్యుడు బ్రహ్మా— వీరందరూ సూర్యప్రభా సమానమైన విమానాలలో లంకకు వచ్చి అల్లనల్లన రాముణ్ణి సమీపించారు

తత స్సహస్రాక్షరణాన్ ప్రగృహ్య విపులాన్ శుభాన్
అక్షయాన్ త్రిదశ శ్రేష్ఠాః రామస్య ప్రాంజలి స్థితః 5

అలా రామణ్ణి సమీపించి కరుణాధారంగా మైన చేతులెత్తి ఆ దేవ ముఖ్యులు ధ్యానమగ్నులై రెండు చేతులూ మోగిన కూర్చున్న రాముణ్ణి సంబోధిస్తూ అన్నారు.

(సశేషం)

దినఫలం

16-7-1985 . మంగళవారం శక వం: . 1907 . ఆషాఢం . 25

★ మేషం : సుఖకాలంతుదున్నాయి. అధికారుల మూలాన మేలున్నది. మాతనాంశాలు గ్రహిస్తాడు అభిమానుల ఆదరణతవకాశం. దినాంతాన ఎన్నడో రావలసిన డబ్బు అందుతుంది.

★ వృషభం : మాటకు విలువ, మన్ననలభ్యం కాగలదు. ఒకానొక విషయంలో మీద అనుకొన్నదానికన్నా మేలు కనిపిస్తుంది, కొందరకు వాహన యోగం, ఆరోగ్యాభివృద్ధి.

★ మిథునం : మాతన మిత్ర సందడి. ఆశించిన మేలు చేకూరటం, వస్తుసేకరణకు అనుకూలం, కళాకారంగానుభవం గలవారికి మేలున్న దినం.

★ కర్కాటకం : మీ మాటకు విలువ పెరుగుతుంది. వ్యక్తులు అందరూ ఒక్కరీతిగా రసుకో వీలులేదు స్థితియందు కొంత మెరుగే. ఏవాదో రావలసిన పైకం ఈనాటికి అందగలదు.

★ సింహం : మిత్రుల వలన మేలు. రాజకీయంగా అనుకూలం, వృత్తి యందు కించిత్తు సెంపు. చేసిన ఉద్యోగ యత్నాలు ఫలింపగలవు.

★ కన్య : మీ మాటకు విలువ హెచ్చుతుంది. తగాదా రంటాలకు పోవటం భాధ్యంగాదు. చుట్టుప్రక్కలవారితో ఎంత జాగ్రత్తగా ఉంటే అంతా మీకే మంచిది.

★ తుల : సాటివారి పోటీని ఎదుర్కోవలసిన సమయం కళాకారంగానుభవం గలవారికి అనుకూలం, స్థితియందు కుంత సెంపు వైజ్ఞానికంగా మేలౌతుంది.

★ వృశ్చికం : ఆకస్మిక ధనాలకు లోటులేదు. ఆశయాలు ఫలించుటకు అవకాశం వృత్తి భాసించుటకు అవకాశం, సహిరీప్రియత్వం ఎక్కువగా కనిపిస్తుంది.

★ ధనుస్సు : రంగస్థల, చిత్రపరిశ్రమలవారికి ఉత్తమ వలదాయక దినం. ఏమయినా దినమంతా విశ్రాంతిలో మెలగటం అవసరం.

★ మకరం : ధన విషయంలో లోపంలేదు. రాజకీయ మిత్రులను కలవకూడదు. కాని ప్రయోజనం: మాతనాంశాలు గ్రహిస్తాడు.

★ కుంభం : ధనదాయమున్నది. వైజ్ఞానికంగా బాగుండే దినం. త్రయనిత్రయ రూపంగా లాభదాయక దినం. అయినా అధిక లాభాపేక్ష తగదు.

★ మీనం : ఉత్సాహం మూలంగా అనేక విషయాలు తెలిసికొంటారు. వృత్తియందు వికాసమున్నది. విద్యార్థులకు, రాశి వ్యాపారస్థులకు మేలైన దినం, గ్రహింపండి.

—విద్వాన్ కోట సత్యరంగయ్యశాస్త్రి

సమస్యల పరిష్కారానికి 'పోస్' ఉద్యోగుల విజ్ఞప్తి

మండపేట, జూలై 16 : టెలిఫోన్ విభాగ ఉద్యోగులు ప్రజలకు నిత్యావసర వస్తువుగా యోగదారులకు సంతృప్తి కరమైన సేవ మారిందని అన్నారు.

మండపేట, జూలై 16 : టెలిఫోన్ విభాగ యోగదారులకు సంతృప్తి కరమైన సేవలను అందించటంలో తమ ఎదుట అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నామని ఆ ఇబ్బందులను ప్రభుత్వానికి ఎప్పటికప్పుడు తెలియచేస్తున్నామని, సమస్యలను పరిష్కరించక పోవటంలో విసిగిపోయామని ఉద్యోగులకు ముఖ్యంగా ఆపరేటరు సిబ్బందికి సమస్యలు ఉన్నాయని ఆలిండియా టెలిఫోన్ ఎంప్లాయిస్ కాన్ఫెడరేషన్ రీజియన్ కార్యదర్శి శ్రీ పెరికి చక్రపాణి టెలిఫోన్‌లో జరిగిన రాష్ట్ర యూనియన్ సమావేశంలో అన్నారు.

సభకు అధ్యక్షత వహించిన ప్రాంత కార్యదర్శి శ్రీ జి యు. వాసుదేవ్ మాట్లాడుతూ కంప్యూటరైజ్డ్ టెలిఫోన్ ఎక్స్ఛేంజీల ఏర్పాటువలనకలిగే నిరుద్యోగిత్వాన్ని వ్యతిరేకిస్తున్నామే తప్ప అధునాతన వ్యతిరేకులమై కామని అన్నారు

ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్మన్ శ్రీ ఎస్.కె. వీరరాజు విద్యార్థి పరిషత్ రాష్ట్ర యువజన నాయకుడు ప్రధాన కార్యదర్శి శ్రీ వారిన సూర్యప్రకాశరావు లయన్స్ క్లబ్ అధ్యక్షుడు శ్రీ దోరా సుబ్రహ్మణ్యం, వాణిజ్యవేత్త శ్రీ కె సత్యనారాయణల్లా పాల్గొన్నారు

శ్రీ వారిన ప్రసంగిస్తూ "సిబ్బంది సాంకేతిక లోపాలతో పరిమితమైనదాటలకు పనిలేదని ప్రజలు కోడుకునేది సంతృప్తి కరమైన సేవమాత్రమేనని అన్నారు

శ్రీ బోరా సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ "సిబ్బంది కొరతతో టెలిఫోన్ పరిమితి దాటటం వలన పని చేయాలని కోరాడు ఒకప్పుడు టెలిఫోను విలాసవస్తువు అని ఇప్పుడు ప్రజలకు నిత్యావసర వస్తువుగా మారిందని అన్నారు.

శ్రీ కె సత్యనారాయణల్లా ప్రసంగిస్తూ "గుడూడు దుదుని

కాంగ్రెసు (ఎస్) స్వతంత్ర ప్రతిపత్తి : పవార్ ప్రకటన

నాగపూర్, జులై 15: కాంగ్రెసు(ఎస్) తన స్వతంత్ర ప్రతిపత్తిని నిలుపుకుంటుంది.

రెండురోజులపాటు ఇక్కడ జరిగిన తమ పార్టీ సమావేశం నేడు సైద్ధాంతికంగా తీర్మానించింది. పార్టీ అధ్యక్షుడు శ్రీ శరద్ పవార్ నేడు రాజకీయతీర్మానం ప్రకటనను పత్రికలకు విడుదలచేశారు. పంజాబ్ సమస్యను సంప్రతింపులద్వారా పరిష్కరించడానికి ఇదే తగినసమయమని శ్రీ పవార్ చెప్పారు.

ఎన్నికలు జరపడంలో ప్రభుత్వమే చొరవతీసుకోవాలని పంజాబ్‌లో రాష్ట్రపతి పాలన ముగిసిపోగానే ఎన్నికలుజరిగి సమస్య పరిష్కారంకావడం సముచితమని ఆయన విలేకరులతో మాట్లాడుతూ అన్నారు. జాతీయ సమస్యలపై ప్రతి పక్షాల సహకారాన్ని కోరడం తమ విధానమని అన్నారు.

దేశ సమైక్యత, ప్రాదేశిక సమగ్రతలను కాపాడడంలో అధికార పార్టీకి సహకరిస్తామన్నారు.

కాంగ్రెసు శత వార్షికోత్సవాలను జాతీయ ఉత్సవాలుగా జరుపడానికి నిర్ణయించాడని స్వాతంత్ర్య సమరంలో సంబంధం గల వారందరినీ ఆహ్వానించ దలచామని శ్రీ పవార్ తెలియజేశారు.

పార్టీ రాజకీయ విధాన ప్రకటనలో సాంఘిక ఆర్థిక సమస్యలపై ఉద్యమాలు నిర్వహించాలన్న అంశం కూడా వున్నది. ఈ సమావేశాలకు పార్టీకి చెందిన 214 మంది నాయకులు హాజరయ్యారు.

జాతీయ కాంగ్రెసు శత జయంత్యుత్సవాలను ఆగస్టు 9వ తేదీన కొచ్చిన్‌లో ప్రారంభిస్తామని పవార్ చెప్పారు.

బందరు యోగసభ నూతన కార్యవర్గం

బందరు, జులై 15: శ్రీ దేవిదయాళ్ మహరాజ్ (హరిద్వార్) చే స్థాపించబడిన ఆంధ్రప్రదేశ్ యోగ సభకి పట్టణ నూతన కార్యవర్గాన్ని శ్రీ స్వామి జి నియమించారు.

అధ్యక్షులు శ్రీ డా॥ డి. వి. రత్నం, ఉపాధ్యక్షులు డా. ఎం. సుబ్బారావు, డా॥ పి. డి. కె. మూర్తి, కార్యదర్శి శ్రీ అడవి శివరావు సం. కార్యదర్శి శ్రీ వి. వెంకటేశ్వర్లు. కోశాధికారి శ్రీ జి. ఎల్. ఎన్. అయ్యలు, సదస్యులు, పదిమంది కార్యవర్గ సభ్యులు.

ప్రతి ఆదివారం ఉదయం 6.30 నుండి దమ్మపి గిరిపేట అర్యవైశ్య కళ్యాణ మందిరంలో యోగ శిక్షణ, చికిత్సలు జరుగునని శ్రీ శివరావు తెలియజేశారు. (వి)

పంజాబ్ సమస్యకు సత్వర పరిష్కారం: చవాన్ హామీ

న్యూఢిల్లీ, జులై 15: పంజాబ్ సమస్య పరిష్కారానికి కేంద్ర ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకుంటున్నదని దేశీయాంగమంత్రి శ్రీ ఎస్. బి. చవాన్ తెలియజేశారు.

భారతదేశ పురోగతికి సిక్కులు ఎంతో సేవ చేశారని, వారి దురదృష్టవశాత్తు కొందరు సిక్కులు సిక్కు సంప్రదాయాలకు వ్యతిరేక పంథాను చేపట్టారని, వీరు గురు గోవిందసింగ్ బోధనలకు భిన్నంగా నడుచుకుంటున్నారని చవాన్ పేర్కొన్నారు.

జాతీయ వ్యతిరేక శక్తులు వదంతులు ప్రచారం చేస్తూఉన్నారని ఈ ప్రమాదాన్ని నివారించడంలో అందరి సహకారం అవసరమని మంత్రి కోరారు.

దేశీయాంగమంత్రి శ్రీ ఎస్. బి. చవాన్ జన్మదినోత్సవం సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు తెలుపడానికి 55 మంది సభ్యులుగల ప్రతినిధివర్గం జస్టిస్ దర్బారా సింగ్ (జాతీయ వర్గం) నాయకత్వాన నేడిక్కడ కలుసుకున్నది.

దేశంలో సిక్కులు ఎక్కువున్నా వారి ఆస్తిపాస్తులకు ప్రాణాలకు ప్రభుత్వం రక్షణ కలిగిస్తుందని దేశీయాంగ మంత్రి హామీఇచ్చారు. అమాయకులైన సిక్కులు అరెస్టుకాకుండా చూడాలని జస్టిస్ సింగ్. కేంద్రమంత్రికి విజ్ఞప్తి చేశారు.

పంజాబ్ సమస్య పరిష్కారంలో ప్రధాని శ్రీ రాజీవ్‌గాంధీ తీసుకున్నచొరవపట్ల ఆయన హర్షం తెలిపారు.

సంక్షేమ హాస్టళ్ళలో 1039 మందికి ప్రవేశం

వెంకటగిరి జులై 15: ఈ సంవత్సరం 77 సాంఘిక సంక్షేమ, వెనుకబడిన తరగతుల హాస్టళ్ళలో ప్రవేశం కోసం 1039 మంది విద్యార్థులను ఎంపిక చేసినట్లు నెల్లూరు ఆర్. డి. ఓ. శ్రీ ఎన్. నాగేశ్వర రావు తెలియజేశారు డివిజన్ సెలక్షన్ కమిటీ ఈ ఎంపిక చేసినట్లు ఆయన పేర్కొన్నారు. ఎంపిక చేసుకున్న వారిలో 463 మంది షెడ్యూలుకులాలకు, 185 మంది షెడ్యూలు తెగలకు, 76 మంది ఆదిఆంధ్ర క్రిస్టియన్లు కులానికి, 265 మంది వెనుకబడిన తరగతులకు, 60 మంది ఆర్థికంగా వెనుకబడిన తరగతులకు చెందిన వారని ఆయన వివరించారు. (క)

మాస్కో చలనచిత్ర ఉత్సవం ముగింపు: భారత చిత్రానికి ప్రత్యేక బహుమతి

మాస్కో, జులై 15: మాస్కోలో చలనచిత్రోత్సవం నిన్న ముగిసింది. సోవియట్ చిత్రం "గోఅండ్‌సీ"కి, అమెరికా చిత్రం "షార్ట్‌లీస్ స్టోరీ" కి, గ్రీక్ చిత్రం "ది ఎండ్ ఆఫ్ ది నెట్" కు అగ్రశ్రేణి బహుమతులు లభించాయి

మహేశ్ భట్ "పారాన్" కు ప్రత్యేక బహుమతి లభించింది

కాలిఫోర్నియాకు చెందిన "యుద్ధం అపిన కుక్క"కు బంగారు బహుమానం లభించింది.

1987 లో ఆ సంతర బహుమతి ఉత్సవం జరుగుతుంది.

బెల్లంవారి పాలెంలో స్త్రీ మృతి

నగరం, జులై 15: ఇక్కడకు దగ్గరలోని "బెల్లంవారి పాలెం" శ్రీమతి చంద్రాలు సుబ్రహ్మణ్య (27) ఇటీవల పుట్టగుమండు త్రాగి మృతి చెందింది.

ఈమె తన భర్తకు టేలెక్స్‌లో అక్రమ సంబంధి ముందనే అనుమానంతో ఈ ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలుస్తున్నది. ఇదిలా వుండగా దీని కన్నయ్యపై తట్టా రంగాచార్యులు (90) ఇది ఆత్మహత్య కాదు. అమె భర్తే హత్యచేశాడని అరోపిస్తూ 2 టెలిగ్రాంలు పోలీసులకు అంద చేయటంతో పోలీసులు రంగంలోకి దిగారు. ఈనెల 7వ తేదీన శవపరీక్ష చేయగా ఎటువంటి హత్యాప్రయత్నాలు జరిగినట్లుగా లేదని. డాక్టర్ వివరించినారు రంగాచార్యులను, వెలగపూడి సుబ్బయ్యచౌదరి అనే వ్యక్తి ఈ విధంగా టెలిగ్రాం ఇవ్వటాన్ని ప్రోత్సహించారని సి. ఐ. గుడు వరణ్‌దాస్ వివరించారు. ఎస్ ఐ. శ్రీ కె. సుబ్బారావు కేసు దర్యాప్తు చేశారు. నగరం ఎం. ఆర్. ఒ. ఎటువంటి ఉద్రిక్త లేకుండా వుండాలని ప్రజలను కోరారు.

జనతా వస్త్రాల విక్రయం కొనసాగాలి : ప్రగడ

పొన్నూరు, జులై 15: జనతా వస్త్రాలమ్మకాలను నవంబరు వరకు నిలుపుదల చేయమని చేనేత సహకార సంఘాన్ని (ఆప్కో) రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించడం పరాకరమంటూ చేనేత కాంగ్రెస్ నాయకులు శ్రీ ప్రగడ కొటయ్య తెలియజేశారు.

రాష్ట్ర ప్రభుత్వం ఆదేశం పరితంగా జనతా వస్త్రాలు ఆప్కోవద్ద పేడుకొనిపోయి, చేతిలో వున్న పరకు మొత్తం అంతా బాల్లో యిరుక్కుపోవడంతో, ప్రాథమిక చేనేత సహకార సంఘాలలో తయారుచేస్తున్న యితర రకాల వస్త్రాలను కొనడం ఆప్కో నిలుపుదల చేసింది. ఆ పరితంగా సహకార సంఘాలలోని చాలా మంది చేనేత పారిశ్రామికులు కడుద్యోగులవుతున్నారు అన్నారాయన

కేంద్ర ప్రభుత్వం సంవత్సరం పొడవునా యిస్తున్న నిధులకి మరికొంత కలిపి, సొంత పథకం క్రింద పేదలకు ప్రయోజనం కల్పిస్తున్నామన్న భ్రమ కల్పించడానికి సంబంధమంది మార్చి వరకు మాత్రమే జనతావస్త్రాలను అమ్మాలని తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం ఆదేశించడం తనకు లేని అధికారాన్ని చెలాయించడమౌతుంది. అందువల్ల సహకార సంఘాలలోని చేనేత పారిశ్రామికుల కేర్పడిన దైన్య స్థితిని గుర్తించక పోవడం దురదృష్టకరం అని ఆయన విమర్శించారు.

ఈ విషయమై కేంద్ర ప్రభుత్వం జనతా వస్త్రాల లమ్మకం సంవత్సరం పొడవునా కొనసాగించాలని స్పష్టమైన ఆదేశాన్ని ఆప్కోకు యివ్వాలి, కాని నాడు చేనేత సహకారోద్యమం యింకా దెబ్బతిని, బాగా దిగజారిపోయే ప్రమాదం వుంది — అని శ్రీ కొటయ్య హెచ్చరించారు. (క)

యువకవుల సభలో మినీకవితపై చర్చ

విజయవాడ, జులై 15: సాంస్కృతిక సమాఖ్య యువసాహితి వికాసవేదిక నిర్వహిస్తున్న వర్తమాన రచయితలు, రచయిత్రుల మహాసభలో శనివారం సాయంత్రం జరిగిన కవిసమ్మేళనంలో 25 మంది పాల్గొన్నారు. "తర్వాత మినీ కవితలు చెత్తకవితలా?" అనే అంశంపై చర్చ జరిగింది. శ్రీ నమిలికొండ బాలకిషన్‌రావు అధ్యక్షత వహించారు.

శ్రీ తేజస్విత, శ్రీమతి అలపాటి అదంధరరావు శ్రీ రావులపల్లి సాంబశివరావు ప్రభృతులు ప్రసంగించారు. కొందరు తమ మినీకవితలు చదివారు. శ్రీ సాంబశివరావు ఈ అంశానికి అలాంటి పేరుపెట్టడం దాగుండలేదనీ మరో పేరు పెడితే బాగుండేదనీ అన్నారు తర్వాత మన మినీకవిత "సంత" వివరించారు. శ్రీమతి అదంధరరావు మినీకవిత వస్తువులనీ ఇందులు ఒక ఉద్యమం అవసరమని అన్నారు. ఆమె అనేకమంది కవుల మినీకవితలు వివరించారు

శ్రీ ఉపద్రష్టవు రామకృష్ణ స్వాగతం చెప్పారు. తర్వాత ప్రాచీన- ఆధునిక కావ్యాలు- సామాజిక చైతన్యం" అనే అంశంపై జరిగిన చర్చలో శ్రీయుతులు టి. ఎల్. కాంతారావు. కె. రామమోహన్ రావు. పింగళి వెంకట కృష్ణారావు. ఎస్. వి. సత్యనారాయణ పాల్గొన్నారు. శ్రీ టి.వి. కృష్ణమోహన్ స్వాగతంచెప్పారు. శ్రీ మల్లిక్ ఒక మినీ కవిత చదివారు. అది ఇలా ఉంది "అతని గుండు. దింత పండలో తోమిన రాగి చెంబువలె తళ తళ్ళాడుతుంది. ఆయన అమ్మారున్నారు కేశవర్ధని."

ఉత్తర బెంగాల్‌లో నదుల నీటిమట్టం పెరుగుదల

సిలిగురి జులై 15: ఉత్తర బెంగాల్‌లో అన్ని పెద్దనదుల నీటిమట్టం పెరుగుతున్నది. దీని దృష్ట్యా జల్పాయ్‌గురి, డార్జిలింగ్, కూచ్ బీహార్ జిల్లాలలోని "చార్" భూములలో నివసిస్తున్న ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలి వెళ్ళవలసిందిగా అధికారులు కోరుతున్నారు.

గతకొద్ది రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల మూలంగా టీస్టా, టోర్సా, జలధక, డుడక, మహానంద నీటిమట్టం పెరుగుతున్నట్లు ఇక్కడి అధికారులు తెలియచేశారు అయినప్పటికీ ఆ నదులు ప్రమాదస్థాయికి దిగువనే ప్రవహిస్తున్నట్లు వారు పేర్కొన్నారు.

టీస్టా నదికి కుడివైపునవున్న మోండల్ హాట్, హర్దిబరిలలోని చెట్లను కాపాడేందుకు నేద్యపుకాలు నీళ్ళిచ్చి అహర్నిశలు కృషి చేస్తున్నారు.

గత కొద్ది రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా డార్జిలింగ్, కలింపాంగ్ గాంగ్‌టక్, సిలిగురిల మధ్య కమ్యూనికేషన్‌లకు తీవ్ర అంతరాయం ఏర్పడింది

జల్పాయ్‌గురి జిల్లాలో గత 24 గంటలలోను 31.6 మిల్లిమీటర్ల వర్షపాతం రికార్డయినట్లు అక్కడి నుండి వర్తమానం అందింది. దీని మూలంగా పౌర జీవితానికి తీవ్ర అటంకం కలిగినట్లు ఆ వర్తమానం తెలియజేసింది.

కాకినాడ ఆంధ్రాబ్యాంకు ఉద్యోగుల ప్రాంతీయ సమావేశం

కాకినాడ, జులై 15: బ్యాంకింగ్ పరిశ్రమను అభివృద్ధి చేయటమేగాకుండా గ్రామీణ బ్యాంకింగ్ వ్యవస్థను కూడా అభివృద్ధి పరచవలసిన అవసరం ఎంతైనా వున్నదని ఆంధ్రాబ్యాంకు ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ వి.హనుమంతరావు పొక్కి చెప్పారు.

7వ తేదీన కాకినాడలో జరిగిన ఆంధ్రాబ్యాంకు ఉద్యోగుల సంఘం ప్రాంతీయ సమావేశంలో అయన ప్రారంభోపన్యాసం యిచ్చారు అహ్వాన సంఘం అధ్యక్షుడు శ్రీ కె.సి ఎస్ ఎన్. మూర్తి స్వాగతం పలికారు.

ఆంధ్రాబ్యాంకు ఉద్యోగుల సంఘం సంయుక్త కార్యదర్శి శ్రీ కె.వి. రమణ అధ్యక్షత వహించారు.

ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆంధ్రాబ్యాంకు రీజనల్ మేనేజరు శ్రీ కె వెంకటాద్రి ప్రసంగించారు బ్యాంకు ఉద్యోగుల కేంద్ర సంఘం సభ్యులు శ్రీ కె ఆర్. కె. రెడ్డి, శ్రీ కె. వెంకటేశ్వరరావు అసోసియేషన్ సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ ఎల్. రఘునాథరావు కూడా ప్రసంగించారు ఈ సమావేశంలో 8 మంది సభ్యులను ఎన్నుకున్నారు. (క)

మురుగునీటిలో కస్తూరిబాయిపేట

విజయవాడ, జులై 15: నగరంలో పారిశుద్ధ్య పరిస్థితి అధ్వాన్నంగా ఉన్నదనీ, ముఖ్యంగా కస్తూరిబాయిపేటలో ఏ వీధి చూసినా మురికి కూపంగా తయారయిందనీ, ప్రజలు దుర్వాసన భరించలేక రోతుత్నారనీ శ్రీ చిలకపాటి విట్టోబాబు ఒక ప్రకటనలో తెలిపారు.

మేన్ హోల్స్ నుంచి మురుగునీరు పొంగి పారుతున్నదని. మంచినీటిలో సైతం కలిసి కలుషితం చేస్తున్నదని అంటువ్యాధులు సంభవించకుండా తగిన శ్రద్ధ వహించాలని ఆయన కోరారు.

ఈ విషయమై కేంద్ర ప్రభుత్వం

పార్లమెంటు లోపల టి. వి. ఏర్పాటుకు వ్యవధి

న్యూఢిల్లీ, జులై 15: పార్లమెంటులో సభ్యులకు సమాచార ప్రసారాన్ని క్లోజ్‌డ్ సర్క్యూట్ టెలివిషన్ ఏర్పాటు చేసే పథకానికి మరి 4 నెలలకు పైగా ఆలస్యం జరిగే అవకాశం ఉంది.

నవంబరు డిశంబరు సమావేశాలకు ముందు పార్లమెంటు భవనంలో వివిధ ప్రదేశాలలో 60 స్క్రీన్లు అమర్చవలసివుంది

ఇందుకై ఆర్థికశాఖ ఇటీవలకు 35 లక్షల కేటాయించింది. వచ్చే నెల నాటికి కావచ్చు పెట్లఏర్పాటువచ్చేసంవత్సరం దాకికి పూర్తవుతుంది. రానున్న బడ్జెటు సమావేశాలకి వ్యవస్థ పని చేయడం ఆరంభం కావచ్చునని అధికారవర్గాలు అన్నాయి.

ఆరంభంలో ఈ వ్యవస్థ ఎంపీలకు సభా కార్యక్రమాల సమాచారం అందివ్వడం, కోరినపుడు లేదా టిడింగ్‌కు పిలవడం చేస్తుంది.

అనంతర దశలో సభా కార్యక్రమాల ప్రదర్శన ఉంటుంది. అయితే దానిని జాతీయ టెలివిషన్ అనుసరించి ప్రసారం చేసే యోజన ఏదీ ఇప్పుడు లేదు.

టిబెట్‌లో నేటికీ మతంపై ఆంక్షలు: దలైలామా

రికాన్ (స్విట్జర్లాండ్), జులై 15: టిబెట్‌లో నేటికీ మతపరమైన తీవ్ర ఆంక్షలు కొనసాగుతూనే ఉన్నాయని. అయితే ఇటీవల కొంత సడలింపు ఉందని శ్రీ దలైలామా ఇదట విలేఖ్ల సమావేశంలో వెల్లడించారు.

కొద్ది సంవత్సరాలక్రిందటి స్థితిలో పోలిస్తే పరిస్థితి ఇప్పుడు కొంత మెరుగనీ, లోగడ మతపరమైన వస్తువులను రహస్యంగా దాచుకొనవలసి వచ్చేదని ఇప్పుడు అట్టి ఆంక్షలు సడలించబడ్డాయని ఆయన అన్నారు.

1965నుండి చైనాలో స్వాయత్త మండలంగా ఉన్న టిబెట్‌లోని రాజకీయ పరిస్థితి కూడా కొంత మెరుగుగా ఉందని. అయితే అది ఎలా కొనసాగేది అప్పుడే స్పష్టంగా చెప్పడం కష్టమని ఆయన అన్నారు

గత రెండు దశాబ్దాలలో తిండికొరతవల్ల 12 లక్షలమంది మరణించిన తర్వాత ఆర్థికపరిస్థితికూడా కొంత మెరుగయిందని కూడా ఆయన అన్నారు.

టిబెట్టుకు మీద ఎప్పుడు తిరిగివెళ్తారనే ప్రశ్నకు తప్పిస్తూ- కాలమే మీకు ఉచిత మైన సమాధానం ఇవ్వాలని అన్నారు.

సైనికజోక్య విస్తరణకు అమెరికా కాంగ్రెస్ మొగ్గు

వాషింగ్‌టన్, జులై 15. వియత్నాం యుద్ధం తర్వాత దశాబ్దంపాలు విగ్రహం చూసిన తరువాత. అమెరికా కాంగ్రెసు హఠాత్తుగా వైఖరి మార్చుకొని. ప్రపంచమంతటా సరికొత్తగా అమెరికా సైనిక ప్రమేయంలో విస్తరించాలని అభిలషిస్తోంది.

ఈవారం ప్రజాప్రతినిధుల సభలోను, క్రిందటినెల సెనేట్‌లోను ఆమోదింపబడిన విదేశీ సహాయబిలులో- కంబోడియా, ఆఫ్ఘనిస్థాన్ సరిహద్దులలో ఎదురు కన్నవ వర్గాలకు నిధులు కేటాయించబడ్డాయి.

వదేళ్ళ విరామం తర్వాత అంగోలాలో తిరుగుబాటు దారులకు సహాయం చేసేందుకు దారి తర్గించింది.

ఈ రెండు సభల ఆమోదాలు అంతిమ నిర్ణయం కాకపోయినా ఈ సంవత్సరం కాంగ్రెసు వైఖరి ఎలా ఉందనేది సూచిస్తుంది.

దేశంలో ఉన్నఊపుకు శాసన రచయితలు స్పందిస్తున్నారు అని కాంగ్రెసు విదేశాంగ విధాననిపుణుడొకరన్నారు.

1960వ దశకంలో అమెరికా విదేశాంగ విధాన నిర్దేశాల ముందున్న ప్రశ్నజాతీయ విముక్తియుద్ధాలను అమెరికా వ్యతిరేకించాలా? వ్యతిరేకిస్తే వేటిని వ్యతిరేకించాలి అనేది అన్న న్యాయాధ్యక్షు డేమా కాట్ అయిన కాంగ్రెసు సభ్యుడు శ్రీ స్టీఫెన్ సోలార్జ్ అన్నారు

ఇప్పుడు చక్రం పూర్తిగా తిరిగింది. జాతీయ విముక్తియుద్ధాలను మనం సమర్థించాలా? అయితే వేటిని అనేది ఇప్పటి ప్రశ్న అని సోలార్జ్ అన్నారు. విదేశాంగ వ్యవహారాల సమితిలో ఆయన సీనియరు సభ్యుడు.

ఈ కొత్తఊపు కొంత ప్రమాదకరితం. ముఖ్యంగా 1975లో వియత్నాంలో అమెరికా పరాజయం తర్వాత

రెగాన్ ప్రభుత్వం కమ్యూనిస్టు వ్యతిరేక వర్గాలను గట్టిగా మద్దతు ఇవ్వాలనే విధానం ప్రకటించినప్పటికి అంగోలా తిరుగుబాటుదారుకు సహాయంపై ఆంక్షలు రద్దు చేయాలనిగాని, వియత్నాం ప్రభుత్వ మద్దతుతో పోరాడుతున్న కంబోడియన్ లకు నిధులు ఇవ్వాలని గాని కోరలేదు.

కాంగ్రెసు వైఖరిలో ఈ తీవ్రమైన మార్పుకు కారణాలు అనేకం అని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

సాంఘిక మాంద్యక పద్ధతులు ప్రకృతస్వామ్యానికి. కమ్యూనిజానికి మధ్య నున్న కీలక పోరాటమేనని నిర్వచించిన అధ్యక్షుని విజయం ఇందుకు ముఖ్య కారణం.

కమ్యూనిజంపట్ల మెతకగా వ్యవహరిస్తున్నారని రిపబ్లికన్లు తమను నిందించకుండా ఉండేందుకుగాను ప్రతిపక్షంలో ఉన్న డెమాక్రాట్‌లు సెంట్రిస్టు విదేశాంగ రక్షణ విధానాలకై అన్వేషించడం మరియొక కారణంగా చెప్పుతోంది.

ఇష్టమైనపనిసే జీతమిచ్చి సేవ్చే కర్మాగారం

మాస్కో, జులై 14: మాస్కోలోబిచైకా కర్మాగారం విలక్షణమైనది. మాస్కోలోని 30 పాఠశాలలకు చెందిన 4,000 మంది సీనియర్ తరగతుల విద్యార్థులకు వృత్తిపరమైన శిక్షణ విచ్చే కార్యస్థానమిది. ఈ విద్యార్థులు బాలాదికొకసారి యిక్కడికి వస్తారు. ముందుగా కర్మాగార పరిస్థితులను అవగాహన చేసుకున్నాక, సమర్థులైన శిక్షకులు, నిపుణులైన కార్మికుల మార్గదర్శకత్వంలో తమకు నచ్చిన పనిని చేయవచ్చు. అలాగా వారు నేర్చుకుంటారు, అటు తర్వాత వారు వారానికి 5 గంటల చొప్పున అ కర్మాగారంలో పనిచేయ వారంటిస్తారు. చేసిన పనికి వారికి వేతనం లభిస్తుందని నేరుగా చెప్పనక్కరలేదు.

ఎలెక్ట్రికల్ వీటింగ్ షాపులో బాలబాలికలు చిన్నచిన్న ఎలెక్ట్రిక్ మోటార్లను ఏర్పాటుచేస్తారు. రేడియో ఇంజనీరింగ్ షాపులో మినీ రేడియోల కోసం ట్రాన్సిస్టర్ సర్క్యూట్ బోర్డులను తయారు చేస్తారు, మరి కొందరు కుట్టుపని విభాగంలో అట బొమ్మలకోసం దుస్తులు తయారిస్తారు. ప్రింటింగ్ విభాగంలో చేరినవారు అనేక రకాల ప్రింటింగ్ పనులు నిర్వర్తిస్తారు.

సంక్లిష్టమైన పనులను అనుభవజ్ఞులైన కార్మికులు నిర్వహిస్తారు. ఈ కర్మాగారంలో తయారైన పదార్థాలను వంటకు పైగా సోవియట్ సంస్థలకు లాభకర సోవియట్ దేశాలకుకూడా ఎగుమతి చేస్తారు.

పైకా కర్మాగారంలో పని నేర్చుకునే బాలబాలికలు నిపుణులై కార్మికులు కలిసి ఒకే అపార్టుమెంటులో వ్యవహరిస్తారు. ఒక తరగతి నుండి మరోతరం సామాజిక అనుభవాన్ని సంతరించుకునే శిక్షణ కేంద్రంగా ఈ కర్మాగారం పనిచేస్తున్నది.

పైకా కర్మాగారం లాభసాటిగా పని చేయడం మరో విశేషం. గత యిరవై ఎళ్ళ కాలంలోను ఈ కర్మాగారం 27 కోట్ల రూబుల్స్ విలువగల ఉత్పత్తులను తయారు చేసి, అర్థశాస్త్రం చేయగలిగింది. ఈ కర్మాగారంలో శిక్షణ పొందిన 26 వేల మంది విద్యార్థులలోను 21,000 మంది నిపుణులైన కార్మికులుగా పట్టభద్రులయ్యారు. 8,000 మంది బృందం బాయకులుగా, స్వచ్ఛంద క్రామిక రక్షణ పర్యవేక్షకులుగా పనిచేసి గణనీయమైన మేనేజమెంట్ అనుభవాన్ని సంపాదించుకున్నారు.

సోవియట్ యూనియన్‌లో బాలకార్మికులను దోపిడీ చేయరాదన్నది. ఉపాధిలేకపోవడం, సోవియట్ రాజ్యాంగం దీనిని పూర్తిగా నిషేధిస్తున్నది. అయితే విద్యార్థి, ఉత్పాదక ప్రమేయాలను సంధించడం ద్వారానే అర్థవంతమైన జాతి నిర్మాణాన్ని విద్యార్థులకు గలవని లెనిన్ మహనీయుడు చెప్పి వున్నాడు. ఉత్పాదక క్రమము దూరమయి విద్యా శిక్షణలుగాని ఆధునిక పద్ధతులను సమాహరించుకున్న విద్యా శిక్షణలు లేవి ఉత్పాదక క్రమంగా యీనాటి శాస్త్ర - సాంకేతిక పరిజ్ఞాన స్థాయికి తగినట్లుగా సమాధానాన్ని ముందుకు గొనిపోతాలనని అయన వక్కాణించారు.

విద్యను ఉత్పాదక క్రమతో గట్టిగా జోడించాలని. 15-16 సంవత్సరాల వయసు గల విద్యార్థులందరికి ఏదో ఒక వృత్తితో సన్నిహిత పరిచయం కలిగించాలని 1968లో సుప్రీం సోవియట్ ఆమోదించిన చట్టంలో పేర్కొనబడింది.

మాస్కో క్రమమ్ భారీ రకక్రమతో యూరం చేయడం వల్ల శక్తిని ఏక పక్షము, ఆవరణకు సంబంధం లేని సిద్ధాంతానికే పరిమితమై పోతుంది. అదుపాత్మకంగా పనికి అనుభంధమైనవుదే ఏదేని విజ్ఞానరంగంలో లోతైన పరిజ్ఞానం లభిస్తుంది.

1960 దశకం ఆరంభం నుండి ఫ్యాక్టరీలు, ఉత్పాదక సంస్థల దర్శనాలకు పాఠశాలలను అనుబంధించడం ద్వారా విద్యార్థులకు ఆయా వృత్తులలో ఆచరణాత్మక శిక్షణను కల్పించడం జరుగుతున్నది. వ్యవసాయ క్షేత్రాలలో కూడా విద్యార్థి ఉత్పత్తి వృద్ధాలను ఎర్పాటు చేయడం జరుగుతోంది. అటు తర్వాత అంతర్ పాఠశాల ఉత్పత్తి సముదాయాలు ఏర్పాటయ్యాయి. ఈ విధమైన క్రామిక శిక్షణా యాపాలకు తమ శిక్షణలు పుట్టాయి. అయితే వీటివల్ల అవసరాత్మక పర్యవసానాలు అదుపు స్వరూపం లభించలేదు.

పైకా ఫ్యాక్టరీ ఉదంతం విద్యార్థులు "తమ స్వంత" కర్మాగారం ఏర్పరచి, "తమ స్వంత" పొలంలో పనిచేస్తూ, "తమ స్వంత" పశుపాలన క్షేత్రంలో పనిచేస్తూ, వందాదాపుమైన క్రామిక శిక్షణను అయ ప్రదంగా ఎలా పొందగలరో తెలియజేస్తున్నది. తమ ఉత్పత్తులు దేశ విస్తృత సంపదలో ఎలా భాగమవుతున్నాయో వారు గమనిస్తున్నారు. పైకా కర్మాగారంలో జరిపిన పామాజిక పర్యవేక్షణలో విద్యార్థులకు ఈ విధమైన పరిజ్ఞాన వృద్ధి లభిస్తున్నదని, వారి సామాజిక పరిపక్వత పెరుగుతున్నదని వెల్లడయింది.

విద్యావిధానంలో ఇది ఉత్తేజదాయకమైన ప్రయోగమని అనేక దేశాలకు దీనివల్ల ఉపయోగపడగలమైన పాఠాలు లభ్యమవుతున్నాయని యునిస్కో విద్యా శాఖ సంచాలకుడైన డేవిడ్ సెడ్డన్ చెప్పారు.

ప్రజాభ్యుదయకార్యక్రమాలు కరణం వివరణ

వెంకటగిరి. జూలై 15: పంగా మూడులో రు. 3.90 లక్షల ఖర్చుతో నిర్మించబడిన పంచాయతీసమితి భవనానికి పంచాయతీరాజ్ శాఖామంత్రి శ్రీ కరణం రామచంద్రరావు ప్రారంభోత్సవం చేశారు.

నాటి సభకు రెవిన్యూశాఖామంత్రి శ్రీ యస్. శ్రీనివాసులురెడ్డి అధ్యక్షత వహించాడు. సమితి అధ్యక్షుడు శ్రీ జె. రామనాయుడు స్వాగతం పలికాడు.

నెల్లూరు జిలాపరిషత్ చైర్మెన్ శ్రీ సి. బాలచెన్నయ్య, పంగామూడులో పరిషత్ పాఠశాల అవసరాలు తీరేవరకు అవసరాలు చేయుటకు రు. 9.50 లక్షలు మంజూరు చేయనుండినవి చెప్పారు.

వివిధ సంక్షేమ కార్యక్రమాలు విజయవంతంగా అమలు చేయుటకు ప్రజలు సహకరించాలని కలెక్టరు శ్రీ పి. దయాకర్ కోరారు.

శ్రీ రామచంద్రరావు మాట్లాడుతూ. ప్రజాభ్యుదయ పథంలో సాహసోపేతమైన క్రియాశీలకమైన కార్యక్రమాలన్నింటినీ ప్రభుత్వం చేపట్టి అమలు పరుస్తుందని. అధికార వికేంద్రీకరణం సజీవమైన ప్రజాస్వామ్యానికి సంకేతమని, అందులకే రాష్ట్ర ప్రభుత్వం మండలిక రాజ్యాంగ విధానం ప్రవేశ పెట్టిందని అన్నారు.

రెవిన్యూమంత్రి శ్రీ యస్ శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ. పంచాయతి మండలం సమగ్ర స్వరూప కల్పనకు వీలుగా పంచాయతి సమితి ఎన్నికల్ని సవరించే యోచన విషయం క్యాబినెట్ సబ్ కమిటి పరిశీలిస్తోందని చెప్పాడు.

పంగామూడు యల్. యస్. డిస్పెన్సరి స్థాయి పెంపునకు కృషి చేయగలనని. కాలకలకు ప్రత్యేకంగా ఒక ఉన్నత పాఠశాల మంజూరు చేయుటకు ప్రయత్నం చేసెదనని హామీ యిచ్చాడు. (వి)

విద్యుత్ ఇవ్వకపోతే నిరాహారదీక్ష!

మార్కాపురం. జూలై 15: త్రిపురాంతకం మండలానికి చెందిన గాంధీనగరంలో విద్యుత్ సరఫరా చేస్తామని 5 సంవత్సరాల క్రితం స్తంభాలు పాతారని ఈరోజు వరకు అవి అట్లానే ఉన్నాయని దీని విషయమై విద్యుత్ ఉద్యోగులకు ఎన్నిసార్లు విన్నవించుకున్నా పనిచేయలేదని గ్రామస్తులు చెబుతున్నారు. కాని ఎప్పుడో సరఫరా చేసినట్లు వారి రికార్డులో ఉన్నవని అనేకసార్లు ఆగస్టు 12 లోపల లైట్లు అమర్చని ఎడల ఆగస్టు 15న అమరణ నిరాహారదీక్ష మార్కాపురం డివిజనల్ యింజనీరు కార్యాలయం ముందు జరుపుటకు నిర్ణయించినట్లు ఆ గ్రామస్తులు తెలిపారు. (క)

కేరళ యువకులలో విపరీతంగా గుండెజబ్బుల పెరుదల

త్రివేంద్రం. జూలై 15: కేరళ యువకులలో గుండెజబ్బులు విపరీతంగా పెరుగుతున్నాయి. అనేకమంది కాలేజీ విద్యార్థులు విపరీతంగా సిగరెట్లు తాగటం అలవాటు చేసుకున్నారు.

వారంరోజులపాటు జరిగిన మానసికారోగ్య ప్రదర్శనశాల నిన్నటితో ముగిసింది. రాష్ట్రంలోని కళాశాల విద్యార్థులలో 70 శాతం పొగాకుగేవాడు పుట్టల్లో ఈ ప్రదర్శనశాలలో వివరించడం జరిగింది. పొగాకు శాతం మూలంగా ఈగుండెజబ్బులు వస్తున్నట్లుకూడా పేర్కొనడం జరిగింది.

సంవత్సరానికి 600 నుండి 700 మంది రోగులు "ఇస్కేమియా" జబ్బుతో త్రివేంద్రం వైద్యకళాశాల ఆసుపత్రిలో చేరుతున్నట్లు ఒక అధ్యయనం ద్వారా వెల్లడి అవుతున్నది.

మార్కాపురం కళాశాల విద్యార్థుల ప్రదర్శన

మార్కాపురం. జూలై 15: పట్టణ శ్రీ బాసవి కన్యకా పరమేశ్వరి కళాశాల విద్యార్థులు షాహుపేన్. టి. సుబ్బరత్నం యాడ్ శ్రీనివాసులు, కె. రవీంద్రనాథ రెడ్డి, ఎ. అబ్రహాం లింకన్ గార్ల నాయకత్వాన పట్టణ వీధులలో "కళాశాలల నిండా పేటును వెంటనే రద్దుచేయాలని, జిల్లా స్థాయి ఉద్యోగుల ఎంపిక కమిటీని రద్దుచేసి పెనురద సర్వీస్ కమిషన్ పరిధిలో ద్వారా ఉద్యోగాలు భర్తీచేయాలని, స్కాలర్‌షిప్పులను పెంచాలని, ప్రైవేట్ కళాశాలలో చదువుకొను విద్యార్థులకు ఫీజులు పెంచే ఉద్దేశ్యం లేనిపక్షంలో నినాదాలు చేస్తూ స్థానిక ఆర్. డి. ఓ. ఆఫీసుకు వెళ్ళి వినతిపత్రం సమర్పించారు.

వ్యాస రచన పోటీలు

అఖిలభారత విద్యార్థి సంఘ ఎర్రగొండపాలెం శాఖకి చెందిన ప్రధాన కార్యదర్శి శ్రీ షాహుషేన్ రాష్ట్రస్థాయి వ్యాసరచన పోటీలు నిర్వహిస్తున్నామని, యిందులో పాల్గొనువారు విద్యార్థిని, విద్యార్థులు ఎదిపేజీలు అరటాపు సైజుకు ఒకవైపు "ప్రపంచశాంతి విద్యార్థుల బాధ్యత" అను అంశంపై వ్రాయాలని తెలిపాడు. ఎ. ఐ. యస్ యస్ 49వ వార్షికోత్సవాల సందర్భంగా నిర్వహింపబడుతున్న ఈ వ్యాసరచన పోటీలను ఆగస్టు 12లోగా తనకు చేరాలని 15వ తేది ఈ కార్యక్రమంలో పరిశాలు ప్రకటింపబడతాయని చెప్పాడు. (క)

పాలక్యానుల దొంగ

వల్లపల్లి. జూలై 15: గుంటూరు జిల్లా పెదకూరపాడుతాలూకా బాటలాయి గ్రామానికి చెందిన దావలమ్మి శ్రీనివాస కుమార్ (80). వ్యాపారం చేసేందుకుసొమ్ములేక పాలకేనులు దొంగిలించి అమ్మి సొమ్ము చేసుకుంటూ పోలీసులకు పట్టుబడిపోయి అరెస్టుగ్రస్త కోర్టులో రిమాండుకు హాజరు పరిచారు.

ఈ వ్యక్తి పట్టుబడినపుడు 5 క్యాను లలో పాలు రు. 8450లు నగదు (గతంలో దొంగిలించినవి అమ్మినదానాలు) కూడా స్వాధీనపరచుకున్నారు. తాలూకా సర్కిల్ యిన్‌స్పెక్టర్ శ్రీ లాజరస్, సబ్ యిన్‌స్పెక్టర్ శ్రీ భరద్వాజ, పరకంపేని ఈ వ్యక్తిని పట్టుకున్నారు (వి)

రామకృష్ణన్ గాత్ర కచేరి

నూడిదీరు జూలై 15: స్థానికులు అంజనేయ స్వామి ప్రాంగణంలో ఇటీవల శ్రీ టి. ఆర్. సుబ్రహ్మణ్యం శిష్యులైన శ్రీ సి. హెచ్. రామకృష్ణన్ (ఢిల్లీ) చేసిన గాత్ర కచేరి సమోహరంగా నడచింది. విశేష మేమంటే గాయకుడేగాక వాద్య సహకారం చేకూర్చిన వాడుకూడా యెట్టి అట్టహాసమూ చూపడం కంటే సమతల సరి ప్రవాహాన్ని తలపించే సంగీతాన్ని ప్రసరింపచేసేవాడు కావటం.

అతడాలాపనలో కీర్తన యెత్తుకునే వరకు ఒకమోస్తరుగా నడచిన గానం అక్కడి నుంచి చురుకుపరచాలని వుంటుకుంది. ఏ మనసు కరగదు" అనే కళ్యాణి కృతి సర్వాంగ సుందరంగా వుంది "మురిపెనాలతో" అనే ముఖారికృతిలో కూడా అంతే చక్కదనం కావటం విశేషం. "కావేరి తటచందు" అనినచోట చేసిన నెరవు నిజంగా పూవు పేనినట్లుండింది.

వాయులీన సహకారం చేకూర్చిన శ్రీ కొమందూరి శేషాద్రి (విజయవాడి) గాయకుడు చక్కని అవకాశం ఇచ్చినమేరకే చేకూర్చుచున్నట్లున్నది.

శ్రీ తొప్పలగడ్డ సింహాచల శాస్త్రి (విజయవాడి) మృదంగవాద్యాన్ని జాగ్రత్తగా గమనించినవారికి మృదంగ వాద్యం కూడా సంగీతమేనని గుర్తుకువచ్చి ఉండాలి. తనలో విషమగతులను కాక నాదసౌందర్యానికి ప్రాధాన్యతనివ్వడం దానిసొంపును పెంచింది. వాద్యకాదుని చిరకాలానుభవం ప్రతి అంశంలోను ప్రస్ఫుటంగా వున్నది. (క)

బంటుమిల్లిలో విద్యుత్ స్థితి మెరుగుదలకై విజ్ఞప్తి

బంటుమిల్లి. జూలై 15: పెడుగుతున్న విద్యుత్ వాడకందార్ల అవసరాల దృష్ట్యా ఇటీవల కాలిపోయిన విద్యుత్ "ట్రాన్స్‌ఫార్మ్" స్థానంలో విద్యుత్ శాఖవారి "ట్రాన్స్‌ఫార్మ్" ఏర్పాటు చేయుటవల్ల బంటుమిల్లి పట్టణ ప్రాంత ప్రజలు నానా ఇబ్బందులకు గురి అవుతున్నారు.

గ్రామ పంచాయితీ కార్యాలయం వద్దకల విద్యుత్ "ట్రాన్స్‌ఫార్మ్" గంటలో వంద కిలోవాట్ శక్తి కలది అయితే, ప్రస్తుతమున్నది కేవలం 63 కిలోవాట్ శక్తి కలది అయినందున ఇంట్లలో తరచుగా "లో వోల్టేజి" విద్యుత్‌వల్ల, టివి దిన కార్యక్రమాలకు అంతరాయం కలుగుతుందని వాపోతున్నారు.

బంటుమిల్లి నిరాహారాలవద్దకల మరో వంద కె. వి. "ట్రాన్స్‌ఫార్మ్" సగభాగానికి అందిస్తున్న విద్యుత్ సరఫరావల్ల ఎటువంటి అంతరాయం కలుగుటలేదు. అయితే దానికి రెండు రెండుచోట్ల 160 కిలోవాట్ల శక్తివంతమైన "ట్రాన్స్‌ఫార్మ్"లు ఏర్పాటు చేయాలని ఉందని, తక్షణమే విద్యుత్ సరఫరా మెరుగుపరచడానికి తగ్గట్టు గ్రామాలకు స్థానికులని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు. (క)

కరువు ప్రాంతాలయిన సమితుల్లో పడ్డీలు రద్దు

ఏలూరు. జూలై 15: పశ్చిమగోదావరి జిలాలో కరువుప్రాంతాలుగా ప్రకటితమైన గోపాలపురం, దింతలపూడి, జీలుగుమిల్లి సమితుల్లోని ఒకప్రాథమిక సహకార సంఘంద్వారా వ్యవసాయ ఋణాలు పొందిన రైతులకు ఈ ఏడాది వడ్డీరద్దు చేస్తున్నట్లు ఎలూరు కేంద్రసహకార బ్యాంక్ జనరల్ మేనేజరు శ్రీ జి. గంగారావు వెల్లడించాడు.

రాష్ట్రప్రభుత్వ ఆదేశాన్ని అనుసరించి ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన తెలిపాడు. (వి)

ఏలూరు మున్సిపాలిటీ కంట్రాక్టర్లపై కౌన్సిలర్‌ల ఆరోపణ

(ఆంధ్రపత్రిక విలేకరి)

ఏలూరు. జూలై 15: ఎలూరు మున్సిపాలిటీలో వివిధ పనులు చేసేందుకు కంట్రాక్టర్లు అందనా వ్యయాంకంపై 40 నుండి 50 శాతం వరకు తక్కువ అంచనాలో టెండర్లు పెట్టి, టెండరు పొందిన తర్వాత అసలు పనులు. ఎదాని అయినా పని చేయక, అల్పాదాయం చేస్తున్నారని దీనివలన పనుల నాణ్యత దెబ్బతినటమే కాక ప్రజలకు ఎటువంటి అంతరాయం కలుగుటలేదు. అయితే వారు ప్రైవేటుకి రు. రెండుచోట్ల 150 కిలోవాట్ల శక్తివంతమైన "ట్రాన్స్‌ఫార్మ్"లు ఏర్పాటు చేయాలని ఉందని, తక్షణమే విద్యుత్ సరఫరా మెరుగుపరచడానికి తగ్గట్టు గ్రామాలకు స్థానికులని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు. (క)

(శేష కాలం తరువాయి)

కాలను ప్రైవేటు పుస్తకాల మధ్యలో ఉంచి పాఠకులకు తరలిస్తుండిగా కె. మోహనరావుఅనే వ్యక్తిని అరెస్టుచేశాడు. ఆ బండిలో రెండు నుంచి ఏడో తరగతి వరకూ అన్ని పుస్తకాలను పోలీసులు స్వాధీనం చేసుకొన్నారు.

ప్రభుత్వం పాఠశాలలకు సరఫరా చేస్తున్న పుస్తకాలను డబ్బుగా ఇవ్వకుండా. ముందే డబ్బు చెల్లింపాలనడం, పైగా పైసా – రెండుపైసల చొప్పున మార్జిన్ ఇవ్వడంలో న్యాయంగా అమ్మితే చేతి డబ్బులను వదుల్చుకోవలసి వస్తుందని ఒక అధ్యాపకుడు పేర్కొన్నాడు. అందుచేత కొన్ని పాఠశాలల్లోనే పుస్తకాలను అయిదు, పదిపైసలు అదనంగా అమ్మవలసి వస్తున్నది.

ఛేర్మెన్ పక్షపాతం?

ఏలూరు మున్సిపల్ చైర్మెన్ తమ పార్టీవారికి హెచ్చు పనులు మంజూరు చేస్తూ ప్రతిపక్షంగా వున్న తమకు ఒక్క పని మాత్రమే మంజూరు చేశారని, ఇలా అయితే ప్రజలకు సమాధానం చెప్పుకోవటం కష్టం గనుక తాము రాజీనామా చేయక తప్పలేదని, 24వ వార్డు మున్సిపల్ కౌన్సిలరు శ్రీ బోద సూర్యనారాయణ కౌన్సిల్ సమావేశంలో తెలిపాడు.

★ వికసిస్తున్న పూలకు పరిసరాల్లోని ముళ్ళే ప్రమాదం

న్యూఢిల్లీ. జూలై 14:

చింత చిగురు పులుపనీ, చీకటంటే నలుపనీ చెప్పనిదే తెలుసుకోలేనివయస్సులో ఆపిల్లలు ఎక్కువగా మానభంగాలకు గురి అవుతున్నారు. దాన్యదశ నుండి యౌవ్వనానికి పరిణతి చెందే ఈదశలో వారిని తల్లిదండ్రులు కంటికి రెప్పలా కాపాడుకుంటే ఈ నేరాల సంఖ్యను కొంతవరకయినా తగ్గించవచ్చు.

12నుండి 16ఏళ్ళ మధ్య వయస్సు ఉండి తక్కువ లేదా మధ్యతరగతి ఆదాయవర్గాలకు చెందిన ఆపిల్లలే ఎక్కువగా కామాంధుల చేతిలో నలిగి మగ్గిపోతుంటారట!

సాంఘిక సంక్షేమ మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో జవహర్‌లాల్ నెహ్రూ విశ్వవిద్యాలయానికి చెందిన ప్రముఖ పీహెచ్‌డి రాఘవన్ శ్రీ ప్రవీణ్‌కుమార్‌శర్మ జరిపిన అధ్యయనంలో ఈ వివరాలు వెల్లడియ్యాయి.

ఈ వయస్సు అమ్మాయిలను 20-24 మధ్య వయస్సుండే పగపిల్లలే ఎక్కువగా లోబరుచుకుంటున్నారు. అందులో అనుమానాస్పదంగా ఈ వయస్సు పిల్లల మధ్య జరిగే మానభంగాలు రాత్రిళ్ళలో జరగడంలేదట మధ్యాహ్నం 2నుండి సాయంత్రం 8గంటల లోపే ఇవి ఎక్కువగా జరుగుతున్నాయని వీరి అధ్యయనంలో తేలింది.

ఓ పరిశోధనాన్ని మిగతా సైతి మిగిలిన అన్ని సందర్భాలలోనూ మగపిల్లలు కర్రలు తుపాకుల వంటి మారణాయుధాలను ఉపయోగించడం లేదు. అదే పిల్లలతో ఎక్కువగా సామ్రాజ్యం పెంచుకునేవారు బంధువులు స్నేహితులు ఇదుగుపొదుగు వారు కావడం వల్ల దౌర్జన్యానికి దిగవలసిన పరిస్థితులు తక్కువగా ఉండనట్లు అధ్యయన నివేదిక పేర్కొన్నది.

14 శాతం సందర్భాలలో మానభంగానికి ముందు కర్రలిచ్చి కబురలో పెళ్ళి పేరాశలవంటి వలలు వేసి నగరాన్ని ఆశచూపి తమ కోరిక తీర్చేసుకొంటున్నారు. మిగిలిన వందల్లో దాహాలాన్ని ఉపయోగించి లొంగదీసుకొంటున్నారు.

ఇటువంటి నేరాలను తగ్గించడానికి ఈ వయస్సు ఆడపిల్లలను "పెద్ద పిల్లలం" అనుకుంటే వారిని మానసికంగా పరిణతి చెందేలా చేయాలి. తల్లిదండ్రులు కూడా ముందు జాగ్రత్తలు తీసుకోవాలి.

న్యాయ వ్యవస్థలో కూడా విలువైన మార్పులను తులనాత్మకం చేయాలి న్యాయస్థానాలు ఈ కేసులకు ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చి చేపట్టి నెలలోగా వాటిని ముగించాలి ఏజంటు కూడా నామమాత్రంగా వసూలు చేస్తే మరిన్ని కేసులు వెలుగులోకి రావడానికి అవకాశం ఉంటుంది. కేసు కూడా కఠినంగా ఉండేలా మూడేళ్ళదాకా పొడిగించడానికి ఏలా రక్షణలు ఈ ఈ నివేదిక సూచించింది.

గత 25 ఏళ్ళలో ఢిల్లీలో జరిగిన 1244 కేసులను వీరు అధ్యయనం చేసి ఈ నివేదిక తయారు చేశారు.

'పట్టుబడ్డులలోనే నేర ప్రవృత్తి అధికంగా ఉంది'

మంటాడ. జూలై 15: నేటి సమాజంలో పట్టుబడ్డులయిన యువకులే ఎక్కువగా నేరాలు చేయుటకు అలవాటుపడి బ్రష్టులవుతున్నారని. చదువుకున్నందుకు వారి శక్తియుక్తులను, చేదస్తును చెడుకు ఉపయోగించక, సమాజ శ్రేయస్సుకు, చేదవారి అభ్యున్నతికి యువత సంఘాల ద్వారా ఉపయోగపడాలని. పుయ్యూరు వైశ్యాయూర్కల్ ఆఫీసు ప్రారంభోత్సవ సభకు ముఖ్య అతిథిగా విచ్చేసిన పోలీసు డిప్యూటి సూపరింటెండెంటు (గుడివాడ)కు చెందిన శ్రీ యస్. సత్యనారాయణ తెలిపాడు.

తొలుత పుయ్యూరు వైశ్యాయూర్కల్ ఆఫీసుకు, కొత్త అధ్యక్షులు శ్రీ యస్. యస్. చంద్రశేఖరరావు ప్రారంభోత్సవం చేశారు. యూర్కల్ తరపున శ్రీ సత్యనారాయణ స్థానిక హెచ్చూలలో పేద విద్యార్థినీ విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, స్టేషనరీ సరఫరా చేశారు పేద స్త్రీలకు పట్టుమిషనులు అందజేశారు.

డా. పలదా దిగ్విజేంద్రబాబు, డా. వీరంకి నాగేశ్వరరావు, డా. మోగంటి గాంధి, పెంధ్రపాడి రామారావు, శ్రీ అన్నే ఉమామహేశ్వరరావు, సంఘ అధ్యక్షులు పూర కేశవరావులు ప్రసంగించారు ఈ సభకు అధ్యాత్మిక కళ్యాణమండపం అధ్యక్షులు శ్రీ పెంధ్రపాడి మల్లికార్జునరావు అధ్యక్షత వహించగా. కర్ల కార్యదర్శి శ్రీ చిన్నం అదినారాయణమూర్తి వందన సమర్పణ చేశారు. (క)

బొబ్బిలి విద్యార్థిని మృతికి సంతాపసభ

బొబ్బిలి జూలై 15: స్థానిక రాజా కళాశాలలో ఫైనల్ బి. ఎ. విద్యార్థిని కుమారి పి. భారతి ఇటీవల ఆత్మహత్య చేసుకుంది. కాలేజీ ప్రిన్సిపాల్ శ్రీ చెలికాని చెల్లారావు అధ్యక్షతన సమావేశమై, ఆమె మరణానికి సంతాపం తెలిపారు. ప్రధాన బి. కాం. విద్యార్థి బి. వేణు; నాన్‌టీచింగ్ స్టాఫ్ శ్రీ బి. మూర్తి మరణానికిగూడా సంతాపం తెలిపారు.

కాలేజీ పంపు అధ్యక్షులు కుమారి చెలికాని మాట్లాడుతూ. అకాలమరణానికి గురయిన కుమారి భారతిలాంటి అమాయక పేద విద్యార్థి సేవింపు చర్యలపట్ల మరణించడం సిగ్గుచేటు; ఇటువంటి అత్యాచారాలు కొనసాగితే ఆడపిల్లలు చదువు సాగించడం కష్టమవుతుంది; అమె మరణ సీకరంగా ఎంతో కృంగిపోయిందని అమె అన్నాడు ఇటువంటి అత్యాచారాలకి వ్యతిరేకంగా పోరాడతామని ప్రతినబూనడమే కుమారి భారతికి నిజమైన నివాళి అర్పించడం అని భవాని అవేశపూరితంగా తెలిపాడు. (క)

సలబజారులో పాఠ్యపుస్తకాలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

గుంటూరు. జూలై 15: పాఠశాలలో విద్యార్థులకు సమృద్ధిగా పాఠ్యపుస్తకాలు, నోటుపుస్తకాలు లభించక పోయినప్పటికీ నల్లబజారుదారులు. ఎక్కువధరకు దొరికేస్తే తేలికగా లభిస్తున్నట్లు తెలుస్తున్నది. విద్యార్థులు సహజం పాఠశాలల్లో ఎప్పుడో కొద్దిగా, కొద్దిగా వచ్చే పుస్తకాలకోసం పరుగులు పడుతుంటారు. ప్రయివేటు పుస్తకాల షాపులలో అధికధర చెల్లించి కొనుగోలు చేస్తున్నారు

నల్లబజారుదారు పాఠ్యపుస్తకాలను తరలిస్తున్న ఒక వ్యక్తిని పోలీసులు అరెస్టు చేయడంతో. ప్రభుత్వ పుస్తకాలు నల్లబజారుకు చేరుతున్నాయన్న ఆరోపణలకు ప్రత్యక్ష ఆధారాలు లభ్యమయినట్లయింది.

మొన్న రాత్రి లాలాపేట పోలీసులు ప్రభుత్వం ప్రచురించిన 200 పాఠ్యపుస్త

(మిగతా 7వ కాలంలో)

పర్చూరులో బస్ షెల్టరుకి స్థలం స్వాధీనం

చీరాల, జూలై 15: గత 15 సంవత్సరాలుగా వర్గ వైషమ్యాలతో అవరిష్కృతంగా నిలిచిపోయిన పర్చూరు ఆర్. టి. సి. బస్ షెల్టర్ నిర్మాణం ఒప్పందం మరల దీంతో సమస్య పరిష్కరింపబడినట్లుగా భావించబడుతోంది. ప్రస్తుతం బస్సులు నిలుపుతున్న ఎకరా ఇరవై అయిదు సెంట్ల పంచాయితీ స్థలంలోనే ప్రయాణీకులకు అన్ని సౌకర్యములతో షెల్టర్ నిర్మించుటకు గాను ఆ స్థలాన్ని పంచాయితీవారు ఆర్. టి. సి. వారికి స్వాధీనపరిచారు. సుమారు 12 గ్రామాలకు ఇది కూడలి ప్రదేశం ఇంత ప్రాముఖ్యతగల ఈ గ్రామంలో వేసవిలో. వర్షాకాలములో గాని ప్రయాణీకులకు తలదాచుకొనుటకు స్థలం లేదు ఇతర కనీస వసతులు కూడా లేవు. ఆర్. టి. సి. అధికారులకు పంచాయితీ అధికారులకు కుదిరిన ఈ ఒప్పందంతో ఈనెల 8 నుండిఅన్నారు అవరణలో జరుపుతున్న రిలే నిరాహారదీక్ష విరమించారు శ్రీ ఎస్. పుల్లయ్యతో ప్రారంభించబడిన ఈ నిరాహారదీక్ష శిబిరంలో నలుగురు మహిళలతో సహా 25 మంది పాల్గొన్నారు

రిలే నిరాహారదీక్ష శిబిరం ముగింపులో జరిగిన బహిరంగ సభకు శ్రీ కె. వి. కోటేశ్వరరావు అధ్యక్షత వహించాడు. సర్పంచ్ శ్రీ తులసి వెంకటేశ్వర్లు ప్రసంగిస్తూ అన్ని హంగులతో ఆర్. టి. సి. బస్ షెల్టర్ నిర్మాణం త్వరితంగా పూర్తి కావాలని ఆకాంక్షించాడు

పది సంవత్సరాలు పైబడిన పడుచూడు వాగుమీది నిర్మాణం ఇటీవల శిథిలావస్థకు చేరినందున ఆ స్థలంలో నూతన బ్రిడ్జి నిర్మాణం కొనసాగించాలని. తాలూకా స్థాయినుండి మండల స్థాయికి మారిన పర్చూరులో పశువుల ఆసుపత్రి. 10 పశువులతో ప్రారంభ్యమైన ఆస్పత్రి కోట్ల రూపాయలు. ట్రెజరీ ఆఫీసు నెలకొల్పి ప్రజలకు సౌకర్యం కల్పించాలని, ఇప్పటి వరకు గిద్దంగుడిలో ఉన్న మండలాఫీసుకు నూతన భవనాలను నిర్మించాలని ప్రభుత్వాన్ని కోరుతూ ఈ తీర్మానించింది. సర్పంచ్ తులసి వెంకటేశ్వర్లు. బి. మోహన్‌రావు. షేక్ బషీర్ ప్రభృతులు ప్రసంగించారు. (క)

వెంకటగిరి విద్యార్థుల ప్రదర్శన

వెంకటగిరి. జూలై 15: యూనివర్సిటి సెనేట్లకు, సిండికేట్లకు ఎన్నికలను రద్దు చేస్తూ తెలుగుదేశం ప్రభుత్వం జారీచేసిన ఆర్డినెన్సులను ఉపసంహరించుకోవాలని అఖిలభారత విద్యార్థి సమాఖ్య వెంకటగిరి శాఖ ప్రభుత్వాన్ని డిమాండు చేసింది.

తమ డిమాండుపై ఎ. ఐ. యస్ఓఫ్ నాయకత్వంలో రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న ఆందోళనలో భాగంగా వెంకటగిరి మండలాధికారికి మెమోరాండం సమర్పించారు. తమ డిమాండ్ల సాధనకు ఎటువంటి పోరాటానికైనా విద్యార్థులు సన్నద్ధంగా వుండాలని శాఖా సమాఖ్య కార్యదర్శి శ్రీ జి. జగదీశ్వర్, అధ్యక్షులు శ్రీవెంకట కృష్ణయ్య. పట్టణ సమితి సభ్యులు శ్రీయుతులు యస్. నాగేశ్వరరావు. కె. సత్యనారాయణరాజు విద్యార్థులను కోరారు. (వి)

వెంకటగిరిలో యువతులకి జరిమానా

వెంకటగిరి జూలై 15: అసభ్యకరమైన లైంగిక విన్యాసాలతో దారినపోవు వారిని ఆకర్షించిన ఐదుగురు యువతులకు వారిచెంతనవున్న పలో యిదువురు విటులను సబ్‌ఇన్‌స్పెక్టరు శ్రీ షేకుకాదర్ బాషా విచారించి కోర్టులో కేసుదాఖలు చేయగా ముగురు మేజిస్ట్రేట్ శ్రీ యస్. వేదనా యుగమూర్తి ఒక్కొక్కరికి ఎది రూపాయలు చొప్పున జరిమానా విధించారు

గార్లదిన్నెలో 20 మంది మట్కా జూదరుల అరెస్టు

అనంతపురం. జూలై 15: ఇక్కడికి 15 కిలోమీటర్ల దూరంలోని గార్లదిన్నె గ్రామంలో అనంతపురం పోలీసులు అకస్మాత్తుగా దాడిచేసి మట్కాజూదం నిర్వహించే ప్రధానవ్యక్తులతో పాటు మరో 19 మందిని అరెస్టు చేయగా వారి వద్ద వ్యయం చేసిన డబ్బుతో పాటు 74 వేలరూపాయలు కూడా పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

సీమరు నుంచి సరకు దింపే సౌకర్యం లేని స్థితి

బందరు జూలై 15: యిక్కడి రేవుకు సౌదీ అరేబియా నుండి దాదాపు చెందిన స్టీమరు 25వేల టన్నుల ఎరువులో 10వ తేది రాత్రి చేరింది. అయితే ఈ ఎరువులు దిగుమతి కార్యక్రమం యింకా ప్రారంభించలేదు. జులాయి 20వ తేదీ కడవాలనే దిగుమతి ఎలా ప్రారంభిస్తారని తెలిసింది

ఈ స్టీమరు రావలసిన తేది 20 అని అయితే ముందే ముందుగానే వచ్చింది. కృష్ణపట్నం రేవులో దిగుమతికి ప్రయత్నాలు జరిగాయట గాని. అక్కడి గిడ్డంగుల సదుపాయం లేనందున ఇటుమీంచి యిక్కడకు వచ్చింది. 20వ తేదికి రావలసిన ఈ ఓడ ముందుగా రావటంతో దిగుమతులకు కావలసిన కార్మికులు సంసిద్ధంగా లేరట. సదుపులు తెలపేవి పడవలు 25వ అన్నీ మరమ్మతుల్లో వున్నాయని. ఎక్కడ రోజులకు రెండు మీటరు సంసిద్ధం అవుతాయని. ఈ పరిస్థితిలో ఈ స్టీమరు నుండి సరుకు దిగుమతికి కావలసిన రేవులు తయారుచేసే ప్రయత్నాలు జరుగుతున్నాయని. స్టీమరు వచ్చేవరకూ కార్మిక వర్గానికి ముందుగా తెలియనందున కార్మికులకు వ్యవసాయం ఎడలను వెళ్ళిపోయి వెళ్ళిపోయారట

కాకినాడ నుండి ప్రైవేటు పడవలు రప్పించి స్టీమరు నుండి సరుకు దిగుమతి చేయాలని షిప్పింగ్ ఏజంట్లు ప్రయత్నిస్తున్నారట

రేవులోని కార్గో షెడ్డులు దురదృష్టం లయ్యారనే సరుకును స్టీమరును దిగుమతి ప్రారంభించాలని కార్మికవర్గం ఎట్టుదిలో వుంది.

మాచర్ల బస్‌డిపోనుండి అదనపు బస్ సర్వీసులు

మాచర్ల, జూలై 15: ఇక్కడి ఆర్. టి. సి. డిపోకి అదనపు బస్సులు రానున్నట్లు. ప్రస్తుత సర్వీసులకన్నా కొన్ని బస్సులు సర్వీసులు పెంచినట్లు డిపో మేనేజర్ శ్రీ ఆర్. హరిరావు తెలిపారు.

ఈ నెలలో అదనంగా రెండు సెమీ లక్జరీ బస్సులు వస్తున్నాయని. ఈ 6 నెలలో మొత్తం 28 బస్సులు కొత్తగా ఈ డిపోకు వచ్చాయని చెప్పారు ప్రస్తుతం 53 బస్సులు ఈ డిపోలో పనిచేస్తున్నాయని అన్నారు. గుంటూరుకు రోజు 13సర్వీసులు నడుపుతున్నామని. ఇప్పుడు అదనంగా 2 సర్వీసులు ప్రారంభించినట్లు ఆయన చెప్పారు.

గురజాలు, నరసరావుపేటకు నైట్ సర్వీసులనుకూడా ప్రవేశపెట్టామని చెప్పారు దుర్గాసిమెంట్స్ కార్మికుల సౌకర్యార్థం పొందుగల. చిత్రపాలెం గ్రామాలకు షటిల్ సర్వీసు ఏర్పాటు చేశామని చెప్పారు

స్థానిక పి. టి. యు. టి. వద్దుపాపు వెంకటరావుగారు డిపో గ్యారేజి ఏర్పాటు చేయటానికి 4 ఎకరాల స్థలాన్ని ఎంపిక చేసామని శ్రీ హరిరావు తెలిపారు. (క)

బాపట్ల బస్‌డిపోలో ఎస్. టి. యు. సి. సంఘం

బాపట్ల. జూలై 15: ఇక్కడి ఆర్. టి. సి. డిపోలో ఎస్. టి. యు. సి. సంఘం ఏర్పడింది. సంఘ అధ్యక్షులుగా యస్. ఎస్. ఎం. ఖాదర్ ఉపాధ్యక్షులుగా యస్. ఎస్. ఎం. ఖాదర్ ఉపాధ్యక్షులుగా యస్. ఎస్. ఎం. ఖాదర్ కార్యదర్శిగా యస్. ఎస్. ఎం. ఖాదర్ ఎన్నికయ్యారు. (క)

భారతీయ రిజర్వు బ్యాంకు

స్వర్ణోత్సవాలు

ప్రత్యేక స్మారక నాణాలు–1985

100-Rupee
50% Silver 44 M.M. 35 g.

10-Rupee
Cupro-Nickel 39 M.M. 25 g.

2-Rupee
Cupro-Nickel 31 M.M. 12.5 g.

50-Paisa
Cupro-Nickel 24 M.M. 5 g.

ప్రమాణపు నాణాలు

నాలుగు నాణాల సెట్ : రూ. 100, రూ. 10, రూ. 2, 50 పైసలు గల నాలుగు నాణాల సెట్టు ఖరీదు రూ. 500/-. పేకింగ్, ఇన్సూరెన్సు, పోస్టు ద్వారా వంపే ఖర్చులకు రు. 20/- అదనం.

రెండు నాణాల సెట్ : రూ. 100/- ఒకటి రూ. 10/- ఒకటి గల రెండు నాణాల సెట్టు ఖరీదు రు. 400/-. పేకింగ్, ఇన్సూరెన్సు, పోస్టు ఖర్చులకు రూ. 20 అదనం.

ఒక నాణెం : ప్లాస్టిక్ బాక్సులో ఎంపే ప్రతి ఒక్కొక్క రు. 100/-ం నాణెం ఖరీదు రు. 325/-. పేకింగ్, ఇన్సూరెన్సు, పోస్టు ఖర్చులకు ఒక నాణానికి రు. 20 నాలుగు నాణాల వరకు రు. 40 అదనం.

చెలామణిలోని నాణాలు : రూ. 100 ఒకటి, రూ. 10 ఒకటి గల రెండు నాణాల సెట్టు ఖరీదు రూ. 250/-. ఒక్క రు. 100 ల నాణెం ఖరీదు రు. 200, ఒక్క రు. 10 ల నాణెం ఖరీదు రు. 50, పేకింగ్, ఇన్సూరెన్సు పోస్టుల ఖర్చులకు 4 నాణాలు లేదా రెండు సెట్లకు రు. 20 అదనం. 5 నుండి 10 నాణాలు లేదా 3 నుండి 5 సెట్లకు రు. 40 అ

మద్రాసు మార్కెట్

నూనె ధర పెరుగుదల

మద్రాసు, జులై 15: గత వారం రోజులలో క్వింటాలు రు 1410 లు ఉన్న వేరుసెనగనూనె ఈ వారం ఆరంభంలో రు. 1400 లు (వన్నులదనం) ఉంది. వారం మధ్యలో రు. 1440/1450 లకు పెరిగింది. రాష్ట్రంలో జుకు వర్షాలు లేక బొంబాయిలో నూనె ధరలు స్థిరంగా ఉండడం ఇక్కడ ధరల పెరుగుదలకు కారణంగా భావించవచ్చు.

గురువారం ధర రు. 1460 లు. శుక్రవారం రు. 1470 లు (వన్నులదనం) ఉంది. అమ్మకందారు పేచీ చూడాలి అనే వైఖరి అవలంబిస్తున్నారు. గత్యంతరం లేక వేరుసెనగ నాట్లు సరిగా జరగడం లేదు. బొంబాయిలో ధరల పెరుగుదలకు ప్రధాన కారణమిది. బొంబాయి మార్కెట్టుకు దీటుగా ఇక్కడ కూడా ఈ వారం నూనె ధర క్వింటాలుకు రు. 80 లు పెరిగింది. శనివారం మధ్యాహ్నం ధర రు. 1480లు ఉంది.

ఇటీవల తమిళనాడులో చెదురుమదురుగా వానలు పడడం శీతాకాలం వేరుసెనగ నుంచి నాట్లకు అనువుగా ఉంది.

గత వారాంతంలోపలనే ఈ వారం ఆరంభంలో సోమవారంనాడు వేరుసెనగ రాకడ 200 లు అన్నులుంది. వారం మధ్యలో 250 లు అన్నులకు పెరిగి, వారాంతంవరకు అలాగే నిలిచింది. మరు వారంనాడు వచ్చిన సరుకు అంతా 80 కి. మీ ఇస్తా రు. 540 లు ధరకు అమ్మబడినట్లు తెలిసింది. సోమవారం ధర క్రిందట వారాంతంలో పలికే రు. 5.10లు ఉంది. మంగళవారం రు. 5-30 లకు బుధవారం రు. 5.40లకు పెరిగింది. గురువారం రు. 5.30లకు తగ్గి శుక్రవారం కూడా అదేధరలో ఉంది.

అయితే ఈ వారం ఆరంభంలో గత వారాంతంలోపలనే క్వింటాలు రు. 900లు (వన్నులదనం) ఉంది. వారంమధ్యలో క్వింటాలు రు. 910/920వరకు పెరిగింది (వన్నులదనం) గురువారం రు. 920 లు ఉంది. శుక్రవారంకూడా అదే ధరఉంది. శనివారం ధర రు. 920 లు.

మద్రాసు మార్కెట్

మద్రాసు, జులై 15: గత వారం మార్కెట్టు ధరలు ఈ విధంగా ఉన్నాయి:—

వెల్లూరు-కొత్తవి (7532)	రూ	295_300
ఆంధ్ర మసూరి (100 కే జి)	రు	435-440
బిల్లర (కే.జి.)	రూ.	4.20_4.50
ఉప్పుడుబియ్యం		(క్వింటాల్)
ఆంధ్రమసూరి	రూ.	320
అక్కుపప్పు.	రూ.	305_310
బిల్లర కే.జి.	రూ.	3.10_4.30
ముతక ధాన్యాలు		
సజ్జ క్వింటాలు	రూ.	208_210
రాగి క్వింటాలు	రూ.	197
శనగలు (బిల్టీ)	రూ.	465
	రెడి	490_500
శనగపప్పు (బిల్టీ)	రూ.	560
	రెడి	602_625
బిల్లరధర కిలో	రూ.	6_60
బఠాణీ (బిల్టీ)	రూ.	450
	రెడి	510_520
కందులు క్వింటాలు.(బిల్టీ)	రూ.	350
	రెడి	380
కందిపప్పు	రూ.	500_630
బిల్లరధర	రూ.	8.00_6.80
మినుము (బిల్టీ)	రూ.	460
	రెడి	470_480
మినుపప్పు.	రూ.	540_720
బిల్లరధర కిలో	రూ.	7.00_7.20
పెసలు (బిల్టీ)	రూ.	530
	రెడి	560_575
పెసరపప్పు క్వింటాలు	రూ.	750_760
బిల్లర కే.	రూ.	7.80
మినుము (దాంబాన్) క్వింటాలు	రూ.	1600_1800
పాలి		1700_1750
బిల్లరధర కే.	రూ.	19_00_20_00
ధనియాలు: గుంటూరు.		
క్వింటాలు	రూ.	920_950
గుంటకల్లు	రూ.	850_900
బిల్లర ధర కిలో	రూ.	11.12
వెల్లుల్లి క్వింటాలు	రూ.	290_350
బిల్లర ధర కిలో	రూ.	4.00_5.00
చింతపండు క్వింటాలు		
1983 (ప్రత్యేక శ్రేష్టం)		950_1000
1వ రకం	రూ.	850_870
రెండవ రకం	రూ.	750_800
1984 మొదటి రకం	రూ.	750_800
రెండవ రకం	రూ.	650_700
1985 మొదటి రకం	రూ.	1000_1050
రెండవ రకం	రూ.	900_950
మూడవ రకం	రూ.	750_800
బిల్లర ధర కిలో	రూ.	10.00_11.00
బెల్లం క్వింటాలు (ప్రత్యేక శ్రేష్టం)	రూ.	410_430
మొదటి రకం	రూ.	390_400
రెండవ రకం	రూ.	380_385
బిల్లరధర కే.జి.		4.25_4.50
గోధుమరంగు పంచదార క్వింటాలు		
మొదటి రకం	రూ.	345_360
రెండవ రకం	రూ.	300_340
కుంకుమపువ్వు క్వింటాలు		
మొదటి రకం	రూ.	1350_1400
రెండవ రకం	రూ.	1200_1250
బిల్లర పసుపు	రూ.	15
సేలం	రూ.	1600
ఈ రోడ్	రూ.	1550
బిల్లరధర(కిలో)	రూ.	17.00_19.00

మార్కెట్ ధరలు

మద్రాసు మార్కెట్

మద్రాసు, జులై 15.

వేడుకనగ గింజ	690_00
వేడుకనగ నూనె	1450_00
వేడుకగగ పిండి	168_00
కొబ్బరినూనె (16.6 కె.జి.)	375_00
నువ్వుల నూనె	1900_00

బొంబాయి మార్కెట్

బంగారం	2120_00
వెండి	3820_00

వెండి, బంగారం ధరలు

	రు. పై
బంగారం 10 గ్రాములు	2195_00
వెండి (కిలో)	3930_00
10 గ్రాములు	40_40
22 క్యారెట్ల బంగారం	207_00

వివాహం

మద్రాసు: శ్రీ రాధాస్వామి పుత్రుడు చి॥ నరసింహన్‌కి శ్రీ అల్ నారాయణన్ (జాంబియా) పుత్రిక చి॥ కు॥ మాలతిని ఇచ్చి ఈనెల 12న ఇక్కడి మాంబలం రోడ్‌లోని పద్మదు సంగీత సభ హాలులో వైభవంగా వివాహం జరిగింది.

వీరాల కాస్కో పాలిటన్ క్లబ్‌నందు జరిగిన ప్రకాశంజిల్లా 13వ వటర్ బాడ్మింటన్ ఛాంపియన్‌షిప్ పోటీలలో విజేతలకు బహుమతులందజేస్తున్న మాజీ శాసన సభ్యులు శ్రీ మద్దుకూరి నారాయణ మెడ్ సింగిల్స్ విన్నర్ శ్రీ టి. ఎస్ చక్రవర్తి బహుమతిని అందుకుంటున్న దృశ్యం.

రాజేంద్ర - అలిమాదేవిల ప్రతిభ

విజయవాడ, జులై 15: కృష్ణాజిల్లా షటిల్ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్ పోటీలలో విజయవాడకు చెందిన రాజేంద్ర కుమార్, అలిమాదేవి ప్రతిభావంతంగా ఆడి విజయాన్ని సాధించారు. మూడు పోటీలలో ఛాంపియన్ షిప్ సాధించడం విశేషం.

పురుషుల సింగిల్స్‌ఫైనల్స్‌లో రాజేంద్ర కుమార్ 15-8 15-8 తేడాతో ఎ.వి.కె మోహన్‌ను ఓడించాడు. డబుల్స్‌లో రాజేంద్రకుమార్, ఎ.వి.కె. మోహన్‌లు 18-17 4-15. 15-10 తేడాతో రంజన కుమార్ రాయ్, రంగనాథ్‌ను ఓడించారు.

డాబుల్ సింగిల్స్‌లో వి.వి. రెడ్డి 15-6, 15-6 తేడాతో గోపికృష్ణను ఓడించాడు. డాబుల్సు (18 సం॥) సింగిల్స్ ఫైనల్స్‌లో నాగేంద్రబాబు 15.7 15-4 తేడాతో అంబోని రాజాబాబు ఓడించాడు.

వెటరన్స్ సింగిల్స్ ఫైనల్స్‌లో గం॥ బంగారురాజు వర్మ సుందరరావుపై గెలుపొందాడు. బాలికలు (18 సం॥లోపు) ఫైనల్స్ లక్ష్మి గౌరి 12-10. 11-6 తేడాతో అలివేలిపై ఓడించింది.

మిక్స్‌డ్ డబుల్స్ ఫైనల్స్‌లో రాజేంద్ర కుమార్, అలిమాదేవి 15-3 8-15. 15-1తో రంగనాథ్, లక్ష్మీగౌరీలపై గెలుపొందారు.

ఎక్కువగా పురుషుల్లో ఆస్త్మా

న్యూఢిల్లి జులై 15: రాజధానిలోని పట్టణ ప్రదేశాల్లో నివసించే స్త్రీలకన్నా పురుషులకు ఆస్త్మా వచ్చే అవకాశం ఎక్కువగా ఉందని ఒక పరిశోధనలో తేలింది.

ఢిల్లీలోని పట్టణ, గ్రామీణ ప్రదేశాలలోని 200 మంది ఆస్త్మా రోగులను రాతి వైద్యులు కళాకాల అధ్యక్షుడు డా. బి. కిల్. ఇన్నా పరిశీలించిన మీదట 64 శాతంమంది పురుషులు, 36 శాతం మహిళలు వ్యాధికి గురిఅయి ఉన్నట్లు తేలింది.

అధిక వాయు కాలుష్యం కారణాన గ్రామీణ ప్రదేశాలలోకన్నా పట్టణ ప్రదేశాలలో వ్యాధి ఎక్కువగా ఉన్నట్లు కూడా తేలింది. పరిశీలింపబడిన వారిలో 77 మంది పట్టణవాసులు, 23 మంది గ్రామ ప్రదేశ వాసులు

తల్లిదండ్రులకు ఆస్త్మాఉంటే పిల్లలకు కూడా ఆస్త్మా వచ్చే అవకాశం 45-50 శాతం ఉంది. అయితే తల్లిదండ్రులలో ఒక్కరికి మాత్రమే ఆస్త్మాఉంటే పిల్లలకు వచ్చే అవకాశం 30 శాతం మాత్రమే ఉంది

తల్లిదండ్రులలో ఏ ఒకరికి ఆస్త్మా లేక పోయినా, వారిద్దరిలో ఏ ఒక్కరి పూర్వీకులకయినా ఉంటే పిల్లలకు 10 నుండి 20 శాతం వరకు ఆస్త్మా వచ్చే అవకాశం ఉంది.

ఈసంవత్సరం మార్చిలో ఇక్కడిదూరంలో జరిగిన 20వ నేపాల్ వైద్య సమ్మేళనంలో డా. ఇన్నా తమ పరిశోధన సమర్పిస్తూ, ప్రపంచంలో మొదటిసారిగా 6 నెలలోపు పిల్లలకు ముగ్గురికి ఆస్త్మా ఉండడం గమనించామని అన్నారు. పిల్లలకు ఆస్త్మారాదు అనే మామూలు నమ్మకానికి ఇది విరుద్ధంగా ఉంది.

ఉయ్యూరు రోటరీ వార్షిక సమావేశం

ఉయ్యూరు, జులై 15: ఉయ్యూరు రోటరీ క్లబ్ వార్షిక సమావేశం. స్థానిక శ్రీ రామకృష్ణా రిక్రియేషన్‌క్లబ్ ఆడిటోరియంలో క్లబ్ అధ్యక్షులు శ్రీ అన్నే హనుమంతరావు అధ్యక్షతన జరిగింది. ముఖ్యఅతిథిగా స్థానిక శాసన సభ్యులు రోటేరియన్ శ్రీ అన్నే బాబూరావు విచ్చేశారు.

జి. జి. ఆర్. శ్రీ కె. వి. నరసింహారావు, శ్రీ వి. ఆర్ కె ప్రసాద్, క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులు శ్రీ ఇంజేటి జగన్నాథరావులు ఉయ్యూరు రోటరీ క్లబ్ ఎల్లప్రాంతమైన దున్న గ్రామంలో 10 సంవత్సరాల క్రితం స్థాపించబడి అనతి కాలంలో ఒక విష్ట క్లబ్‌గా తయారయిన దని శాఘించారు.

స్థానిక పత్రికా విలేకర్లు శ్రీ పురి రంగారావుని, శ్రీ దాసరి అప్పాలస్వామిని ఎం. ఎల్. ఏ. శ్రీ అన్నే బాబూరావు ద్వారా సత్కరించారు. రోటరీ కార్యదర్శి శ్రీ యం యం. హక్ రోటరీ సేవాకార్యక్రమాలను వివరించగా, క్లబ్ ఉపాధ్యక్షులు శ్రీ కంతేటి లక్ష్మణస్వామి వందనసమర్పణ చేశారు.

నూతన కార్యవర్గం

ఉయ్యూరు రోటరీక్లబ్‌కు 1985-86కి ఈ క్రింది నూతన కార్యవర్గం ఎన్నికయ్యారు అధ్యక్షులు శ్రీ యస్. యస్. చంద్రశేఖరరావు అడిషనల్ డైరెక్టర్ శ్రీ ఎ ఆర్. కె. వర్మ, ఉపాధ్యక్షులు శ్రీ కంతేటి లక్ష్మణస్వామి. కార్యదర్శి శ్రీ యం. యం. హక్. సహాయ కార్యదర్శి శ్రీ యస్. వి. జి. ప్రసాద్, కోశాధికారి శ్రీ వి. నాగభూషణరాజు. సార్జంట్ యట్ హారమ్సు శ్రీ మిక్కిలినేని బుచ్చిబాబు ముఖ్యసంహాదారు శ్రీ ఇంజేటి జగన్నాథరావు. అడిషనల్ డైరెక్టర్ డాక్టర్ రవి చంద్రశేఖర్, కమ్యూనిటీ డైరెక్టర్ శ్రీ డి. చక్రవర్తి, ఇంటర్‌నేషనల్ సర్వీసు డైరెక్టర్ ఎం. రామమోహనరావు. యూత్ డైరెక్టర్ శ్రీ డి. జె. వి. వినయకుమార్. (క)

కలకత్తా జులై 15 ఇక్కడ విమాన దుర్ఘటనలో క్రితం రాత్రి పొద్దుపోయిన తరువాత సుమారు 12 లక్షల విలువచేసే బంగారాన్ని కస్టమ్స్ అధికారులు స్వాధీనపరచుకున్నారు.

తిరుపతిలో బ్లూఫిల్ములు ప్రదర్శిస్తున్నవ్యక్తి అరెస్టు

తిరుపతి, జులై 15: అశ్లీల చిత్రాలను (బ్లూఫిల్ములు) ప్రదర్శిస్తున్నారనే అరోపణపై పోలీసులు రు 12న ఒకవ్యక్తిని అరెస్టు చేశారు. దీనితో సంబంధమున్న పోలీసుస్టేషనుకు యజమాని, ఎలక్ట్రికల్ సామాన్లు అమ్మేదీంద పరారీలో వున్నాడు వారికోసం పోలీసులు గాలిస్తున్నారు ఇక్కడి మెయిన్ స్ట్రీట్‌లోని ఒక ఇంటి మొదటి అంతస్థులో వీడియో ప్రదర్శిస్తున్నట్లు తెలుస్తున్నది. సమాచారం అందిన వెంటనే పోలీసులు ఆ ఇంటిపై దాడిచేసి రెండు క్యాసెట్లను, వీడియో క్యాసెట్ రికార్డర్‌ను స్వాధీనం చేసుకొని ఒక వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. (క)

విజయనగరంలో ప్రాంతీయ ట్రైలరింగ్ కేంద్రం

విజయనగరం జులై 15: సాంఘిక సంక్షేమశాఖ రు 1.76 లక్షల వ్యయంతో చేపట్టిన ప్రాంతీయ కుట్టు (ట్రైలరింగ్) కేంద్రానికి జిల్లా కలెక్టరు శ్రీ పి. శ్యామ్ రావు ఈ 16న ప్రారంభోత్సవం చేశారు. షెడ్యూలు కులాల పిల్లలకు కుట్టులో శిక్షణ నిచ్చేందుకు మెదక్, కరీంనగర్, విజయనగరంలో మూడుప్రాంతీయ కుట్టు కేంద్రాలను ఎటిఆర్‌డి మంజూరు చేసిందని అయన తెలియజేశారు. సాంఘిక సంక్షేమశాఖ హాస్టళ్ళలోను, ఆశ్రమ పాఠశాలలోను వున్నవారికి దుస్తులను ఈ కేంద్రాలనుంచి తయారుచేసి పంపుతారని అయన పేర్కొన్నారు

ఒక్కొక్క బ్యాచ్‌లో 20 మంది షెడ్యూలుకులాల మహిళలకు ట్రైలరింగ్‌లో శిక్షణ నిస్తారు ఒక సంవత్సరం పాటు యిచ్చే ఈ శిక్షణాకాలంలో నెలకు 100 రూపాయలు స్టైపండుగా యిస్తారు. ఈ ట్రైలరింగ్ కేంద్రం నిర్మాణానికి లక్ష రూపాయలు వెచ్చించినట్లు కలెక్టరు తెలియజేశారు. (క)

చిత్రసమీక్ష

శిక్ష

అగ్రహారాన్ని సత్యాగ్రహంగా మార్చుకున్నవారు ఎదుట వ్యక్తి ఎంతటి దుర్మార్గుడయినా హృదయం లేని రాచమార్గాలోనైన బమిలి, పన్నాగాలపం చేయని నిరపరాధ మూరక తప్పదు, కలికాలం సరిగా సుడుగులాంటి ఒక వ్యక్తి మూలంగా చెయ్యని నేరానికి "శిక్ష" పొంది, ఆ వ్యక్తిని మానసికంగా "శిక్షించి" ఆఖరిలో మార్చు తెచ్చిన ఒక ఇల్లాలి కథ శ్రీ సారథీ స్టూడియోస్, ఎ. వి. యం. ప్రొడక్షన్స్ వారి "శిక్ష" చిత్రం. ఈ చిత్రంలో కథను, సంభాషణలను, నటనను ఎక్కువ ప్రాముఖ్యం వుంది యువ దర్శకుడు నరసింహారావు రేలంగి అనూరాధ రమణన్ కథను ప్రేక్షకుల హృదయాలకు హత్తుకుపోయే విధంగా చిత్రీకరించారు ముఖ్యంగా చిత్రం ద్వితీయార్థం ప్రేక్షకుల మనస్సుపై ఎక్కువ ముద్ర వేస్తుంది

చిత్రంలో కొంత కథ ఇది అందరికీ కొత్తగా వచ్చిన పూజారిగారి భార్య లక్ష్మీ అందమూ, గుణమూ వున్న ఇల్లాలు, సుందు. మగువలలో బాలేసుం చేసే సంపన్న యువకుడు దాక్షిప్రసాద్ ఆమెమీద కన్నువేస్తాడు. ఒక రోజు పట్టణంలో భాగ్యలక్ష్మిని ఆమె ఇంట్లో బలవంతంగా అనుభవిస్తాడు. తర్వాత తలవాలీని బయటకు వెళ్ళనీకి ఎదురుగా పూజారి ప్రత్యక్షమవుతాడు ఇక మన్నేసే కలిసి జీవించడం అసంభవం అంటూ పూజారి భార్యను వదిలిపెట్టి వెళ్ళిపోతాడు అర్థాంతర్యం చేసుకోబోయిన భాగ్యలక్ష్మిని నీకు నిజాయితీకి జాలి పడి పెంచిన హెడ్ కానిస్టేబుల్ అర్జాసందం అడుకుంటాడు. అతడి ప్రేరణతో భాగ్యలక్ష్మి నేడుగా ఆర్జ యింట్లోనే మకాం పెట్టి సత్యాగ్రహం ప్రారంభిస్తుంది...

భాగ్యలక్ష్మిగా సుహాసిని నటన అన్ని పాత్రధారులకు ముఖ్యంగా మహిళలను విశేషంగా ఆకట్టుకుంటుంది సుహాసినికి ఈ చిత్రం నుంచి పేరు తెచ్చి పెడుతుంది. ఆర్జ ఇంట్లో ఆర్జిని "ఒక దీపాన్ని ఆర్పి మూడు దీపాలను వెలిగిస్తున్నావ్. ఆరిపోయిన దీపాన్ని మాత్రం ఎప్పటికీ వెలిగించలేవ్" అన్న సన్నివేశంలోను చివరలో భర్త తన కోసం వచ్చినప్పుడు మీ భార్యగా బ్రతకడం కన్నా, అతని పిడికిలిగా రాలిపోతాను, కాలిపోతాను" అన్న సన్నివేశంలో ఆమె నటన ప్రశంసనీయంగా వుంది. ఆర్జిప్రసాద్‌గా శరత్ బాబు ఆ పాత్రకు ప్రాణం పోశాడు ఈ పాత్రను శిరస్సుపాటు తప్ప మరొకరు పోషించలేదు అన్నట్టుగా ఆయన నటించాడు

పూజారిగా చంద్రమోహన్. అత్మానందంగా సత్యనారాయణ రాణించాడు నాబూడిదఅందూ సుత్తిపీరప్పరావు ఉద్యోగాలుపోయిన దరణం, మునసబులుగా పద్మనాభం, పి ఎల్. నారాయణ కాలేజీ పాన్ని కలుగజేస్తారు., రజని. రాజేష్ లపై చిత్రీకరించిన యుగళగీతాలు కథకు వేగవేగ చేస్తాయి.

ఆచార్య ఆత్రేయ సంభాషణలు చిత్రానికి మంచిజీవంచేకూర్చాయని చెప్పవచ్చు ద్వితీయార్థంలో చిత్రానికి ఈ సంభాషణలే ఆయువుపట్టు. మహదేవన్ సంగీతం. గోపాలరెడ్డి ఫొటోగ్రఫీ సమకూర్చారు

కథను ఉహించని రీతిలో ముగింపు ఇవ్వడంలో దర్శకుడు మంచి సాహసం ప్రదర్శించారు. పి. శశిభూషణ్ నిర్మించిన ఈ చిత్రాన్ని నవయుగ వారు ఆంధ్రలో విడుదలచేశారు కథ, నటన మూలంగా మహిళలను ఈ చిత్రం బాగా ఆకర్షిస్తుంది

—వి. ఆర్.

కట్టుదిట్టంగా పాఠశాలల ఆరోగ్య పథకం అమలు

హైదరాబాద్, జులై 15: రాష్ట్రంలో 10 లక్షమంది ప్రాథమిక పాఠశాలల బాలల ఆరోగ్య ప్రమాణం పెంపుదలకు దృష్ట్యా పాఠశాలల ఆరోగ్య సేవల కార్యక్రమాన్ని కట్టుదిట్టం చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది.

1985-86 విద్యాసంవత్సరంలో కార్యక్రమం అమలు సందర్భంగా ఉచిత నిమిత్తం ప్రభుత్వం రు. 3.01 కోట్లు మంజూరు చేసింది.

పాఠశాలల ఆరోగ్య పథకంలో లక్ష్యం సాధనకు ఒక సమగ్ర పథకాన్ని రూపొందించారు ఆరోగ్యాన్ని పెంపుచేయడం, రోగాలు రాకుండా అరికట్టడం రోగాలను ప్రారంభ దశలోనే గుర్తించి దానికి చికిత్స చేయడం వంటివి ఈ కార్యక్రమంలో భాగాలుగా ఉన్నాయి.

పాఠశాల విద్యార్థులను, ఉపాధ్యాయుని ముందుగా వైద్య పరీక్ష చేయాలి. ఇది పాఠశాలవారు చేస్తారు. దాన్నుంచి 6 వస్తాయి. రెండవ వైద్య పరీక్ష చేస్తారు

అంటువ్యాధులు వ్యాపించకుండా ముందు జాగ్రత్తలు తీసుకుంటారు. చిన్న చిన్న రోగాలకు చికిత్స చేయడం ప్రాథమిక చికిత్స వంటివి చేస్తారు

ఒకటవ తరగతి నుంచి 5వ తరగతి వరకు చదివే ప్రతి విద్యార్థికి ఆరోగ్యానికి సంబంధించిన ఒక రికార్డు యిస్తారు ఆ విద్యార్థి వివరాలు, రోగాలు రాకుండా అతనికి తీసుకోవలసిన జాగ్రత్తలు, పిల్లలు ఆరోగ్యం ఏమైన అంటువ్యాధులు వచ్చాయా మొదలయిన వివరాలు రికార్డులో వున్నాయని ఆ ప్రకటన తెలియజేసింది.

మాస్కో యువజనోత్సవాలకు 500 మంది భారత్ ప్రతినిధులు

న్యూఢిల్లి, జులై 15: జులై 27వ మాస్కోలో ప్రారంభం కానున్న 12వ ప్రపంచ యువజనోత్సవాలలో భారతదేశం నుంచి 500 మంది ప్రతినిధులు పాల్గొంటారని ఎ.ఐ.వై.ఎస్. ఒక పత్రికా ప్రకటనలో తెలియజేసింది.

భారతదేశం నుంచి ఇంత పెద్దయెత్తున ప్రతినిధులు పాల్గొనడం ఇదే ప్రథమం అని, రం ఉత్సవాలలో ప్రత్యేక అతిథులుగా శ్రీ శ్రీనివాసన్ గుణంలో పాల్గొంటున్నారని మద్రాసులో జరిగిన ఒక ఇంటర్వ్యూలో ఎ.ఐ.వై.ఎస్. తెలియజేసింది శ్రీ గుణంలకు అంతర్జాతీయ యువజనోద్యమంతో సన్నిహిత సంబంధాన్నాయని ఆ ప్రకటన తెలియజేసింది.

అద్దంకిలో పట్టపగలు దోపిడి

ఒంగోలు, జులై 15: అద్దంకిపట్టణంలో రామనగరంలో ఆదివారం మధ్యాహ్నం దాదాపు రెండున్నర-మూడు గంటల మధ్య కోమటిగుంట చెన్నయ్య అనే వ్యక్తి ఇంట్లో నలుగురు దుండగులు వేటకొడవళ్ళు ఉన్న ముగ్గురు గుర్తుతెలియని వ్యక్తులు కత్తులతో ప్రవేశించి ఇంట్లోఉన్న పెట్టెను తీసుకుపోకుండగా బయటపంచలో పడుండి పిడస్తున్న కోడలు నారాయణమ్మను పెడ్డెతగలగా కోడలు నిద్రలేచి అడువలోగా ఆమె మెడ పిసికి కత్తితో కొట్టి ఆ ప్రక్కనే నిద్రపోతున్న నారాయణమ్మ తర్వాత పిన్నకేశవరావును కత్తితో కొట్టగా అతనికి కంఠం మీద దెబ్బతగలడంతో మాట లేకుండా పడిపోయాడు.

వారిద్దరిని దగ్గరలో ఉన్న ఒక ప్రయివేట ఆసుపత్రిలో చేర్చారు.

ఎంత సొమ్ము పోయిందోకూడా సరిగా తెలియరాలేదు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు. (కం)

తిరుమల సత్రంలో యువకుని ఆత్మహత్య

తిరుపతి జులై 15: తిరుమల దేవస్థానం సత్రం గది ఒకదానిలో స్పృహ కోల్పోయి పడివున్న 25 ఏళ్ళ యువకుడు ఈ ఉదయం ఆసుపత్రిలో మరణించాడు.

గతరాత్రి బలవంతంగా సత్రం గది తలుపులు తెరిచి చూడగా ఆ యువకుడు అపస్మారకంలో వున్నాడని, వెంటనే అతన్ని ఆసుపత్రికి తరలించగా ఈ ఉదయం మృతి చెందాడని పోలీసులు పేర్కొన్నారు. అతను నిద్రమాత్రలు వేసుకున్నాడని పోలీసులు వివరించారు.

తిరుమలలో 14 మంది అరెస్టు

కోడిగ్రుడ్లు, మాంసం తీసుకువస్తున్న 14 మందిని నిన్న తిరుమలలో పోలీసులు అరెస్టు చేశారు

ప్రసిద్ధి పొందిన శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ పవిత్రతను కాపాడేందుకు తిరుమలలో మాంసాహారాన్ని, మద్యపానాన్ని నిషేధించారు.

వ్యవసాయాభివృద్ధిసంస్థ అధ్యక్షులుగా రామస్వామి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జులై 15: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయాభివృద్ధి సంస్థ అధ్యక్షులుగా డాక్టర్ టి. వెంకటస్వామిని రాష్ట్ర ప్రభుత్వం నియమించింది.

శాసన సభ్యులు సర్వశ్రీ ఎం. లక్ష్మణరావు (సోలంగిరి), ఎం. వీరారెడ్డి (బద్వేలి), కె. బలరామకృష్ణమూర్తి (మదనపల్లి), టి. వెంకటరావు (హైదరాబాద్) ఎం నరసింహులు (ఆలేరు)లను ఈ సంస్థ డైరెక్టర్లుగా, ఎయిమ్ స్టూడియోస్ డైరెక్టర్ రోడ్డు పద్మనాభ వర్మ నియమించింది.

మహిళా లోకానికి విజ్ఞప్తి

శ్రీ సారథీ స్టూడియోస్ ద్వారా లోగడ రాధా కళ్యాణం... పెళ్లి చూపులు... మూడుముళ్లు... అమ్మాయి లూ ప్రేమించండి ... మొదలైన చిత్రాలన్నీ స్త్రీలను విశేషంగా ఆకర్షించిన మాట వాస్తవమే అయినా ... మా నూతన చిత్రం ... శిక్ష మహిళా లోకంలో ఇంత సంచలనం తెస్తుందని మేము ఊహించలేదు !

ముఖ్యంగా ... చిత్రం ముగింపును చూసి మహిళలంతా హర్షించడం ... నిజంగా ఆనందదాయకం ! స్త్రీలలో ఇంత చైతన్యం రావడం మరింత అభినందనీయం ! ...

ఈ చిత్రం మహిళా రచయిత్రి శ్రీమతి అనూరాధా రమణన్ రాసిన నవల ఆధారంగా నిర్మించడం జరిగింది. ఇందులోని పాత్రలు .... సన్నివేశాలు వ్యక్తిగత ఉద్దేశంతో రాసినవి కావని మనవి చేస్తున్నాము.

అనాడు రోజులు మారాయి తర్వాత తిరిగి ఇన్నాళ్లకు అంతటి చైతన్యవంతమైన చిత్రం మా సంస్థ ద్వారా అందించగలిగాం అని.... అభినందించిన పెద్దలకు మా కృతజ్ఞతలు చెప్పుకుంటూ .... మీ అభిమానానికి మరోసారి అభినందనలు తెలియజేసుకుంటున్నాము.

పి. శశిభూషణ్

శ్రీ సారథీ స్టూడియోస్
AVM Productions

శిక్ష

నరసింహారావు రేలంగి
పి. శశిభూషణ్
గోపాలరెడ్డి

ఆత్రేయ
మహదేవన్

సవయుగ

ఈ చిత్రంపై అభిప్రాయాలు ఎంపికచేస్తున్న మహిళలు తమ పాస్‌పోర్టు ఫోటోలు జతపర్చవలసిందిగా కోరుతున్నాము. అభిప్రాయాలు క్లుప్తంగా ఉండాలి. అభిప్రాయాలు గీతా సుబ్బారావు గాంధీనగరం, విజయవాడ—520003 అడ్రస్సుకు లేదా శ్రీ సారథీ స్టూడియోస్, హైదరాబాద్ అడ్రస్సుకు పంపాలి.

ఈ చిత్రం వీడియో హక్కులు ఎవ్వరికీయివ్వలేదు. "శిక్ష" చిత్రం ఎవరైనా వీడియోలో ప్రదర్శించిన లేక వీడియో కలిగియున్న, సినిమాటోగ్రఫీ మరియు కాపీరైట్ చట్టము (1914) ప్రకారము 2 లక్షల రూపాయలవరకు జరిమానా. మూడు సంవత్సరములవరకు జైలుశిక్ష విధించబడునని మరియు మేము తీసుకొను సివిల్, క్రిమినల్ చర్యలకు బాధ్యులుకాగలరని యిందుమూలముగా హెచ్చరించడమైనది.

నిర్యాణము

శ్రీ తోట పద్మరాజు గారు

మమ్ములను దుఃఖసాగరమున ముంచి స్వర్గస్థులైనారు. పెద్దకర్మ 16-7-85 తేదీ మంగళవారం స్వగృహం కిర్లంపూడిలో జరుపబడును.

ఇట్లు
భార్య: తోట అచ్చయ్యమ్మ,
కుమారుడు: తోట వెంకట పటహాలయ్య,
కోడలు: హేమలత,
కూతుళ్లు, అల్లుళ్లు, మనుమలు.

తేదీ 10-7-85
కి లంపాడి
(తూ॥గో॥జిల్లా)

Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by S. Nageswara Rao at the Andhra Patrika Press, Gandhinagar, Vijayawada-3. Editor: S. Radhakrishna, Phones: P. B. X.: 61247, 61248 & 75667.